Mr. Speaker:- There is a lot of difference. They don't say they have given instructions on the question of levy of bags. They say that they have written to the Collectors to ascertain the views of the agriculturists. It makes all the difference - between giving instructions for levy of two bags from every ryot and finding out their opinion. It makes all the difference.

శ్రీ జి. లచ్చన్న :- తమరు ఇప్పుడు చేసిన clarification దృష్ట్యా యిప్పుడు వారు యిచ్చినది Collectors అభిప్రాయం తీసుకొనటానికిగాను

Mr. Speaker:- As long as the House is in session, he can give an assurance. Once the session is over. I do not know what the Government is going to do and neither

you nor I can compel them to inform the Members. As long as the House is in session and if the Government takes a decision, I am sure they will announce it first before the House before announcing it to the Press.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :- అధ్యక్షా, వారుచెప్పారు - "We are considering the matter. We want to ascertain the opinion of the Agriculturists" అంటున్నారు. ఇది final decision కాదు. orders కావు అంటున్నారు. Final orders issue చేసేవరకు, public గా announce చేసేవరకు ఇప్పుడు తీసికొన్న చర్యమీద implimentation జరగకుండా వుంటుందా అనే విషయమై clarification కావాలి.

శ్రీ విశ్వేశ్వరరావు :- నా request ఒకటి వున్నది.

Mr. Speaker:- I do not know how we enter into a discussion on this matter. Under what provision you can raise the discussion and I am allowing the discussion? When you bring it under some rule, certainly I will allow discussion. Simply because every Member gets up and asks, there is no point in asking the Minister for everything that you ask. The Members should bring it under some provision of the rules and I will allow discussion. Otherwise, what is the use of wasting our time?

Sri V. Visweswara Rao:- It is an important matter.

Mr. Speaker:- You have given notice and it will be answered.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :- నా request ఏమిటంటే,-

అది నేను ఇచ్చి పదిరోజులయినది. Major Policy involve అయి ఉన్నది. విషయమై గాని లేక మంత్రిగారు కలెక్టర్లుకు లెటర్స్ వ్రాశా మన్నారు. ఆ letters

Mr. Speaker :- Please meet me in my Chamber. I will see that this is answered in about 2 or 3 days, and there will be an end of it.

Sri Pillolamarri Venkateswarlu :- (Rose to speak)

Mr. Speaker :- You don't allow me to proceed, Mr. Venkateswarlu?

Sri Pillalamarri Venkateswarlu ;- I am not allowed to proceed. దీనిలో ఏమిఉన్నదంటే-

This is what G.O.Ms. No. 1994, Home (Transport-II), dated 28th October, 1963 says: "In exercise of the powers conferred by sub-section (1) of section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963, the Governor of Andhra Pradesh hereby grants exemption of the tax payable in respect of all the motor vehicles belonging to the 'CARE' Andhra Pradesh Co-operative or American Relief every where, I. N. C. ఆంధ్ర ప్రదేశ్ లో ఎక్కడ అమెరికా వారి vehicles తిరిగినా, tax లేదు అంటున్నారు. అదిసరైనది కాదు. వారి నుండి వచ్చే దానికంటె ఈ రూల్స్ ద్వారా రావలసినది ఎక్కువగా ఉన్నది. అందు వల్ల ఇది ఆపుచేయాలి. వారి vehicles వాట్సు ఉన్నవి. వాటిమీద మనకు ఎంత టాక్సు రాకుండ పోతున్నదనేది స్పష్టం చేయాలి. ఈ ఉత్తర్వు రద్దు చేయించాలని కోరుతున్నాను.

Sri B. V. Guru Murthy: Sir, Yesterday I placed two papers on the table of the House. Sri Vavilala Gopala Krishnaiah questioned about the procedure in respect of one paper laid on the table and Sri Pillalamarri Venkateswarlu questioned about the propriety of giving general exemption to all the vehicles belonging to the *CARE* organisation functioning in Andhra Pradesh. With your permission, I will first deal with the paper about which Sri Pillalamarri Venkateswarlu has made mention in his short speech now.

Sir, under sub-section (1) of sectin 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 copy of the notifications issue with G. O. Ms. No. 1994, Home, dated 28th October 1963 placed on the table of the House. Sir, generally discussion on such matters is not allowed. But by way of clarification I would like to submit that the Government of India as represented by the President hasentered in to agreement.

Mr. Speaker: Then, in that case it should be there on the Table for fourteen days within which time any Member can give amend nents also.

Sri B. V. Gurumurthi: That is with regard to rules. With regard to the notification there is no such thing either in the act or in the May's Parliamentary Practice where notification can be debatd. I would like to give some information by way of clarification.

Mr. Speaker: In regard to this particular notification if there is no provision in the Act and if you are not

bound to place it on the Table, why should you place it ?

Sri B. V. Guru murthi: I have got placed it on the table of the House.

Mr. Speaker : What for ?

Sri B V. Guru Murthy : For the information of the Members.

Mr. Speaker : Then, Members have no right of bringing amendments or raising discussion ?

Sri B V. Guru marthi : If the President so desires. ..

Mr. Speaker: I have to find out. I am not sure about the position.

Sri T. Nagi Reddi: Sir, the Members can seek clatification or ask for infarmation. But no amendments can be moved. That is how the tradition runs.

Sri B. V. Guru murthi: Then, it is all right. *CARE* is an international organisation doing us immense good and their vehicles have been running in our State as well. For instance, they have been giving us ample aid by way of providing cheap food for the children going to school and in various other matters. They have entered into an agreement with the President of India under which the Government will levy no duties, tolls or taxes on their properties ; and the administration of *CARE* organisation in Andhra Pradesh has asked this Government to

exempt their vehicles from all taxes under the Motor Vehicles Taxation Act. All tha States where the *CARE* organisation is functioning have already given such exemption. So also the Andhra Pradesh Government have followed suit and have granted this exemption. This is my clarification, Sir.

Sri T. Nagi Reddy : May I know the number of vehicles that are now running and the number of vehicles that are exempted from this taxation act ?

Sri B. V. Gurumurthi : The information regarding the number fo vehicles is not available. But this is a blanket exemption given by the President of India and that is applicable to this State also.

Sri T. Nagi Reddi : That is true. When we have given certain blanket exemption in taxes, is it not necessary for the Government to know the information as to the number of vehicles the *CARE* organisation is using without taxation and the type of vehicles that are running under their control? There must be some method of finding out the number of vehicles that are running under their organisation and which we have exempted from taxation. Have the Government information as to the number and for what time they have been running in this State?

Sri B. V. Gurumurthi: That information has got to be ascertained from the department. I don't have the information. But if you so desire, that information can be obtained.

Then, Sir, with regard to the other point Sri Vaviliala Gopalakrishnayya has asked about the procedrue in putting one notification along with others In the G. O. published on March 27th, I would submit, this was a part of several other notifications issued under the same G.O. But under the act we are supposed to lay on the table of the House only that part of the G. O. which is enunciated under section 9 sub-section (1) of the Andhra Pradesh Motor Vehicles Taxation Actr. That is why it has been included, Sir. The G. Os. were available and we have made use of them; and after pruning which are necessary for laying them on the table we have brought that particular part of the notification which has got to be laid under sub-section (1) of section 9 of the act.

Sri Vavilala Gopalakrishnayya: Notification without the G. O. cannot be effective. The Government have placed a G. O. on the table with contents struck off and only the communication is laid on the table of the House. Such communicaotion cannot be an independent document by itself. When they place the independent document without the notification, it cannot be a notification. That is why I take objection for placing it on the table and request you to consider asking the Hon. Minister to place them again.

Sri B. V. Gurumurthi: My submission is, this is concerned with several other notifications which are issued under different sections of the act. The other sections do not envisage laying of the papers on the table of the House. Only under section 9 we have to do it. So, first

when the G. O. is published under section (2) of the act, it does not require the Government to place it on the table of the House. Similarly there are several sections under which the G. O. was issued and that also does not contemplate placing the G. O. on the tabler of the House. Only this notification issued under this particular section 9 sub-section (2) has got to be placed on the table of the House; and for the sake of convenience, as the papers were available, only portions that were required under section 9 to be placed on the table have been laid on the table of the House.

శ్రీ ఎ. బలరామిరెడ్డి: ఆ papers available గా ఉన్నాయని అవి వారు కోరడం జరిగిందంటే Section 9 క్రింద ఉన్నదే Table మీద పెట్టవలసిన అవసరం వున్నది. మిగతా సెక్షన్లు క్రింద ఉన్నవి వట్టిగా publish చేయవలసిన అగత్యం వున్నది గాని Table మీద పెట్టవలసిన అవుసరంలేదు. మళ్ళీ print చేసే అవసరం లేకుండా కాగితాలు available గా ఉండడం చేత అవన్నీ తీసివేసి అది ఒక్కటే ప్రత్యేకించి ఈ Table మీద పెట్టడం జరిగింది.

Sri Vavilala Gopalakrishnayya: It is left to you, Sir.

Mr. Speaker: I was asking you the other day: Supposing, any Minister does not follow the mandatory provision laid down under the Act and refuses to place the rules before the House, what is the position. I will tell you one instance: I do not like to give the names of the Ministers. The rules are not placed for years together, though there is some provision in the Act which says that as soon as possible rules framed thereunder shall be placed on the Table of the House. If the Minister does not choose to place on the Table of the House for one

year or does not place them at all before the House, what is the position, what is the effect?

Sri T. Nagi Reddy: Mr. Speaker, Sir, generally, they are expected to place them; of course, it is their responsibility and it is our right that they should be placed, and if Ministers do not do that, it should be our duty, so far as the Legislature is concerned, to bring it to the notice of the public through a series of examples as to how it has been done so that the public would understand that such and such Ministers have been irresponsible in not placing the rules on the Table of the House. After all, in a democracy, the only way for all these things deing exposed is the public and the Legislature. If through the Legislature, we are able to bring all these things to the floor of the House and point out that these are the Ministers and these are the rules which are not placed on the Table of the House and the public takes notice of it, naturally the Ministers will be much more responsible than what they have been so far.

Mr. Speaker. That is one way of doing it. The other way is, the Subordinate Legislation Committee can take cognizance of these things and then pass some strictures or remarks in these matters.

Sri T. Viswanatham (Madugula): Speaker, Sir, you were good enough to suggest that the Subordinate Legislation Committee might pass strictures, but if the strictures are not taken note of by the Government—

Mr. Speaker: Then the public is there to take note of it. Ultimately, it is the public that will decide all these things.

Sri Vavilala Gopalakrishnayya :- On that point, my submission is this—

Mr. Speaker :- We need not go deep into it at this stage. I was also trying to consider about these things.

Sri Vavilala Gopalakrishnayya :- On that point, I have got my submission.

Sir, I wish to submit another point. ఇప్పుడు తమ దగ్గరకు ఎప్పుడైతే ఫలానా time కు రాలేదో, ఇది రాలేదు గనుక ఇది infructious అని తమరు suggestion పంపించవచ్చును. Subordinate Legislation Committee కి. వాళ్లు మా దగ్గర లేదు గనుక ఇదేమైన invalid అని వ్రాస్తారు. So, it will be publish. వాళ్ల report ఏమైనా publish అవుతుంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :- మరి Subordinate Legislation Committee pass చేయడానికి, అవి అసలు Assembly ముందు పెట్టకపోతే Subordinate Legislation Committee ముందు అవి రావు. అక్కడ చర్చించే అవకాశంలేదు. ఏ subject పెట్టారో, ఏ subject పెట్టలేదో వాళ్ళకు తెలియడం కష్టము. అందుకని, నేను చెప్పేది Rules table మీద పెట్టకపోతే, వాటికి authority లేదేమోనని. ఎందుకంటె, Act ప్రకారంగా you must get before the Assembly, suggestions ఇవ్వవచ్చునని.

Mr. Speaker . The rules will, of course come .....

Sri Visweswara Rao : But the sub-ordinate Legislative Committee cannot take cogrizance of the rules that were not placed.

Mr. Speaker :- We shall consider about it when a concrete case arises. Why go into hypothetical cases ?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :- అధ్యక్షా, ఇప్పుడు ఒక అనుమానం వస్తున్నది. Act లో ఏమో 14 రోజులలోపల Rules Table మీద పెట్టాలని

ఉన్నది. ఆ విధంగా పెట్టక పోతె ఏమవుతుందో వ్రాయలేదు. అవి మరచి పోయాము. అవి Table మీద పెట్టక పోతె, ఆRules చెల్లవు అని నాఉద్దేశము. పెట్టాలని defenite గా వున్నది. It is obligatory on the part of the Government to lay down. Unless they lay down, they won't become Rules. అందువల్ల ఆ Rules invalid అయిపోతాయని తమరు ఒకసారి on the floor of the House declare చేసినట్లయితే the Government will take all steps to see that all the Rules are placed on the Table of the House.

Mr. Speaker :- Why should I say it?

Sri Pillalamarri Venkateswarulu :- They are not taking cognizance of the Act.

Mr. Speaker : That is all right. No more discussion.

PRIVILEGE MOTION

Re: Refusal by the Sub-Collector, Narsapur to grant interview to Sri Vanka Satyanarayana M. L. A. and hear his representation.

Mr. Speaker :- Mr. Vanka Satyanarayana had given notice of breach of privilege motion on the ground that the improper conduct of the sub-collector, Narasapur, in refusing to grant him an interview and hear his representation constitutes breach of privilege.

The member, Sri Satyanarayana, who was given an opportunity to inform the house what took place, narrated in detail the incident. The Chief Minister stated as follows in reply :

"I think the sub-collector is not there now. The hon. member wrote to me and it is only on that I pointed out the irregularity. I think he is transferred out of that Division. Naturally it is the duty of every official to hear an hon. member. It is simple courtesy that when they go for public cause that they should be heard. It had been pointed out to him. I hope the other officers also would in future try to hear representations on public matters. I think it would do, Sir, for the present and the hon. member also would accept it."

I do not propose to enter into the merits of the case and express my opinion thereon whether a *prima facie* case is made out or not on the facts. In view of the statement made by the Chief Minister in the House, I do not consider any further action in the matter is necessary.

The above order was passed long ago, but the member wanted me to read the order and I am doing it.

CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE.

re : Scarcity of Drinking Water in Kurnool Town .

Mr. Speaker :—Now, there is a call atten ion mo ion given notice of by Sri T. K. R. Sharma.

శ్రీ టి. కె. ఆర్. శర్మ:— అధ్యక్షా, కర్నూలు పట్టణం వలుపైపుల పీళ్లు ఉన్నాయి. K. C. Canal ఉన్నది. చుట్టూ తుంగభద్ర జీవనది పారుతూ

ఉన్నది. హంద్రీనది ఉన్నది. అయినప్పటికి, అక్కడ ఈనాడు మంచినీటి కరువు ఉంటున్నదనే విషయం ఇక్కడ ఉన్నటువంటి వారిలో తెలియనివారు ఉండరు. కర్నూలు water supply విషయంలో మొట్టమొదట 1897లో అంటె ఇప్పటికి 67, 68 ఏళ్ల క్రిందట తయారు చేసినటువంటి పథకం, ఆనాడు చేసినటువంటి filters, filter beds వాటికి వేసినటువంటి pipes అవిఆట్లాగే ఉంటూ వచ్చినాయి. ఈ మధ్య 1932. 1934 ఆ మధ్యలో మాత్రము దాదాపు కొంత డబ్బు ఖర్చుచేసి కొంతవరకు మాత్రం దానిని అభివృద్ధి చేయడానికి పూనుకొన్నది ప్రభుత్వము. 1952-53 ఆసందర్భంలో కొద్దిగా అభివృద్ధి చేయడానికి ప్రయత్నించారు ఆంధ్ర రాష్ట్రము capital అక్కడ ఏర్పడిన తరువాత అక్కడ వున్నటువంటి నీటి సరఫరా పథకాన్ని హెచ్చుగా అభివృద్ధి చేయడానికి ఆలోచించ బడింది. కాని ఆనాటి నుంచి ఈనాటి వరకు ఏలాంటి చర్యలు తీసుకోక పోగా కర్నూలు పట్టణం జనాభా మాత్రం ముందు 30, 40 వేల జనాభా ఉండినటువంటిది ఈనాడు లక్షకు మించిన పరిస్థితి ఏర్పడింది. అటువంటప్పుడు, ఒక మనిషికి కనీసం 8, 9 గ్యాలన్లు అయినా నీళ్ల supply అయ్యేటటువంటి అవకాశం ఈనాడు కర్నూలులో ఉండే టటువంటి ప్రజలకు కలగనటువంటి విధంగా ఆ నీటి సరఫరా పథకం ఏర్పడి ఉన్నది. పైగా అక్కడ ఉన్నటువంటి మునిసిపాలిటీ యొక్క నిర్లక్ష్యం కూడా కొంతవరకు కారణమని మంత్రిగారు కర్నూలుకు వచ్చినప్పుడు చెప్పినారు. దీని మీద ప్రత్యేక శ్రద్ధ వహించి చర్య తీసుకొంటామని చెప్పినారు. ఇక 4. 5 మాసలకు, ఎండకాలములో బ్రహ్మాండమైనటువంటి. తీవ్రమయిన ఎండలు రాబోతాయి, public కొళాయిలలో ప్రజలు మూగబడి కొట్లాడుకుంటారు. కనుక ఈ విషయంలో ప్రభుత్వము తక్షణం తీవ్రమయిన చర్య తీసుకొని ఈ కొత్త పథకాన్ని ఏదైన అమలు జరుపకుంటే ఆ ప్రజలకు నీళ్ల సప్లయి చేయకుండా ఉన్నట్లయితే ప్రజలు ఏదో సామెత చెప్పినట్లు చుట్టూనీళ్ల పెట్టుకొని నోటిలోకి నీళ్ల రానటువంటి పరిస్థితి ఏర్పడిందని: ఈ విషయంలో ప్రభుత్వము తగు శ్రద్ధ తీసుకొంటారని నేను ఆశిస్తున్నాను.

(*Mr. Deputy Speaker in the Chair*).

శ్రీ ఎ. వెంకట్రామయ్య:— అధ్యక్షా, ప్రస్తుతము అమలులోనున్న కర్నూలు పట్టణ మంచినీటి సరఫరా పథకము రోజుకు పది లక్షల గ్యాలన్ల నీటిని సరఫరా చేయగలుగు చున్నది. కర్నూలు పట్టణముయొక్క ప్రస్తుతపు జనాభా సుమారు 1 లక్షమంది. ప్రతి మనిషికి రోజుకు 30 గ్యాలన్ల నీరుచొప్పున రోజుకు మొత్తం 30 లక్షల గ్యాలన్ల నీరు ఆ పట్టణమునకు అవసరమని తెలుపబడినది. అందువల్ల కర్నూలు పట్టణములో మంచినీటి కొరత ఉన్నదని భావింపబడుచున్నది. ఇందులకై యీ నీటి సరఫరా పథకమును అభివృద్ధిచేసి నీటికొరతను తీర్చుటకై 5 లక్షల 37 వేల రూపాయల ఖర్చుతో కొన్ని అభివృద్ధి పనులు 1959వ సంవత్సరములో ప్రారంభింపబడి పూర్తికావచ్చినవి.

ఈ అభివృద్ధి పనుల అనంతరం కర్నూలు పట్టణమునకు మంచినీటి సరఫరా రోజుకు 15 లక్షల గ్యాలన్లలకు పెరుగుతుంది. ఫిల్టరేషను ప్లాంటు ఏర్పాటు చేయు ఒక్కపనితప్ప మిగతా అంతపనీ పూర్తియైనదనియే చెప్పవచ్చును. ఫిల్టరేషను ప్లాంటు పనికూడ చాలా చురుకుగా సాగుచున్నది. మొత్తం పనులన్నీ 1964 సంవత్సరం మార్చినెలలో పూర్తియైపోగలవు.

1962 సంవత్సరం డిశంబరు నెలలో చీఫ్ ఇంజనీరు (పబ్లిక హెల్తు) గారు కర్నూలు మంచినీటి సరఫరా పథకమును తనిఖీ చేసినపుడు కర్నూలు మునిసిపలు కవున్సిలు వారికి మరియొక 5 లక్షల గ్యాలన్ల ఆదనపు ఫిల్టరేషను ప్లాంటును ఏర్పాటు చేయవలసినదిగా సలహా నిచ్చిరి. దాని నిర్వహణకై 2 లక్షల 50 వేల రూపాయలను పబ్లిక హెల్తు ఇంజనీరింగు డిపార్టుమెంటుకు డిపాజిటు చేయుటకు గాను కర్నూలు మునిసిపలు కవున్సిలుకు అనుమతి యివ్వబడింది. ఈ ఆదనపు ఫిల్టరుప్లాంటు కూడ నెలకొల్పబడిన తరువాత కర్నూలు పట్టణమునకు రోజుకు 20 లక్షల గ్యాలన్ల చొప్పున మంచినీరు సరఫరా చేయబడి, యిప్పటి మంచినీటి కొరత చాలావరకు తీరగలదు.

PAPERS LAID ON THE TABLE

Amendement to the A. P. General Sales-Tax Rules 1957

G. O. Ms. No. 676, Revenue, dated 23rd April, 1963.

Sri K. Brahmananda Reddy :- Sir, I beg to lay on the Table a copy of the amendment issued to the Andhra Pradesh General Sales-Tax Rules 1957 in G.O. Ms. No. 676, Revenue, dated 23rd April, 1963, as required under sub-section (4) of section 39 of the Andhra Pradesh General Sales-Tax Act, 1957.

Amendment to Rule 17 in Part II of the Andhra Pradesh Ayurvedic and Homeopathic Medical Practioners Registration Rules, 1959.

G. O. Ms. No. 3425, Health, dated 17th December, 1962.

Sri Y. Sivarama Prasad :- Sir, I beg to lay on the Table under sub-section (3) of Section 45 of the Andhra Pradesh (Andhra Area Ayurvedic and Homeopathic Medical Practitioners Registration Act, 1956 (Andhra Act XXVI of 1956) a Copy of the amendment to Rule 17 in Part II of the Andhra Pradesh Ayurvedic and Homeopathic Medical Practitioners Registration Rules, 1959 issued in G. O. Ms. No. 3425, Health, dated 17-12-1962.

Amendement to the A. P. Mica Rules, 1957 under Section 32 of the A. P. Mica Act, 1957.

Sri M. N. Lakshminarasiah :- Sir, I beg to lay on the Table a copy of the amendment to the Andhra Pradesh

Mica Rules, 1957, made in exercise of the powers conferred by Section 32 of the Andhra Pradesh Mica Act, 1957, (Andhra Pradesh Act 7 of 1957) and published in the rules Supplement of Part I to the Andhra Pradesh Gazette; dated 21-3-1963.

Mr. Deputy Speaker : Papers laid on the Table.

GOVERNMENT BILL.

The Andhra Pradesh Agricultural University Bill, 1963 (as reported by the Regional Committee)

శ్రీ వాసుదేవరావు:-- అధ్యక్షా. మనదేశం స్వతంత్రం అయిన తరువాత ఇన్ని సంవత్సరాలుగా దేశం మొత్తం పైన వ్యవసాయ రంగంలో గట్టి అభివృద్ధి సాధించుటకు అనేక కార్యక్రమములు ప్రభుత్వం తలపెట్టినప్పటికీ ఈ రోజువరకు ఆధునికమైన శాస్త్రీయ పద్దతులలో వ్యవసాయాభివృద్ధి సరిగా కనపడటం లేదనే విషయం అందరూ గుర్తించినదే మన భారతదేశంలో నూటికి 85 మందివరకు ప్రత్యక్షంగానో పరోక్షంగానో, వ్యవసాయంమీద ఆధారపడి ఉన్నారు. మన దేశానికి వెన్నెముక రైతు అని గుర్తించి, వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించిడానికై కృషి చేస్తున్నాము. ఇప్పుడు మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఒక వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పరుచుకొని దానిక్రింద మన స్టేట్‌లో ఉండే వ్యవసాయ కళాశాలలు, పశువైద్య కళాశాలలు వ్యవసాయానికి సంబంధించిన ఇతర కళాశాలలన్నింటిని చేర్చి సమగ్రమైనటువంటి శాస్త్రీయ పద్ధతులలో విజ్ఞానాభివృద్ధిని పెంపొందింప జేసుకొనుటకు రాబోవు తరాలవారికి కావలసినటువంటి శిక్షితులను తయారు చేసుకొనుటకు అనువుగా ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయంబిల్లు ఏదైతే ప్రవేశ పెట్టబడినదో దానిని నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. మిగతా రంగాలలో ప్రభుత్వం పెచ్చించే ధనాన్ని

దృష్టిలో పెట్టుకొన్నప్పుడు. వ్యవసాయ రంగంలో మాత్రం సరిపోయినంత కృషి జరుగుట లేదని అనుమానం వేస్తుంది. ముఖ్యంగా మన దేశంలో ఆహారకొరత తీర్చుటకు ప్రభుత్వం అనేక పంచవర్షప్రణాళికల ద్వారా ప్రాజెక్టులద్వారా మైనర్ ఇరిగేషన్ వర్క్సు ద్వారా కొన్ని కార్యక్రమములు తలపెట్టినప్పటికీ, అదే పూర్వపద్ధతిలో వ్యవసాయం హెచ్చుభాగం జరుగుచుండుట మూలంగా గట్టి అభివృద్ధి కనబడక ఈ రోజువరకు మనం ఇతర దేశాలనుంచి ఆహార పదార్థాలు తెచ్చుకునే పరిస్థితి ఇంకా తొలగలేదు. మనం స్వయం పోషకం అయి మిగతా అభివృద్ధి దేశాలతో ముందడుగును వేయాలన్నప్పుడు వ్యవసాయానికి సంబంధించి శాస్త్రీయ పద్ధతులలో కావలసినటువంటి విద్యను మన యువకులకు నేర్పించి వారిద్వారా. పురాతన వ్యవసాయ పద్ధతులు క్రమేపి తొలగించి, వ్యవసాయాన్ని శాస్త్రీయ పద్ధతుల ద్వారా అభివృద్ధి చేసుకొనేటటువంటి అవకాశాన్ని. చైతన్యాన్ని వ్యవసాయరంగంలో కల్పించవలసిన అవసరం ఎంతైన ఉన్నదనే విషయం మంత్రిగారుకూడ అంగీకరించిన విషయమే. అందుకోసం ముఖ్యంగా విత్తనాలనుంచి, ఎరువులనుంచి, నేలలో ఏ రకమైన soil లో ఏమాసంలో, ఏ పంటవేస్తే ఎట్లు అభివృద్ధి అవుతుందో ఇవన్నీ పరిశోదన చేసి నూతన శాస్త్రీయ పద్ధతులు అనుసరించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇంకా వ్యవసాయాన్ని mechanise చేసి విశాల ప్రాతిపదికమీద, పెద్దఎత్తున అభివృద్ధి చేయవలసిన ఈ తరుణంలో ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయం బిల్లు ఎంతో ఉపయోగ పడుతుంది. ఈ విశ్వవిద్యాలయం రైతులకు కావలసినటువంటి Extenstion services కూడ చేబట్టబోతున్నదనే విషయం సంతోషించ దగినది. ప్రభుత్వ వ్యవసాయ శాఖ క్రింద ఉన్న Seed-farms, research centres, వాటన్నింటిని ఈ విశ్వవిద్యాలయం క్రిందనే తీసుకువచ్చినట్లయితే వారి అజ్మాయిషి క్రిందనే పరిశోధనలుగాని, ఉత్పత్తిగాని జరపడం ద్వారా హెచ్చుఫలితం ఉంటుందని అనుకొంటున్నాను. ముఖ్యంగా ఈ services pattern లో లోపలఉన్నాదని అనుకొంటున్నాను. ప్రభుత్వం, ఈ సర్వీసెస్‌లో నియామకం చేసేవారికి నెలకు ఇన్నిరూపాయల జీతమని, ఇన్ని రూపాయలు అలవెన్సులని, గ్రేడ్ ఉంటుందని

fix చేస్తున్నందున వస్తున్న చిక్కు ఏమంటే, ఎంత పని చేసినప్పటికి నెల సరికేదికి వచ్చే జీతం వస్తుంది కాబట్టి explanation ఇవ్వకుండ ఉండే మేరకు పనిచేస్తే బాగుంటుందనే మేరకు అలసత్వం డిపార్టుమెంట్సులో కనబడుతూవుంటే, వ్యవసాయ రంగానికి సంబంధించినటువంటి విశ్వవిద్యాలయంలో అటువంటి పద్ధతిలో కాకుండ, బోధన సమస్య కాకుండ, ప్రాక్టికల్‌గా, ఉత్పత్తి అధికం చేసేదానికి కావలసిన పరిశోధనలు జరిపే కార్యక్రమాలు ఉన్నవి కాబట్టి ఒక్కొక్క వ్యక్తికే అతను చేసే పనిపైన అతనికివచ్చే రెమ్యూనరేషన్ నిర్ణయింపబడుతుందనే పద్ధతిలో business like గా ప్రభుత్వం ఆలోచించి చేస్తే హెచ్చు ఫలితాలు ఉంట వని అనుకొంటున్నాను. ప్రభుత్వం ఏ పని చేయదలచుకొన్నా, ఆ పనికి కావలసిన ఉద్యోగులను నియమించేటప్పుడు 'మీకు ఇంతజీతం ఇస్తాము' ఈ జీతం మేరకు మీరు యీపని చేయాలి'' అని టార్గెట్ ఏర్పాటుచేసి, ఆ పద్ధతిప్రకారం ఉద్యోగులకు జీతమిచ్చి పని చేయించినట్లయితే సత్ఫలితాలు కనిపించ వచ్చును. వ్యవసాయ రంగములో యీనాడు మనం స్పష్టంగా చూస్తున్నాము. ప్రతి బ్లాక్‌లో ఎగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ ఉన్నారు. ఈ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ ఈ రోజున రైతులకు కావలసిన సర్వీసు-ప్రాక్టికల్‌గా రైతులకు కావలసిన సహకారం ఏ విధంగా ఇవ్వాలో ఆ విధంగా ఇవ్వటం లేదు. దానికి కారణం వారికి సమయం దొరకటంలేదా? లేక వారు పనిచేసే కార్యరంగం చాలా విస్తృతమైందా? ఇవన్నీకారణాలైనప్పటికీ, యీ రోజు వారికి పై అధికారులతో ఉత్తరప్రత్యుత్తరాలు జరపటానికే వారి కాలంలో చాలా భాగం గడిచిపోతున్నది. వారు సరైన పద్ధతులలో రైతులకు ప్రోత్సాహాన్ని కలుగజేయలేక పోతున్నారనేది యీనాడు అందరికి కనబడుతున్నది. ఎగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ అందరూ ఎగ్రికల్చరల్ యూనివర్శిటీ అజమాయిషిలో ఉండి, వారి ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం నడుస్తూ వారికి ప్రత్యేకమైన కార్యక్రమమును నిర్ణయించి, వారు స్వంత శక్తిపైన ఉత్సాహంగా చేయగలిగిన కార్యక్రమం మేరకు వారికి కావలసిన రెమ్యూనరేషన్ లభిస్తుంది అనే పద్ధతి ఏదైనా ఉంటే, తప్పకుండా వ్యవసాయ రంగంలో రైతులకు కావలసిన ప్రోత్సాహం లభిస్తుందని నేను మనవి

చేస్తున్నాను. ఈ సందర్భంలో ఒక ముఖ్యమైన విషయం చెప్పటం అ ప్రస్తుతం కాదనుకొంటాను. నల్లగొండ జిల్లా సూర్యాపేటలో ఒక వ్యవసాయ కళాశాలను (వ్యవసాయ స్కూలును) ఏర్పాటుచేయాలనే ఉద్దేశ్యంతో 30, 90 ఎకరాల భూమి రామనర్సయ్యగారనే దాత దానం ఇచ్చారు. కొంత డబ్బుకూడ ఇదివరకు ప్రభుత్వం నుండి ఖర్చుపెట్టబడింది. ఇదివరకు దానం ఇచ్చినపుడు మెరకగా ఉన్న ఆ భూమి ఇప్పుడు మూసీప్రాజెక్టుక్రింద మాగాణీభూమిగా తయారవుతుంది. అటువంటి భూమిని వ్యవసాయ శాఖవారు తమచేతిలోకి తీసుకొన్నారా?, పనిచేస్తున్నారా? దానం ఇచ్చినవారు వారి పర్పస్ సర్వ్ కాలేదని, ఆ భూమిని కాస్త మేము ఎందుకు లాక్కోకూడదు అనేటటువంటి ప్రయత్నాలుకూడ జరుగుతున్నట్లు మేము వింటున్నాము. ప్రభుత్వం ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఏదైనా ఆలోచనచేసి, ప్రజలకు పనికివచ్చే పద్ధతులలో ఆ భూమిని స్వదినియోగం చేయటానికి కావలసిన కార్యక్రమం ఏర్పాటు చేయాలని నేను మనవిచేస్తున్నాను. స్టేట్యుటరీ-అగ్రమెంటేషన్‌యాక్టు 1956 ప్రకారం వెనుకబడిన ప్రాంతమైన తెలంగాణా ప్రాంతం వారికి యీ ఎగ్రికల్చర్‌యూనివర్శిటీలో ప్రవేశానికి వన్‌థర్డ్ రిజర్వేషన్ యిస్తూ యీ బిల్లులో రూపొందించటం చాలా ముదావహమైన విషయము. ప్రతిపక్ష సభ్యులుకూడ యీ బిల్లును బలపరుస్తూ మాట్లాడారు. మొత్తముపైన యీ బిల్లుకు సర్వేసర్వత్రా అంగీకారం ఉన్నదని నేను అభిప్రాయపడుతూ, యీ బిల్లును మరొకసారి సమర్థిస్తూ, యీ బిల్లును తేవటానికి విశేషంగా కృషిచేసిన మంత్రివర్యులు బలరామిరెడ్డిగారిని అభినందిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. బాపయ్య (తిరువూరు):-- అధ్యక్ష మహాశయా, వ్యవసాయశాఖ మాత్యులు ప్రవేశపెట్టిన యీ వ్యవసాయ విశ్వవిద్యాలయ బిల్లును నేను బలపరుస్తున్నాను. ముఖ్యంగా మనది వ్యవసాయక దేశం. మనదేశంలో ఎక్కువమంది జనం గ్రామాలలోనే నివసిస్తున్నారు. గ్రామీణ ప్రజానీకానికి యీ బిల్లు ఎంతో ఉపకరిస్తుందని చెప్పటానికి ఏ మాత్రం సందేహం లేదు. నిన్న ప్రతిపక్షసభ్యులు చేసినటువంటి ఉపన్యాసాలలో మొట్టమొదట గ్రామీణ విశ్వవిద్యాలయము అని పేరు

ఉన్నదని. ఇప్పుడు దానిని వ్యవసాయ విశ్వవిద్యాలయంగా ఎందుకు మార్చారో మాకు తెలియటం లేదని అన్నారు. గ్రామీణ ప్రజానీకానికి ప్రధాన మైనటువంటిది వ్యవసాయము. కాబట్టి దానిని వ్యవసాయ విశ్వవిద్యాలయ మని మార్చటంలో ఏమీ తప్పులేదు. గ్రామానికి సంబంధించిన విషయాలన్నీ వ్యవసాయంగా యీ బిల్లులో చెప్పబడింది. దీంట్లో బెటర్‌మెంట్ ఆఫ్ రూరల్ పాపులేషన్ అని కూడ చెప్పారు. కాబట్టి దానిలో ఆక్షేపింపతగినది ఏమీలేదు. ఈ బిల్లు ఇప్పుడు తీసుకురావసిన అవసరము ఏమిటో తెలుసును. మనకు కావలసినంత భూమి ఉంది. అయినప్పటికి, మన వ్యవసాయం ఆధునిక పద్దతులలో సక్రమంగా జరుగుటలేదు. ఇతర దేశాలలో పండించినట్లు మన దేశంలో పండించలేకుండా పోతున్నాము. మనకు స్వాతంత్రం వచ్చినప్పటినుండి, మన ప్రభుత్వం మనదేశానికి సరిపోయేటట్లు ఆహారపదార్థాలు పండించుకోటానికి, వ్యవసాయం అభివృద్ధిచేయటానికి, ఇతర దేశాల నుండి ఆహారపదార్థాలు తెచ్చుకొనే ఆగత్యం లేకుండా చేయటానికి అనేక విధాలుగా ప్రయత్నం చేస్తున్నది. మనకు వ్యవసాయ కళాశాలలు, వెటర్నరీ కళాశాలలు ఉన్నప్పటికీ, వాటికి ప్రత్యేకమైనటువంటి విశ్వవిద్యాలయం లేకపోవటంచేత అభివృద్ధి అంత ఎక్కువగా కనిపించటం లేదు. ముఖ్యంగా ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పడటంవల్ల, మన రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ కళాశాలలు, వెటర్నరీ కళాశాలలు దాని క్రిందకు రావటమేగాక యీ ఎక్స్టెన్షన్, రిసర్చి మొదలైనవి ఎక్కువగా తీసుకొని రావటానికి అవకాశం ఉన్నది. మనదేశంలో వ్యవసాయం అభివృద్ధి కావాలంటే ఏమి చేయాలి ? మన భూమి యొక్క సాయిల్ ఎట్లాఉంది ? దాని అభివృద్ధి ఏవిధంగా చేసుకోవాలి ? ఈ విత్తనాలు మొదలైనవి ఏవిధంగా సరైన పద్ధతులలో రైతులకు అందేటట్లు చేసుకోవాలి? ఏ తరుణంలో ఏ పంటలు వేసుకోవాలి ? ఇవన్నీ రైతులకు తెలియపర్చవలసిన అవసరం ఉంది.

మనం సమితులలో వ్యవసాయ డిమాన్‌స్ట్రేటర్స్‌ను ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్‌గా ఏర్పాటు చేశాము. గ్రామాలలో విలేజిలెవెల్ వర్కర్స్‌ను పెట్టాము. వారందరూ

కూడ మన గ్రామాలలో ఉన్న రైతులకు వ్యవసాయానికి సహాయం చేస్తున్నారు. వారికి సరైన ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వటానికి, ఏ విధంగా ఏ సమయంలో, ఏ పనులు చేయాలో చెప్పటానికి యీ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నప్పుడే యీ పనులు జరగటానికి అవకాశం ఉంటుంది. ఎంతో లిబరల్‌గా, ప్రజాస్వామ్యాన్ని ప్రతిబింబించేటట్లుగా యీ బిల్లులో ప్రొవిజన్స్ ఏర్పాటుచేశారు. అది చాలా సంతోషమైన విషయము. ఎకడమిక్ కౌన్సిల్స్ ఏర్పాటుచేయటంలోనేమి మేనేజిమెంట్ బోర్డ్సు ఏర్పాటుచేయటంలో నేమి, కేవలం ప్రభుత్వం వారి నామినేషన్స్‌పై ఆధారపడకుండా డెమాక్రటిక్ పద్ధతులను అనుసరించటానికి యీ బిల్లులో అవకాశం కల్పించారు. కొంతమంది లెజిస్లేటర్స్‌ను ఎపాయింట్ చేయటం గాని, నామినేట్ చేయటంగాని కాకుండా, ఎలక్షన్ పద్ధతిపై అందులో ఉండేటట్లు, ప్రతి విషయంలో ప్రజాస్వామ్యం ప్రతిబింబించేటట్లు యీ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేసేటట్లు యీ బిల్లు తయారుచేశారు. ఈ విశ్వవిద్యాలయాన్ని ప్రజలు ఉపయోగించుకోటానికి అవసరమైన అవకాశాలన్నీ యీ బిల్లులో ఏర్పాటుచేశారని చెప్పటానికి ఏమాత్రం సందేహం లేదు. ఎవరూ వ్యతిరేకించవలసిన విషయాలు యీ బిల్లులో ఎక్కడా లేవు. ఈ బిల్లు వ్యవసాయ దారులకు చాలా ప్రధానమైనది. కాబట్టి యీ బిల్లును తెచ్చినందుకు మరొకసారి వ్యవసాయశాఖామాత్యులను అభినందిస్తూ, యీ బిల్లు ఇంక ఆలస్యం లేకుండా త్వరలోనే ఆచరణలోకి వచ్చేటట్లు వారు అన్ని ప్రయత్నాలు చేస్తారని నేను నమ్ముతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. రామచంద్రా రెడ్డి (భువనగిరి) :- అధ్యక్షా, వ్యవసాయ యూనివర్సిటీకి సంబంధించిన Joint Select Committee సమర్పించిన report మనముందుకు వచ్చినది. ఈ బిల్లు pass అయితే వెంటనే వ్యవసాయ విద్యాలయం ఆరంభింపబడుతుందని, వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రారంభింపబడగానే వ్యవసాయ ఉత్పత్తిలో గాని, వ్యవసాయ శాస్త్రాభివృద్ధిలో గాని ముందడుగు వేస్తామని కొందరు గౌరవనీయ సభ్యులు చాల ఆశలు పెట్టుకున్నారు. అలాంటి పెద్ద ఆశలు

పెట్టుకొన్నట్లు ఉంటే రేపు ఆ ఆశలు నెరవేరక నిరాశకు గురి కావలసి వస్తుంది. వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపనవల్ల ఇంతో అంతో మేలు కలుగుతుందని ఆశ పెట్టుకోవలసిందేగాని, వ్యవసాయ రంగంలో, వ్యవసాయోత్పత్తిలో పెద్ద మార్పు వస్తుందని, అలాంటి భ్రమలు పెట్టుకో వద్దని నేను మనవి చేస్తున్నాను. మనదేశం వ్యవసాయ దేశం. 100 కి 30 మంది జనాభా వ్యవసాయాన్నే ప్రధాన వృత్తిగా పెట్టుకొని జీవితం గడుపుతున్నారు. మనకు స్వతంత్రం వచ్చి 16 సంవత్సరము లైనది. 16 సంవత్సరముల దీర్ఘకాలంలో మూడు పంచవర్ష ప్రణాళికలు రచించు కున్నాము. మొదటి పంచ వర్షప్రణాళిక అంతమునకు మన దేశాన్ని ఆహారం విషయంలో స్వయం పోషకం చేసుకో గలుగుతామని, ఆ పంచవర్ష ప్రణాళిక ఆశయంగా మనం ప్రకటించు కున్నాము. మొదటి పంచవర్ష ప్రణాళిక ముగిసి పోయినది. విదేశాలనుంచి కొన్ని కోట్ల రూపాయల విలువగల తిండిగింజలు తెప్పించుకొనే దుర్గతి అదేవిధంగా ఉండిపోయినది. మొదటి పంచ వర్ష ప్రణాళిక ఆశయం నెరవేరలేదు. రెండవ పంచవర్ష ప్రణాళిక రచించుకొన్నాము ద్వితీయ పంచవర్ష ప్రణాళికాంతం వరకైనా ఆహారం విషయంలో మనదేశాన్ని స్వయంపోషకం చేసుకోవలెనని రెండవ సారి ఉద్ఘాటించుకున్నాము. రెండవ పంచవర్ష ప్రణాళిక అంతమై పోయింది. మనం మూడవ పంచవర్ష ప్రణాళికలో మరల అదే ఉద్ఘాటించాము. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇదే విధానం అవలంభిస్తే 3 వ పంచ వర్షప్రణాళిక కాదు చతుర్థ ప్రణాళిక అంతంవరకైన మనం విదేశాలనుంచి తిండిగింజలు దిగుమతి చేసుకోవలసిన పరిస్థితి అదే విధంగా ఉంటుందని మనవిచేస్తున్నాను. గత 15 సంవత్సరములనుండి దాదాపు 2 వేల కోట్ల రూపాయలు విలువగల ధాన్యాన్ని విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నాము! ఆ డబ్బును నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాజెక్టులను దాదాపు డజన్ నిర్మించు కో గలము. అలాంటి డజన్ ప్రాజెక్టులను నిర్మించుకున్నట్లయితే ఈ దేశానికి ఈ కరువు పరిస్థితులు ఏర్పడక పోయేవి. ఆ విధంగా ఆలోచిస్తే ఈ నాడు ఏదో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని స్థాపించగానే పెద్ద మార్పు వస్తుందని భావించడం

సరైనది కాదని మనవి చేస్తున్నాను. ఈ విశ్వవిద్యాలయ విధానమును పరిశీలించుటకు మనకు స్వతంత్రం వచ్చిన మొదటి రోజులలోనే కేంద్ర ప్రభుత్వం ఒక కమిటిని ఏర్పాటు చేసినది. శ్రీ రాధాకృష్ణన్‌గారు అధ్యక్షత వహించారు. వారియొక్క అధ్వర్యాన సమగ్రమైన విచారణగావించి report ను సమర్పించారు. అందులో చాల ఆచరణ యోగ్యమైన సూచనలు యిచ్చారు కాని ఆ సూచనలను రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం బుట్టదాఖలా చేసినది. గ్రామీణ విశ్వవిద్యాలయాలు స్థాపించడం అవసరం అని ఆ అవసరాన్ని. ఆయొక్క ప్రాముఖ్యతను గుర్తింప చేస్తూ ఆ రిపోర్టులో ఉన్నది. కాని దానిని ప్రభుత్వం గమనంలోకి తీసుకోలేదు. గ్రామీణ విశ్వవిద్యాలయాన్ని స్థాపించే బదులు వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని స్థాపించడానికి చర్య తీసుకుంటున్నది. ఈనాడు ప్రతి ఒక faculty కి ఒక విశ్వవిద్యాలయము అవసరం లేదని విద్యావేత్తలు చెప్పుతున్నారు. Medicine ఉన్నది. దానికి Medical University స్థాపించవలసిందేనా? Engineering Colleges ఉన్నాయి. వాటి కొఱకు Engineering University స్థాపించుకోవలసిందేనా? ప్రతి faculty కి ఒక University స్థాపించి శాస్త్రీయ రంగంలో గాని, విద్యారంగంలో గాని అభివృద్ధి చేస్తాము అనుకోవడం తప్పు. ఇక్కడ ఉస్మానియా యూనివర్సిటి ఉన్నది. ఆంధ్రలో యూనివర్సిటి ఉన్నది. తిరుపతి యూనివర్సిటి ఉన్నది. ఆ యూనివర్సిటీల క్రింద ఆ ప్రాంతాలలో ఉండే వ్యవసాయ Colleges ను Medical Colleges ను, Engineering Colleges ను అభివృద్ధి పరచడానికి ఎక్కువ మొత్తాలను కేటాయించి. ఎక్కువ సీట్లు కేటాయించి ఆధునిక పద్ధతులలో విజ్ఞాన శాస్త్రాన్ని. Engineering విద్యను, వ్యవసాయ విద్యను బోధింపచేయడానికి ప్రయత్నం చేయాలి గాని ప్రతి ఒక్క faculty కి యూనివర్శిటిపెట్టి ఎక్కువ అభివృద్ధి చేస్తాము అని అనుకోవడం చాలతప్పు అని నేను మనవి చేస్తున్నాను. డా. రాధాకృష్ణన్ కమిటి యిచ్చిన report ను ఆధారం చేసుకొని 1959-60 సంవత్సరంలో గ్రామీణ విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలనే ఉద్దేశ్యంతో

ప్రత్యేకంగా కొంతడబ్బు కేటాయించాలని budget speechలో చెప్పడం జరిగింది. 1959-60 లో చెప్పారు. మూడు సంవత్సరాలు అయింది. ఆ విషయంలో ప్రభుత్వం కించిత్తుకూడ చర్య తీసుకోలేదు. ఈ నాడు ప్రభుత్వం ఈ విశ్వ విద్యాలయ స్థాపనకై ప్రత్యేకంగా బిల్లు తీసుకురావడం. ఈ చట్టాన్ని గావించడం. ఈ చట్టం గావించబడగానే విశ్వవిద్యాలయం స్థాపింపబడుతుందని పెద్దఆశలు పెట్టుకోవడం చాలా అపసవ్యంగా ఉన్నదని మనవి చేస్తున్నాను. ఈ విశ్వవిద్యాలయం స్థాపించబడిన తరువాత అదనపు సౌకర్యాలుఏమైన ఏర్పడుతవా? అదనంగా Colleges స్థాపిస్తామా అంటే అదిలేదు. తిరుపతిలో ఒక వ్యవసాయ కాలేజి ఉన్నది. బాపట్లలో ఒక College ఉన్నది. హైదరాబాద్‌లో ఒకటి ఉన్నది. ఈ మూడు Colleges మాత్రమే University క్రింద చేస్తారు. రెండు Veterinary Colleges ఉన్నాయి. Home Science College ఉన్నది. మొత్తం 6 Colleges ఈ University క్రింద చేర్చుతారు. సంవత్సరానికి దాదాపు 50 లక్షల రూపాయలు అదనంగా ఖర్చు పెట్టుకోవలసి వస్తున్నది. ఈ 50 లక్షల రూపాయలతో 20 జిల్లాలలో 20 కాలేజీలు కాకపోయినప్పటికి రాయలసీమలో ఒక Agriculture College. ఆంధ్రలో యింకొక Agriculture College, తెలంగాణ ప్రాంతంలో వరంగల్‌లో ఒక Agriculture College, మూడు కాలేజీలు స్థాపించితే ప్రతి సంవత్సరం దాదాపు 6.7 వందల మంది Agriculture Graduates ను మనం తయారు చేసుకోగలుగుతాము. ఈ విధంగా యింతపెద్ద మొత్తం ప్రతి సంవత్సరం 30. 40 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి ఎక్కువ Colleges స్థాపించుకుంటున్నామా? అదిలేదు. Veterinary Colleges స్థాపించామా? అదిలేదు. ఏమీలేకుండా 6 కాలేజీలు మాత్రం University క్రిందచేర్చి ఈ విధంగా ప్రత్యేక Universityని ఉనికిలోకి తీసుకురావడం అనేది సరైనది కాదు. దీనిపైన రూ. 2,06,00,000 లు ఖర్చు అవుతుందని అంచనా. ఇది ఎక్కడనుంచి వస్తుంది? కేంద్ర ప్రభుత్వం యిస్తుందని

అంటున్నారు. ఎంత యిస్తుందో మంత్రిగారికి తెలియదు. ప్రభుత్వానికి తెలియదు. ఇస్తాము అని అంటారు. ఎంతో అంతయిస్తారు. B. C. M. ఫోర్డు ఫౌండేషన్ సంస్థవారు యిస్తారట. వారు ఏమి యిస్తారో? Equipment యిస్తారు. దానితో వారు యిస్తారని మనం పెద్దఆశలు పెట్టుకొని University స్థాపిస్తే సక్రమంగా నిర్వహింపబడజాలదు. ప్రభుత్వం తనయొక్క ఆదాయంకన్న ఖర్చులు ఎక్కువ అయిన ఫలితంగా అదనపు పన్నులు భూమిమీద పన్నులు, Sales-tax Income-tax యివన్నీ వేస్తూ ఉంటారు. మన శక్తి ఎంత? మన సామర్థ్యం ఎంత? University స్థాపించుకొన్న తరువాత కేంద్ర ప్రభుత్వంగాని Ford Company గాని మనకు యిచ్చే సహాయాన్ని ఆపుజేస్తే అప్పుడు University కి ఏమిగతి పట్టబోతుంది? 29వ క్లాజులో University క్రింద Agriculture Experimental Stations కూడ ఉండవని ఉన్నది. అవి మనకు చాల అవసరం. Agriculture Experimental Stations ఒకటి కాదు. వివిధ జిల్లాలలో భూమి సారాన్ని బట్టి, ఏ భూమిలో ఏపంట పెడితే లాభదాయకంగా ఉంటుందో పరిశోధన చేయడానికి Experimental Stations పెట్టడం అవసరం, ఎప్పుడైనా యూనివర్శిటీ తాత్కాలికంగా గాని, శాశ్వతంగాగాని Experimental Stations ను ఎత్తివేయవచ్చునని యిందులో ఉన్నది. Agriculture Experimental Stations నడిపేస్థితిలో లేనప్పుడు యూనివర్శిటీని ఎట్లా నడుపగలుగుతారు? Agriculture Experimental Stations నడుపుకోజాలనటువంటి స్థితిలో ఈ విధంగా ఎత్తివేయడానికి Universityకే సంపూర్ణధికారం ఉన్నాదని యిందులో ఉన్నది. మొదలు, ఈ యూనివర్శిటిని మనం నడుపుకో గలుగుతామా, లేదా, మనశక్తి సామర్థ్యాలు. ఆదాయవ్యయాలు ఏ విధంగా ఉండును అని లోతుగా ఆలోచించి మనం యీలాంటి చర్యకు పూనుకోవలసిందేగాని, Ford Foundation వారు ఏదోకొంత యిస్తారు అని కేంద్ర ప్రభుత్వం యిస్తుందని భావించి Universityని స్థాపించుకొని దానిని శాశ్వతంగా నడుపుకోకపోతె మాత్రం మన ప్రభుత్వానికి, మన రాష్ట్రానికి చాల అప్రతిష్ట వస్తుందని మనవి చేస్తున్నాము.

The Andhra Pradesh Agricultural University Bill, 1963 (as Reported by the Regional Committee).

19వ సెక్షన్‌లో బోర్డుఒకటి constitute అవుతుందని చెప్పారు. అందులో 19 మంది ఉంటారు. 19 మందిలో ప్రభుత్వాధికారులు నలుగురు ఉంటారు. Nomination ద్వారా ఏడుగురు ఉంటారు. ఎనిమందుగురు ఎన్నికద్వారా ఉంటారు. ఆ 3 మందిలో 300 మంది శాసన సభ్యులు కలసి నలుగురిని ఎన్నుకోవాలి. 90 మంది కౌన్సిలు సభ్యులు యిద్దరిని ఎన్నుకోవాలి. మూడువందల మంది ఉండే శాసన సభనుంచి నలుగురు, 90 మంది ఉండే కౌన్సిల్‌నుండి యిద్దరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఏ దామాషానుబట్టి ఈ విధంగా చేశారో అర్థం అవడంలేదు. కౌన్సిల్‌యొక్క దామాషానుబట్టి చూస్తే శాసనసభకు కనీసం ఆరుగురైనా ఉండాలి. నలుగురుని పెడితే ప్రతి పక్షంనుంచి ఒకరు కూడ వచ్చే అవకాశం ఉండదు. అందుచేత శాసన సభకు ప్రాతినిధ్యం కనీసం ఆరుగురైనా ఉండాలని నేను మనవి చేస్తున్నాను. అదేవిధంగా టీచర్సునుండి యిద్దరు ప్రతినిధులను నామినేట్ చేయవచ్చు ఛాన్సలర్. టీచర్సు యూనియన్ అంటే తెలంగాణాలో, రాయలసీమలో, ఆంధ్రలోని యితర జిల్లాలలో అనేక యూనియన్స్ వున్నాయి. ప్రస్తుతమున్న పద్ధతి సరిఅయినది కాదు. తమ ప్రతినిధులను ఆ టీచర్సు యూనియన్‌వారే పంపించుకునే అవకాశముండాలి. ఆ విధంగా దీనిని మార్చవలసిందిగా కోరుతున్నాను. అందులో 19 మంది సభ్యులు వుంటారు. 11 మంది నామినేట్ చేయబడే సభ్యులు, Indirect electionsలో వచ్చేవారు ఎనిమిదిమంది. బోర్డుయొక్క సలహాతో ఛాన్సలర్ వైస్ ఛాన్సలర్‌ను నియమిస్తాడు ప్రభుత్వంచే నామినేటు చేయబడిన బోర్డుపై కూడ ప్రభుత్వానికి నమ్మకం లేకపోయిందన్నమాట. ఇందులో నలుగురు ప్రభుత్వం యొక్క ఆఫీసర్లు ఉంటారు. ఛాన్సలర్‌చే నామినేట్ చేయబడినవారు వుంటారు. ఈ విధంగా నామినేట్ చేయబడిన వారిసంఖ్య ఎక్కువ వున్నప్పటికీ, బోర్డుకు వేరుగా వైస్ ఛాన్సలర్‌ను ఎన్నుకునే అవకాశం యివ్వలేదు. అసలు యీ విధంగా యూనివర్శిటీని ఏర్పాటుచేసే పద్ధతే ఎక్కడా లేదు. ఇది సరిఅయిన పద్ధతికాదని, ఆ బోర్డుకు వైస్ ఛాన్సలర్‌ను ఎన్నుకునే అవకాశం ఇవ్వాలని మనవిచేస్తున్నాను. ఇందులోవున్న ప్రధానమైన డిఫెక్ట్సును

నేను ప్రభుత్వ దృష్టికి తీసుకవస్తున్నాను. కేంద్ర ప్రభుత్వంవారు. ఫౌండేషన్ వారు డబ్బు యిస్తున్నారనే ఆదుర్దాతో యీబిల్లు తీసుకువస్తున్నారు. అయితే ఈ విధంగా తీసుకువస్తున్నందుకే మేము వ్యతిరేకించే సమస్యలేదు. పెద్దగా స్వాగత మిచ్చేదీలేదు. దీనివలన ఒరిగేదేమీలేదు. అయి , వ్యవసాయదారుడికి ఏ మాత్రం ప్రయోజనం చేకూరాలన్న, ఇందులో అన్ని విషయాలు లోతుగా ఆలోచించి చేయవలసివున్నది. నేను యింతకుముందు సూచించినట్లుగా, బోర్డుతోనే వైస్ ఛాన్సలర్ నియామకం జరగడం, టీచర్సు ప్రతినిధులను ఆ యూనియన్సు వారే పంపుకునే అవకాశం యివ్వడం, అసెంబ్లీనుండి ఆరుగురు, కౌన్సిల్‌నుండి యిద్దరు నామినేట్ చేసేవారి సంఖ్య తగ్గించడం, యీ ప్రధానమైన మార్పులను చేయవలసిందిగా మరొకసారి కోరుతూ నేను యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- అధ్యక్షా, అగ్రికల్చరల్ యూనివర్సిటీ వస్తుంది. అంటే మాకొక చిన్న సామెత జ్ఞాపకం వస్తున్నది, తండ్రికి పెండ్లి అవుతుంటే కూతురు చాలా సంతోషపడిందట. తండ్రి పెళ్లికి సంతోషమేగాని, రేపు వచ్చే సవతి తల్లి పోరు జ్ఞాపకం రాక కూతురు ఆనందించినట్లుగా యీఅగ్రికల్చరల్ యూనివర్సిటీ కొత్తగా వస్తుంది. ఇప్పుడున్న ఎడ్యుకేషన్ అంతా బాగా వున్నట్లు అంతా అయిపోయి, అగ్రికల్చర్ .... అసలు మన సభ్యులు మాట్లాడుతుంటే నాకు ఆశ్చర్యం వేస్తున్నది. ఈ యూనివర్సిటీ రాంగానే ఫుడ్ డిఫీసియన్సీ అంతా పోతుందని, దేశంనిండా పాలు పంటా ప్రవహిస్తాయని అమెరికా నుండి సరాసరి దిగుతాయనే అభిప్రాయంతో వారు చెబుతుంటే ఎంతో ఆశ్చర్యం కలుగుతుంది. దేశంలో ప్లానింగ్‌లో డబ్బు లేదని తన్నుకుంటున్నాం ఒక చెంప. మూడవ ప్లానులో దీనికోసం ఎంత కేటాయించారు ? రాష్ట్రానికి సంబంధించి, మూడవ ప్లాన్‌లో మూడు కోట్ల పదకొండు లక్షలు నాన్-రికరింగ్, ఒక కోటి యాభై ఏడు లక్షలు రికరింగ్ అని చెప్పారు. అంటే అయిదు కోట్ల రూపాయలు, ప్లాన్‌కు డబ్బు లేదంటూ రైతాంగంపై పన్ను వేస్తారా .... వారెంతో బాధపడుతూ వుంటే అసలు అయిదు కోట్ల రూపాయలు దీనిపై ఖర్చు పెట్టడం అవసరమా అనేది మొదటి

కొశ్చెన్. రెండవది - యీఅగ్రికల్చర్ యూనివర్శిటీ అనే సిద్ధాంత మే కరెక్టా ? ఎందుకంటే — అసలు యిది ఎప్పుడు ప్రారంభమైనది: అమెరికాలో ప్రారంభ మైనది. ఎట్లా ప్రారంభ మైనది : కాలనైజేషన్‌కువెళ్లి. అక్కడక్కడ. మహారణ్యాలలో వున్న జనసామాన్యానికి ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్ లేకపోతే, గవర్నమెంటు ఖాళీగానున్న భూములన్నీ మీ యిష్టంవచ్చినట్లుగా ఉపయోగించు కొనండి, అంటే వారు ఆ భూములలో వచ్చే ఆదాయంతో ఎడ్యుకేషనల్ యిన్‌స్టిట్యూషన్స్ నడుపుకుంటూ వుంటే, మొరేల్ ఆక్టు ప్రకారంగా ఏర్పడిన లాండ్ గ్రాంట్ కాలేజ్ దగ్గరనుండి ప్రారంభమైనది. 1935 వచ్చేటప్పటికి దానికొక రూపం వచ్చిందని, ఈ పద్ధతి ప్రకారం వచ్చింది. తరువాత చాలా డెవలప్‌మెంటు జరిగినది. అప్పటినుండి యిప్పటివరకు ఎంత డెవలప్‌మెంటు జరిగినదో తమకు తెలుసు అప్పుడు, అగ్రికల్చర్, మెకానిక్స్ కూడా దీనిలో పెట్టండి అన్నారు. ఈ రోజున అమెరికాలోని కాలేజీలలో చూస్తే — మనకే యే ఫేకల్టీలకు సంబం ధించి కాలేజీలు వున్నాయో, వారికి ఆ ఫేకల్టీలకు ప్రతి కాలేజీలోనూ వున్నాయి వారు వాటికొరకు పెడుతున్న ఖర్చు చూస్తే, మనం ఏవిధంగా వీటిని ఏర్పాటుచేయడానికి ఆలోచిస్తున్నామనే ప్రశ్న ఉదయిస్తుంది. ఏవిధంగా ఆలోచిస్తున్నాం? గాలికి ఆలోచిస్తున్నామా ? ఎవరికైనా ఉద్యోగాలు యివ్వడానికి కావలసిన ఏర్పాట్లకా ? లేక, పెళ్ళిళ్లలో వర కట్నాలు యివ్వలేకపోయినప్పుడు యిదిగో యీ ఉద్యోగం, వైస్ ఛాన్సలర్‌గానో, మరేదో అని బంధువులకు యిచ్చిన ప్రామిస్ పై యిది ప్రారంభిస్తున్నారా ? అనే బాధకలుగుతున్నది దేశం మొత్తం మీద. రేపు దీనిలో జరగబోయేది ఏమిటి ? వైస్ ఛాన్సలర్‌గా ఒక జాయింట్ డైరెక్టర్‌ను నిర్ణయించుకొని, ఆయనకు యివ్వడానికి కావలసిన క్రియేషన్‌ను తీసుకువస్తున్నారా, లేక యిది డబ్బుకోసం చేస్తున్నారా, అగ్రికల్చరల్ అభివృద్ధికోసం చేస్తున్నారా, లేక వ్యక్తులకు, బంధువర్గములోని వారికి ఉద్యోగాలు యివ్వడం కొరకు చేస్తున్నారా అని నేను అడుగుతున్నాను.

ఇక, లెక్కలు చూద్దాం. ఎడ్యుకేషనల్ సిస్టమ్ గురించి, స్వరాజ్యం రాక ముందు రాధాకృష్ణన్ కమీషన్‌ను వేశారు. వారు సమగ్రంగా విచారించారు, దేశాలన్నీ తిరిగారు. వరల్డ్ ఎకడమిషియన్స్ నందరినీ పిలిపించారు, రిపోర్టు ఏ విధంగా తయారుచేశారు ? రూరల్ యూనివర్సిటీ పెట్టండిగాని, మరొకటి పెట్టవద్దని చెప్పారు. రూరల్ యునివర్సిటీ బేసిస్ ఏమిటి ? మన యొక్క ఎకానమీ అంతా రూరల్ ఎకానమీగా వున్నది, అందుచేత, దానికి సరిపోయేట్లుగా పెట్టుమని చెప్పారు. దానిపై మనం ఏమి ఆలోచిస్తున్నాం ? అదేమీ లేదు. ఎందు వలన వారు రూరల్ యునివర్సిటీని ఏర్పాటుచేయమన్నారు ? మనం అమెరికన్ పాలసీకి పోదామా, స్కాండినేవియన్ పాలసీకి పోదామా ? ఇదేమీవద్దు ఇండియన్ పాలసీకే పోదాం అని ప్రతితడవ అంటున్నాం, స్కాండినేవియాలో వారు పీపుల్స్ కాలేజెస్ అని పెట్టి, వాటిలో అగ్రికల్చర్, అనిమల్ హజ్బెండరీ, పౌల్ట్రి, పిగ్గరీ మొదలైనవి డెవలప్ చేస్తూ వారికి సంబంధించిన ఎడ్యుకేషన్ అంతా ఆ స్టూడెంట్సుకు యిస్తూవుంటారు. వారే పాలు అమ్మేవారు, వారే బ్రతికేవారు, ఈ విధంగా డెవలప్ చేస్తూ, పాడిపంటలు పేరుప్రతిష్టలు సంపాదించుతున్నారు. వారే అమెరికాకు పంపిస్తున్నారు అనే విషయం మనం మరచిపోకూడదు. ఈ రోజున స్కాండినేవియన్ కంట్రీస్ నుండి బట్టర్ రాకపోయినట్లయితే అమెరికా ఎలా బ్రతకాలో మీకూ నాకూ అందరికీ తెలుసు. అలాగే ఇంగ్లండుకు కూడా పంపించకపోతే ఏమవుతుందో కూడా మనకు తెలుసు. ఇంత చిన్న కంట్రీకి అంత శక్తి ఎలా వచ్చింది ? ఎక్కడ నుండి వచ్చిందంటే అక్కడ పీపుల్స్ కాలేజీలను ఏర్పాటు చేసి, రూరల్ యిన్‌స్టిట్యూషన్స్ డెవలప్ చేసినందువలన, రూరల్ ఆట్మాస్ఫియర్ పెంచినందు-వలన వచ్చినది.

ఆ తరువాత, హన్నాగారు యిక్కడికి వచ్చారు. వారొక రిపోర్టు యిచ్చారు. పాటర్న్ విషయం వచ్చింది. అమెరికా చెప్పేసింది, డబ్బు యిస్తామని, నిజమే గదా అనుకున్నారు. ఎంత డబ్బు వస్తుందో మాత్రం లెక్క వేయడంలేదు మనం ఈ రోజున అమెరికా ఎంత డబ్బు యిస్తానన్నది ? మొదట డబ్బు యిస్తామన్నారు.

నిజమే అనుకున్నాం. ఆ తరువాత, బుక్స్ యిస్తాము, ఎక్విప్‌మెంట్ యిస్తాము అన్నారు. "అయ్యో, చాలదే" అంటే అయితే మేము లెక్చరర్స్‌ను పంపిస్తాము అన్నారు. అక్కడనుండి లెక్చరర్స్ వస్తారు. రేపు వారికి అయిదారువేలు జీతాలు యివ్వాలి. అప్పుడు ప్రెస్టిజ్ కొశ్చెన్ వస్తుంది. అమెరికా నుంచి వచ్చిన లెక్చరర్సు అయిదారువేల రూపాయల జీతం పుచ్చుకుంటే మన వైస్ ఛాన్సిలర్‌కు కనీసం అంత జీతం అయినా యివ్వకపోతే ఏమి అవుతుందో అని భావించవలసి వస్తుంది. ఈయనకు కూడా అయిదు వేల రూపాయలు యివ్వకపోతే ఎట్లా అంటారు. అందుచేత, లెక్కవేస్తే యిది కాగితపు అడ్జస్టుమెంటే తప్ప ఇంకొకటికాదని చెప్పి నట్టవుతుంది. ఇంకా వారు భవనాలు కడతారుగదా, వాటిని ఖాళీగా మనకు యిచ్చి వెడతారు అని చెబుతారు. మీకు తెలుసు. యుద్ధం వచ్చినప్పుడు మిలిటరీవారి కొరకు కట్టినవి ఖాళీ అయినప్పుడు అందులో కొన్ని ఇన్‌స్టిట్యూషన్స్ ఏర్పాటు చేశారు. మీకు జ్ఞాపకం వుందో, లేదో .... నిజామాబాద్‌కు వెడుతుంటే ఒక ఊరువస్తుంది .... ఆ ఊరి పేరు నాకు జ్ఞాపకం లేదు. అక్కడ బేసిక్ ఎడ్యుకేషన్ స్కూలు పెట్టారు. పాములతో ఆ స్టూడెంట్సు, టీచర్సు వస్తున్నారు. అటువంటి బిల్డింగ్సు అవి. అదా మనకు సంతోషం?.

ఇంక మనం నియమించుకున్న కమిటీలున్నాయి. శ్రీమాలి గారితో రూరల్ ఇన్‌స్టిట్యూషన్స్ కమిటీ వేశారు. అయన క్లియర్‌గా చెప్పారు. దానిలో తయారయిన వారు, ఉద్యోగాలకు పోతామనేవారు అక్కడ వుండకూడదు. అంతా అగ్రికల్చర్‌కు వెళ్లేవారే అక్కడ కావాలి అన్నారు. బీహార్‌లో అగ్రికల్చరల్ ఇన్‌స్టిట్యూషన్ హైస్కూల్స్‌లో పెట్టారు. వారు అక్కడ ఆ విధంగా నడుపుతుంటే వాటిని మనం పరిగణలోనికి తీసుకొనడం లేదు. వారి గుర్తే మనకులేదే. ఇవాళ, మన ఆఫీసర్సు ఎక్కువ అయిపోయినారు. హన్నాగారి రిపోర్టు తర్వాత, మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే రామచంద్రారెడ్డిగారు అధ్యక్షుడిగా ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ ఏమి చెప్పింది ? "Agricultural College is no substitute

for the Rural University" అని ఖచ్చితంగా వారు చెప్పారు. అయితే ఎందుకా కమిటీని వేశారు? అంత డబ్బు ఎందుకు ఖర్చుపెట్టారు? అది వేస్ట్ కాదా? రామచంద్రారెడ్డిగారి రిపోర్టు విలువ లేకపోతే ఆ కమిటీ ఎందుకువచ్చింది? రిపోర్టు వచ్చినతరువాత సెంట్రలు గవర్నమెంటు డబ్బు యిస్తామన్నారు, అమెరికన్సు డబ్బు యిస్తామన్నారు. ఇది వరకు హైదరాబాదు స్టేటులో అగ్రికల్చరు యూనివర్శిటీ తీసుకుందామని అనుకొని, దానివల్ల వచ్చేదెంత అని లెక్కవేసి డౌట్‌ఫుల్‌గా వదిలేశారు. క్రిందటిసారి అసెంబ్లీలో వచ్చింది. తరువాత, శ్రీమాలిగారి రిపోర్టులో ఇటువంటి పొరపాట్లు చేయవద్దని క్లియరుగా చెప్పారు. ఏ రిపోర్టులు చూచిన అగ్రికల్చరు ఇన్‌స్టిట్యూషన్ యివి కాదని చెబుతున్నారు. ఇండియాలో అగ్రికల్చరు అభివృద్ధి చేస్తున్నారు అనుకొంటున్నారు. ఎక్స్‌టెన్షన్సు తీసుకు వస్తున్నాము అంటున్నారు. బ్లాక్సులో ఎక్స్‌టెన్షన్ పెట్టాము. అక్కడ ఆఫీసర్సు తిరగడం తప్ప ఏమి జరుగుతోంది? వారు ప్రభుత్వం యిచ్చేలోన్సు ఎవరికి యివ్వాలో బాగా సెలక్టు చేసు కొని, ఉన్నవారికే యిస్తున్నారు కాని, లేనివారికి యివ్వడంలేదు. సబ్సిడీ వెల్సు వున్నాయి. ఆంధ్రప్రదేశ్ అసెస్‌మెంట్ రిపోర్టు ఒకటి వచ్చింది. అందులో 365 బావులను ఎసెస్‌చేసి చూచారు. వేయి రూపాయలలోగా ఆదాయం వున్నవారికి ఒక్కబావి వచ్చింది. 30—35 ఎకరాలు వున్నవారికి 45 పర్‌సంటు బావులు వచ్చాయి. ఎక్స్‌టెన్షన్ రిసెర్చి కేంద్రాలన్నీ కూడ ఇంతవరకు అగ్రికల్చరు డిపార్టుమెంటు క్రింద వున్నాయి. ఇప్పుడు అగ్రికల్చరు డిపార్టుమెంటు వాటిని నడప లేదా? ఎందుకు నడపలేదు? కారణం ఏమిటి? ఎవరైనా కొత్త బ్రీడ్ కనిపెట్టితే పై ఆఫీసరుకు తలకాయ నొప్పిగావుండి వ్యతిరేకంగా రిపోర్టు వ్రాసి దానిని తొక్కి పారేస్తాడు. అక్కడ డెవలప్‌మెంటులేదు. ఏమీలేదు పైవారి ఉద్యోగం మాత్రం కాయంగా వుంటుంది. వీరి ఉద్యోగాలు మాత్రం కాశీ అవుతాయి. ఇన్‌సెంటివ్‌తో కుర్రవాళ్లు రిసెర్చిచేస్తే ఎక్కడా సహాయం చేయడం లేదు. ఛాసింగ్ ఓవర్ ఎక్కువగావుంది. పెద్దవారికి పెద్దజీతాలు యిస్తారు. అందుకే యీ యూనివర్శిటీ

పెట్టుకున్నాము అనివారు అనవచ్చు. అగ్రికల్చరు ఇన్‌టెన్సీవ్‌వుగా ఎక్కడవుంటుందో అక్కడ పెట్టాలని చెప్పారు. రాజేంద్రనగర్ చుట్టుప్రక్కల అగ్రికల్చరు ఎంత మహత్తరంగా వుందో మనందరకూ తెలుసు. ఏవైపు వెళ్లినా నిష్ప్రచ్చరంగా వుంటుంది. ఏపంటా పండదు. అక్కడ ఇది పెడతారట. ఏమీ పండకపోతే అంతా ఫెయిల్ అయితే. సిగరెట్లు కాల్చుకుంటూ చదువుకోడానికి యీ కాలేజీ ఉపయోగపడుతుంది. ఇది ప్రోడక్టీవ్ కాలేజా కాదా? ఈ కాలేజీకి ప్రొఫెసరుసును వేస్తారట. ఇక్కడ కాలేజీలను ఎఫిలియేట్ చేస్తారట. ఇదెక్కడి వ్యవహారం? ఎప్పుడూకూడ అన్ని ఫాకల్టీసు వున్న యూనివర్శిటీ వుంటే పెరుగుతుంది, బలం అవుతుంది కాని ఎవరిపొయ్యి వారు పెట్టుకున్నట్లువుంటే ఎడ్యుకేషను ఏమవుతుంది? వాటి కంపొజిషను ఎక్కడనుంచి వస్తుంది? ఇందులో అదేమీలేదు. ఇపుడు వున్న కాలేజీలకు డబ్బులేక తన్నుకుంటుంటే కాంపెన్సేషను యిస్తారట. ఉస్మానియా యూనివర్శిటీ కాలేజీ తీసుకుంటారట, కాంపెన్సేషను యిస్తారట. అసలుడబ్బు లేకపోతే తీసుకోవడం ఎందుకు? ఉన్నకాలేజీలను డబ్బులేదనే పేరుతో ప్రయివేటు సెక్టారుకు యిస్తున్నాము. కాలేజీలు వీలయితే ప్రయివేటు సెక్టారుకు యివ్వడానికి తయారుగా వున్నామని చెబుతున్నారు. నేషనలైజేషను ఆఫ్‌స్కూల్‌సు చేస్తే భారం అవుతుంది కనుక తీసుకోము అంటున్నారు. ప్రయివేటు కాలేజీలు పెట్టితే ఎంకరేజ్ చేస్తాము. ప్రభుత్వం మాత్రం ఫర్దర్‌గా కాలేజీలు పెట్టదు, బర్డెన్ అవుతుంది అంటున్నారు. అటువంటప్పుడు యూనివర్శిటీ కాలేజీ తీసుకుంటాము, డబ్బు పే చేస్తాము. అంటే ఏమి ఎకనమిక్సు. ఏమి అడ్మినిస్ట్రేషను. ఏమి రాజ్యాంగ విధానం? ఇదంతా అమెరికానుంచి వస్తుంతో ఎక్కడినుంచి వస్తుందో తెలియదు. వచ్చిన రిపోర్టులన్నీ చూస్తుంటే ఇవన్నీ ఎందుకు చలికాలం మంటలు వేసుకుంటే సరిపోతుందేమో ననిపిస్తోంది. మన అభిప్రాయాలు మనకువుంటే ఒక కమిటీ వేస్తాము, రెండు లక్షలు ఖర్చుచేస్తాము. వారు వచ్చి చెడి మంచి రిపోర్టు యిస్తారు. అవి చదివేటప్పుడు ఆనందంగా వుంటుంది కాని అమలుచేసే విషయం వచ్చేసరికి చలిమంటలు వేస్తున్నాము. ఇంతవరకు

పాడిర్టుమెంటు చేసిన ట్రైయినుసు ఎన్ని డెవలప్ అయినాయి? మేము ఒక కమిటీలో వుండగా అడిగితే అగ్రికల్చరు డిపార్టుమెంటువారు ఇంతవరకు ఏమేమి రిసెర్చి చేశారో ఒక పుస్తకం ఇచ్చారు. అందులో రెండుమూడు తప్ప ఇండిపెండెంటు రిసెర్చి ఒక్కటికూడ లేదు. ఇన్నికోట్ల రూపాయలు అగ్రికల్చరుమీద ఖర్చుచేస్తూ యీనాడు పెస్ట్సను చంపడానికి మనకు మందులేదు, మెదడులేదు. మన పిల్లలు తప్పుచేస్తున్నారని చెబుతూ ఆ తప్పులే మనం చేస్తున్నట్లుగా వున్నది. పిల్లవాడు బడిలో పరీక్షలలో కాపీ చేస్తుంటాడు. మనం ఏ పాటర్ను అయినా అమెరికను పాట్రనా, ఇంగ్లీషు పాటర్నా. స్కాండినేవియను పాటర్నా పైవాడు వ్రాస్తే సంతకాలు చేసే అయోమయ స్థితిలో అధ్వాన్నకాలంలో వున్నాము. ఇట్లావుంటే మన దేశం ఎట్లా డెవలప్ అవుతుంది? మూడవ ప్లాను మూడవ సంవత్సరంలోవున్నాము. ప్లాను రి అప్రయిజల్‌లో మనం అగ్రికల్చరు ప్రొగ్రెస్సులో దెబ్బతిన్నాము అన్నారు. ఇండస్ట్రీస్ మాట జ్ఞాపకంలేదు అన్నారు. ఈ చెప్పే పాయింట్స్అన్నీ మాకు అనుకూలం, మొత్తం అగ్రికల్చరు అంతా ఫెయిల్ అయింది కనుక యిప్పుడు యీ యూనివర్శిటీపెట్టి సస్యశ్యామలం చేయడానికి అఫీసరుసును పంపిస్తున్నాము అంటారు. రాష్ట్రమొత్తములో ప్రభుత్వం క్రిందవున్న కేంద్రాలలో రిసెర్చి చేయకపోతె ఒకనాడుకాకపోతే ఒకనాడైనా డైరెక్టరు ఏమిచేశావు అని అడగడానికి వీలుంటుంది. రేపు యూనివర్శిటీ అటానమీపేరుతో మాట్లాడడానికే వీలులేదు. వారి బాస్, వారి బాస్, సర్వబాసె అయిపోతుంది. యూనివర్శిటీలలో ఎడ్యుకేషను వుంటుంది కాని ఇనిషియేటివ్‌లేదు. కుర్రవాడు ఏదైనా రిసెర్చిచేసి కొత్తవిషయం కనిపెట్టితే పై ప్రొఫెసరుకు మించిపోతాడేమోననే భయంతో యీ కథపని నెట్టేసి అవతలకు త్రోసేయండి అంటారు తప్ప యూనివర్శిటీలలో ఎంకరేజ్‌మెంట్‌లేదు. బాపట్లస్కూలు వున్నది డబ్బులేదని అంటున్నారు. అయినా దీనికి యిస్తారు. ప్రభుత్వం డబ్బు యిస్తున్నదా? ఇవ్వదలచుకుంటే ఎందుకు యివ్వాలి? అటానమస్ బాడీఅయితె ఆంధ్రయూనివర్శిటీకి 6 లక్షలు యిస్తున్నాము. వెంకటేశ్వర యూనివర్శిటీకి 7 లక్షలు, ఉస్మానియా యూనివర్శిటీకి 6 లక్షలు యిస్తున్నాము. దీనితో

యూనివర్శిటీ నడుస్తుందా? నడువదు. 90 లక్షలవరకు యివ్వబోతున్నాము అంటున్నారు. ఒక కోటి రూపాయలు పెట్టుతున్నారా? రికరింగ్ ఎంత? ప్రజల మీద పన్నులు వేస్తునూదానికి ఏమి జవాబు చెబుతాము? అగ్రికల్చరు అభివృద్ధి అయింది అందామా? అగ్రికల్చరిస్టులు మాకు ఏమీ అభివృద్ధి కాలేదు, వచ్చిన పెద్ద లంతా లంచాలుక్రింద కాజేస్తున్నారు అంటారు. అగ్రికల్చరు లోన్సు యిస్తే లంచం, ప్రభుత్వం నోటీసు చేస్తే లంచం. డబ్బుయిస్తే లంచం యిస్తుంటే అగ్రికల్చరు అభివృద్ధి చేస్తామంటే ఎట్లా అవుతుంది? వావిలాల గోపాలకృష్ణయ్యగారి అర్గ్యుమెంటు మాకు చాలా అనుకూలంగా వుంది. ఇదంతా పాడైపోయింది. విఫలమైపోయింది, దానిని బాగుచేయడానికే ఇదంతా చేస్తున్నామని బలరామరెడ్డిగారు చెప్పవచ్చు. కాని ఏ స్టూడెంటయినా ఊళ్లోకి వెడతాడా? వారికి డైరక్టు అప్రోచ్ వుందా? ఎక్కడాలేదు. రెసిడెన్షియల్ యూనివర్శిటీనాన్నారు. నేనుకూడ రెసిడెన్షియల్ యూనివర్శిటీయే కావాలని కోరుతున్నాను. అయితే, ఎన్ని ఎకరాలు బాగు చేస్తున్నారు? లాండ్ గ్రాంట్స్ కాలేజీ విషయం చూస్తే స్టూడెంట్సు ఫీల్డులోనే వుంటారుకాని యివతల వుండరు. రూరల్ యూనివర్శిటీలో పీపుల్స్ కాలేజీలోచూస్తే

"Always working at the field, not in the office"

"Always working at the office, not in the field".

దీనివల్ల అగ్రికల్చరు డెవలప్ అవుతుందా? ఈ కాన్స్టిట్యూషను ఎక్కడనుంచి తెచ్చారో బోధపడదు. అమెరికన్ కాన్స్టిట్యూషను తెచ్చారో, యింకెక్కడైనా యిది దొరికిందో తెలియదు, రిజిష్ట్రారు ఒకరు వుండాలని వారు చెబుతున్నారు. ఇదివరకు ఒక పాట్రన్ అఫ్ యూనివర్శిటీస్ వున్నాయి. యూనివార్శిటీ కావాలంటూ రిజిష్ట్రారు పనికిరాడు. కంట్రోలరువుండాలన్నారు. కంట్రోలరు ఎందుకు? కంట్రోలర్ ఎక్కడివాడు? సెనేటు- ఇది ఫ్రెంచి పదం కనుక స్వతంత్రభావాలు యిరుక్కు పోతాయేమోనని బ్లాకు బోర్డు లాగ ఒక బోర్డు తయారు చేశారు. కంట్రోలరుకు ఏమి అధికారం వున్నది? డబ్బు ఏమి వున్నది? యూనివర్శిటీ గ్రాడ్యుయేట్స్

తరపున వచ్చినవారిని 15 మందిని పెట్టండి. ఆంధ్రా యూనివర్సిటీకి 16 మంది అట్లాగే వెంకటేశ్వర యూనివర్సిటీకి వున్నారు అంటే గ్రాడ్యుయేట్స్. ఎవరు అంటారు. ఇంత స్టాఫ్ ఎందుకు ? పనిలేదు అంటారు. పనిలేకపోతే స్టాఫ్ ఎందుకు ? కంట్రోలరు ఎందుకు ? ఫాకల్టికి డీన్ ఎందుకు ? డీన్స్ చాలమంది. ఒక్కొక్క డీను ఊరేగింపుకు బయలుదేరితే ఆయనవెంట ఒకరు, వారివెంట యింకొకరు — చాలమందివుంటారు. లయజానుకు స్టూడెంట్సుకు డీన్ ఒకరుట, ఫాకల్టికి ఒకరు, స్పెషలు అఫీసరు ఒకరు — ఇదంతా ఆఫీసరులమయం అయిపోతే అసలు ఈ యూనివర్సిటీ పని చేస్తుందా అని నాకు అనుమానం. వైస్ ఛాన్సలరుకు అధికారం ఏమీ లేదు. ఆయన చేతులన్నీ కొట్టేసి వుంచమన్నారు. బోర్డుకు ప్రెసిడెంటు ఒకరుంటారు. ఆయనకున్న అధికారాలేమిటో ఆయనకు తెలియదు, మాకూ తెలియదు, వుంటాడు తప్ప అధికారాలు డిఫైను చేయలేదు. వైస్ ఛాన్సలరును ఎవరు అప్పాయింట్ చేస్తారు ? ఛాన్సలరు అప్పాయింట్ చేస్తారు. ఛాన్సలరును ఎవరు అప్పాయింట్ చేస్తారు ? చిన్న పిల్లలకథ గుర్తుకు వస్తోంది. నీవు ఎందుకు కుట్టావు అని చీమను అడిగితే నా కన్నుని బొక్కలో చేయిపెట్టితే నేను కుట్టకుండా వుంటానా అందిట. ఎవరు అప్పాయింట్ చేసేది ? మన బలరామిరెడ్డి గారే వైస్ ఛాన్సెలరు గా అప్పాయింట్ చేస్తారు. గవర్నరు గారికి ఏమైనా అధికారం వున్నాదా ? Upon the advice of the Government ఆయన చేయక పోతే మనమే censure చేస్తాము. తప్పక అది శాశనసభ prerogative, శాసనసభ మంత్రి గారి చేతిలో వుంది, మంత్రిగారు అప్పాయింట్ చేస్తారు, పేరు ఎవరిది — గవర్నరు గారిది, తిరిగి తిరిగి ఎక్కడకు వస్తుందంటే అప్పాయింట్మెంట్సు settle చేసుకోవడానికి కావలసిన ఏర్పాట్లు అన్నీ చేస్తున్నారుకాని Administration లోను education లోను వున్న effects ఏమిటి ? Extension అన్నారు, ఏమిటి ఈ extension ? ఈ extension అనే పదానికి ఎంతైనా extend చేసుకోవచ్చు. ఏమీ అభ్యంతరం లేదు, Extension ఒకటా లేదు, agriculture

ఉన్నదాలేదు. రిసెర్చి ఉన్నాదాలేదు : మొన్న ప్రశ్నకు అగ్రి కల్చరు మంత్రిగారు సమాధానం చెప్పారు -- హనుమంతవాకలో డయిరీఫారంకు ఎందు వల్ల నష్టంవస్తోంది అంటే అది రిసెర్చి సెంటరు కాబట్టి నష్టం వస్తోంది అన్నారు. రిసెర్చి సెంటరు అంటె నష్టం అన్నమాట : ఎకనమిక్ యూనిట్ కాదు. ఆఫీసర్లు ఏమి చేసినా పరవాలేదు. ఏమిచేయక పోయినా పరవాలేదు. చేయకపోతేనే మంచివారు. చేస్తేపొరపాటు అవుతుంది. ఇరుక్కుంటాడు -- లేనిపోనిది : ఏమి చేయకుండా వుంటే he is the best man ఇంకా రిసెర్చి జరుగుతూనే ఉందని చెప్పవచ్చు. ఈ రకమైన అగ్రికల్చరు యూనివర్సిటీ ఎందుకు పెట్టినట్లు : రుద్రపూర్‌లో యూనివర్సిటీ పెట్టారు. రుద్రపూర్ కాదది. రుద్రభూమి : దమకు అర్థమైనదో లేదో, అధ్యక్షా : తమరు రిసీవ్ చేసుకున్నట్లు లేదు. రుద్రభూమి అంటే శ్మశానం. డబ్బు లేదన్నారు. అన్నీ పెట్టారు. ఆవులు లేవంటే డయిరీ ఫారమ్సు లోని ఆవులన్నీ తెచ్చారు. గేదెలు లేవంటే గవర్నమెంటు extension offices లో వున్నవన్నీ తెచ్చారు. డిమానుస్ట్రేటు చేసారు. దాని పైన షెల్టర్ లేదు. గాలి మాత్రం బాగా దొరుకుతుంది. ఆ మూల నుంచి ఈ మూలకు డబ్బు ఎవరు ఇస్తున్నారు- ఇస్తున్నాము అన్నారు ఇంకాతేలలేదు. వాళ్ళు చస్తున్నారు మధ్యలోగా : వెస్టు బెంగాలులో కల్యాణీలో పెట్టారు. ఉద్యోగుల పేర్లు చాలా మార్పులు చేసారు. వాళ్ళు చాలా కొద్ది మంది ఉద్యోగులను పెట్టారు. ఛాన్సెలర్, వైస్ ఛాన్సెలర్ ఫైనాన్షియల్, ఆఫీసరు, రిజిష్ట్రారు. మనం ఫైనాన్షియల్ ఆఫీసర్ బదులు కంట్రోలర్ అన్నాము. కంట్రోలరును తీసి పారేయ వచ్చు. రిజిష్ట్రార్ సరిపోతుంది. అందరిని కంట్రోల్ చేసే కంట్రోలరు వస్తున్నాడు. అమెరికా నుంచో ఎక్కడి నుంచో, ఎప్పుడు ఏది వేసినా ఫైనాన్షియల్ డిపార్టుమెంటు సెక్రటరీ మాత్రం సర్వాధికారి. ఏ యూనివర్సిటీ అయినా ఏ institution అయినా ఏరాజ్యమయినా ఆయన అక్కడ ఉండి తీరాలి. ఎందువల్ల నంటే తనకు ఇష్టమైన వారిని ఉద్యోగాలలో వేసారా అన్ని గ్రాంట్సు వస్తాయి. తనకు ఇష్టంవున్న వారిని ఉద్యోగంలో వేయక

పోతే గ్రాంట్లు ఆగిపోతాయి. నేను చెబుతున్నదికాదు, మంత్రిలు ఇండ్లలో కూర్చుని బాధపడి అవస్థ పడుతున్న మాటే చెబుతున్నాను. కాదని చెప్పమనండి. కాగితాలు పోతే వస్తున్నాయా లేదా — రావు. He is more powerful than your Government. అతనిని సర్దలేకుండా ఉన్నారు, అతనిని ప్రతి దానిలో పెట్టుకుంటారే, అతడేమైనా ఎకడమెషియనా — కాదు! పంజాబు యూనివర్సిటీకి మన మాత్రం తెలివి తేటలు లేవా ? వాళ్ళు ఫైనాన్సు సెక్రెటరీని పెట్టలేదు. అగ్రికల్చరు సెక్రెటరీని డైరక్టరును పెట్టారు. ఇక్కడ మరొకరు అక్కర లేదు. కావలసిన ఆఫీసర్లను తరువాత వేసుకుంటారట, అంతే మనకు ఇష్టంవచ్చిన ఆఫీసరు వుంటే, దొరికితే మనకు అనుకూలంగా వుండే వాడయితే చిక్కు. లేకుంటే ఉద్యోగాలకు మన persons ను ఒప్పుకుంటామని గ్యారంటీ ఇస్తే మెంబర్‌షిప్ గ్యారంటీ ఉంటుంది. ఇంత wider గావుంటూ ఇంత stability లేని యూనివర్సిటీని ఎందుకు పెట్టడం ? బిల్డింగ్స్ — అమోఘమైన బిల్డింగులు ! మేము ఎస్టిమేట్సు కమిటీలో పోయినప్పుడు చూచాము. నేను ఒకటే చెబుతున్నాను. ఎవరైనా ఈ యూనివర్సిటీకి స్టూడెంట్సుగా కాని స్టాఫ్‌గా కాని వెడితే దయచేసి ఎల్. ఐ. సి. లో accidental life insurance చేసుకొని మరీ వెళ్ళమనండి. భవనాలు కూలడానికి తయారుగా వున్నాయి అక్కడ ! మేము, చెన్నారెడ్డిగారు వెడితే ఆ రెండు మూడు గదులవైపు పోవద్దు అన్నారు, ఏమైనా రహస్యం ఉందా అన్నాము. మరొక రహస్య మేమీలేదు, మీరు పడిపోతారేమో పాడైపోయింది అన్నారు. రాజేంద్రనగర్ అగ్రికల్చర్ కాలేజీలో మేము వెళ్లినప్పుడు చూచాము. శ్రీ రాములుగారు కూడా వచ్చారో లేదో తెలియదు ! డైరెక్టరుగారు వచ్చారు. కమిటీ అందరూ వెళ్ళారు. క్లియర్‌గా చెప్పారు మీరు వెళ్ళవద్దుఅని. కారుతీసుకు వస్తే ఆ బిల్డింగులు ఏమిటో నేను చూపిస్తాను. crack అయిపోయాయో ఏమైపోయాయో తెలియదు. అక్కడ పిల్లలను ఎందుకు పెట్టడం దురదృష్టమైన పని చేస్తున్నామేమో. ఈ మధ్య అయిదుగురు పెద్ద సైనికులు దురదృష్టవశాత్తు హెలికాప్టరులో చనిపోయారు, అటువంటి దురదృష్టం మరల సంభవించకుండా ఉండాలి. ఈ బిల్డింగులలో పెడితే అదేగతి పడుతుందేమేనని నాకు అనుమానంగా ఉంది. మన

స్టూడెంట్సును మాత్రం ఆబిల్డింగులలోనికి పోనివ్వవద్దు, చేతులు ఎత్తి నమస్కారం చేసి చెబుతున్నాను. మన స్టూడెంట్సు క్షేమం కోరితే మన staff క్షేమం కోరితే ఆ భవనంలోనికి మాత్రం వెళ్ళ నీయవద్దు. మరొక భవనం కావాలంటే ఈ ఏడుపులో మరొక ఏడుపు అవుతుంది, కట్టించండి, అంతేకాదు వారు చచ్చినందుకు ఏడ్చే ప్రయత్నంచేయ వద్దు. ఈ బిల్లు ఎవరికోసం ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :- ఎక్కడ చచ్చినారో ఎక్కడ ఏడ్చినారో నాకు అర్థంకావడంలేదు, అగ్రికల్చర్ యూనివర్సిటీ దాని pattern గురించి పాయింట్లు ఏమైనా వుంటే మాట్లాడండి, చావులు ఏడుపులు ఎందుకు ?

శ్రీ వావిలాల గోపాలక్రిష్ణయ్య :- క్షమించండి. క్రొత్తగా యూనివర్సిటీ పెడుతుంటే ఈ మాట అంటున్నానే అని కోపంకావచ్చు. నాకు కష్టంగానే ఉంది. ఆ బిల్డింగులు అట్లా ఉన్నాయి. ఆ బిల్డింగులలో ఎవరూ చావాలని నా ఉద్దేశంకాదు. మన్నుల్ని ప్రొహిబిట్ చేసారు. చెన్నారెడ్డిగారు ఇక్కడ లేరు, ఉంటే అడిగేవాణ్ని మేము ఎస్టిమేటు చూడడానికి వెళ్ళాము. బిల్డింగులో ఆ వైపు wing కు వెళ్ళ వద్దు అన్నారు. మా పొరపాటు అన్ని వైపులకు పోవడం ; దురదృష్ట సంఘటనలు జరగాలనే కోరికకాదు, యూనివర్సిటీ కావాలనుకొని ఏర్పాట్లు అన్నీ వున్నాయనుకొని తొందరపడి చేస్తే సంగతి చెబుతున్నాను. రిసెర్చికి ఏమి ఉన్నాయి, అంతా residential గా ఉంటుంది అన్నారు. రెసిడెన్షియల్ అయితే discipline కు నయమే. బాగానే ఉంది, అడ్మిషన్ల విషయంలో అవతల కాలేజీలున్నాయి, మూడు సంవత్సరాలలో ఆంధ్రదేశం మొత్తానికి అను వర్తిస్తున్నాము అన్నారు, క్రిందటి తడవ చెప్పారు — నాకు జ్ఞాపకం, పొరపాటేమో తెలియదు. ఈ యూనివర్సిటీ పది సంవత్సరాల వరకు హైద్రాబాదు కేంద్రంగా మాత్రమే చూచి extension ఉపయోగం ఎంత ఉంటుందో చూస్తాం అన్నారు. ఇప్పుడు హైదారాబాదు డిస్ట్రిక్టును తీసుకుంటాము అన్నారు, ఎన్నాళ్ళకు extension చేస్తారో చెప్పలేదు. ఈ extension లో అగ్రికల్చరు డిపార్టుమెంటు క్రింద వుండే రిసెర్చి సెంటర్లన్నీ

తీసుకుంటారా ? ఫారమ్సు అన్నీ తీసుకుంటారా ? అంతా వీరి చేతులలో వుంటుందా? ఫారమ్సుకు పోవాలంటే యునివర్శిటీ వారు డిపార్టుమెంటు వారు ఇద్దరు కన్‌సల్టు చేసుకొని అక్కడకు పోవాలన్నారు. రెండు రిసెర్చిలు ఉంటాయా ? అగ్రికల్చరు డిపార్టుమెంటు క్రింద ఒక రిసెర్చి, యూనివర్శిటీ క్రింద ఒక రిసెర్చి ఉంటాయా ? ఇందులో ఒక చిక్కు ఉంది. యూనివర్శిటీలోని రిసెర్చి మొత్తం పరిధిని బట్టి ఇవ్వాలి కాని ముందుగా పంపడానికి లేదు. డిపార్టుమెంటులో ఎప్పటి కప్పటి పరిస్థితులలో రిసెర్చి చేస్తే డైరక్టరు accept చేస్తే announce చేయ వచ్చు. యునివర్శిటీలో ఎకడమిక్‌గా వుండే ఇబ్బంది తప్ప నేను తప్పని కాని right అని కాని అనడంలేదు.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :- ప్రతి రిసెర్చి స్టేషన్‌కు ఫారమ్ ఉంది. వారు గవర్నమెంటు వద్దకు రానవసరంలేదు. గోపాలకృిష్ణయ్యగారు ప్రతి చోట రిస్చెరి స్టేషన్లు చూడలేదు. ప్రతి రిసెర్చి స్టేషనుకు భూమి ఉంది. దానిపై రిసెర్చి చేస్తారు.

శ్రీ వావిలాల గోపాలక్రిష్ణయ్య :- ప్రతి రిసెర్చి స్టేషన్‌కు ఫారమ్ ఉన్నది. రిసెర్చి స్టేషన్లను hand over చేస్తున్నట్లు ఇందులో వున్నది. రిసెర్చి ఫారమ్సును పరిశోధన చేయాలంటే అగ్రికల్చరు డైరక్టరు యునివర్సిటీ కన్‌సల్టు చేసి వెళ్ళవచ్చునని క్లాజు ఉంది. ఎక్కడకు వెడతారో, ఎందుకో తెలియడం లేదు. చెప్పాలంటే ఫలానా క్లాజు అని చూపిస్తాను. అగ్రికల్చరు డైరక్టరు యూనివర్శిటీ అథారటీస్ ప్రభుత్వ ఫారమ్సుకు వెడితే ఆలోచించండి అన్నారు. అందువల్ల అడిగాను. నాకు చిక్కులేదు, ఎపుడు వెడతారు? ఎవరు వెడతారు? రిసెర్చి ఏమిటి అవుతుంది. గవర్నమెంటుక్రింద ఉన్నపుడు ఒక పద్దతిగా ఉంటుంది. నాకుతెలుసు, ఒకసారి Fruit researhకి సంబంధించిన ఒక కుర్రవాడు—

Mr. Deputy Speaker:—They are not handing over all the stations at a time.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఇందులో మూడు సంవత్సరాలని ఉంది. తక్కినవి తీసుకోరా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి:— మూడు సంవత్సరాలలోపుగా అని ఉంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఈ సంవత్సరం హైదరాబాదు డిస్ట్రిక్టు వరకే తీసుకుంటారు. మూడు సంవత్సరాలు లోగా ఆంధ్రప్రదేశ్‌లోని అన్నీ offiliate చేస్తారు. Am I correct Sir ! ఒక రిసెర్చి స్టూడెంటు రిసెర్చి చేస్తే యూనివర్శిటీ అయితే రెండవవానికి ఇవ్వదు. అది వారి స్వంత రిసెర్చిగా ఉంటుంది. అందులోను ప్రత్యేక డైరెక్టరు ఉంటాడు. గవర్నమెంటు రిసెర్చి అయితే గవర్నమెంటు మరొకరికి ఇవ్వదు. గవర్నమెంటు రిసెర్చి స్టేషనుకు యూనివర్శిటివాడు కడితే అతడు పెద్దవాడై ఉంటాడు.

శ్రీ ఎ. బలరామిరెడ్డి:— మరల పొరపాటు చేస్తున్నారు. గవర్నమెంటు రిసెర్చిఅని యూనివర్శిటి రిసెర్చి అని వేరేలేదు. రిసెర్చి స్టేషన్లు అన్నీ యూనివర్శిటీకి ట్రాన్స్‌ఫరు చేస్తున్నాము.

శ్రీ టి. నాగిరెడ్డి:— డిపార్టుమెంటు డిపార్టమెంటే ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అయితే అక్లాజు తీసిపారేస్తారా. క్లాజ్‌లో definite గా ఉంది. డైరక్టరు, యూనివర్శిటీ రెండూ కన్సల్టుచేసి మరల చర్చకు పంపవచ్చునని ఉంది. అది వున్నప్పుడు ఇంకా ఎదో వున్నదనే అనుమానము నాకు కలుగుతోంది. అదిలేదు అంటే అక్లాజు లేదన్నమాట. Research చేస్తున్న point పైన thesis ఆ విద్యార్థి ఇచ్చినాడు. అది యూనివర్శిటి తరఫున వచ్చింది. "నువ్వు కాఫీ కొట్టావు కనుక నీమీద disciplinary action తీసుకుంటాము" అని అన్నారు. కాబట్టి యిద్దరిని కలిపితే చిక్కువస్తుందని మనవి చేస్తున్నాము.

అడ్మినిస్ట్రేషన్‌లో డైకోటావుంది. వైస్ ఛాన్సలర్‌కి కొన్ని అధికారాలున్నవి. ప్రెసిడెంటుకు కొన్ని అధికారాలున్నవి. రిజిష్ట్రార్ వున్నాడు. కంట్రోలర్ వున్నారు, డబ్బులేదు పనిలేదు. వున్నవి 2 కాలేజీలు, వెంటనే హోమ సైన్సు కాలేజీని ఇస్తున్నారనుకొంటాను, ఇప్పుడున్న అగ్రికల్చర్ కాలేజీని ఇస్తున్నారు, Animal Husbandry College ని ఇస్తున్నారు. మనకు క్రొత్తగా వచ్చేది ఏమీలేదు. అగ్రికల్చరు యూనివర్శిటీ అని 2 కోట్ల 50 లక్షల ఖర్చుతో ఏర్పాటుచేసిన ఒక పెద్ద బోర్డుమాత్రము రాజేంద్రనగర్ పోతే చూడడానికి కన్పిస్తుంది తప్ప ఇంకేమీలేదు. ఈ సమయములో డబ్బులేదని చెబుతున్నారు. ప్రజలపైన అధిక పన్నులు భారాన్ని మోపాము సెంట్రల్ గవర్నమెంటు ఎంతడబ్బు ఇస్తుందో చెప్పలేదు. మనము 90 లక్షల వరకు పెట్టాలని అన్నారు. అందువల్ల ఈ 2 కోట్ల చిల్లర ఖర్చులు చేసేబదులు కొన్నిరోజులు wait చేస్తే వచ్చే ప్రమాదము ఏమీలేదని మనవిచేస్తున్నాను. పాకేజి ప్రోగ్రామ్ పశ్చిమ గోదావరి జిల్లాలో అమలు జరుగుతోంది. అమెరికన్ సహాయమువుంటే దానిని indensify చేయండి. అట్లాగే బ్లాకులలో పాకేజీ ప్రోగ్రామ్ తీసుకొని వచ్చాము. ఆ ప్రోగ్రామ్‌ను వేరువేరు స్టెయిన్సుకు, వేరువేరు పంటలకు అభివృద్ధి చేయండి. ఇతర దేశాలకు పోయి చదువుకొని వచ్చినవారు అక్కడనే వుండడము కాకుండా field మీదకు పంపించేట్లు చేయాలి. మనము ఇక్కడ తయారుచేసేవారెవరూ ఉద్యోగాలకు వెళ్లకూడదని మంత్రిగా వుండేటప్పుడు శ్రీమాలిగారు ఏదయితే చెప్పారో ఆ ప్రకారం జరగాలి. పంజాబు రాష్ట్రముచూస్తే కొంత ఉత్సాహముగావుంది. వారు చిన్న industriesని అభివృద్ధిలోకి తీసుకొని వచ్చారు. అగ్రికల్చర్‌ను అభివృద్ధి చేసుకొన్నారు. అగ్రికల్చరల్ స్టూడెంట్సు ఎక్కువమంది ఉద్యోగాలకు పరుగెత్తేవారు అక్కడలేరు, ఆ ప్రభుత్వ విధానాలు ఎట్లావున్నవనేదివేరు సంగతి. వారికి కావలసిన సౌకర్యాలు కలుగజేస్తున్నారు. గ్రామాలకు పోయి అధికోత్పత్తి చేయడానికి సహాయము చేయడము ద్వారా economyని అభివృద్ధి చేయగలుగుతున్నారు. ఒక దానికొకటి Complemenry గా పనిచేస్తున్నారు. ఇది లూడియానా

వర్శిటీ చేసినది అనుకొంటున్నారో ఏమో క్షమించండి. దానివల్ల రాలేదు. నేను కనుక్కొని వచ్చాను. అంతకుముందున్న set up అదే Pattern of life వుంది. ఆ life కి కావలసినది impressive గా మన గవర్నమెంటు పెడితే మన ఈ రైతులు తెలివిగా ముందుకుపోతారు. ఆంధ్ర బాగావుందిఅని ప్రతి రైతు చెబుతావుంటారు. కాని అక్కడ వ్యవసాయము వెనుకకుపడిపోయే పరిస్థితి వచ్చింది. ఒక ప్రాంతముపైన ఇంకొక ప్రాంతానికి కోపమువస్తుంది. నీరులేని చోట నీరు ఇద్దాము ; నీరువున్నచోట నీటిని ఆపండి అనడముతో starvation వస్తోంది. ఈ విధానము పనికిరాదు. అందువల్ల ఈ యూనివర్శిటీని ప్రస్తుతము ఆపుచేసి ఆరకముగా అభివృద్ధిచేస్తే బాగావుంటుందని మనవిచేస్తున్నాను. విధి లేదంటే వారియిష్టమని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఆర్. సీతారామయ్య : అధ్యక్షా మన ప్రభుత్వము 1957 ం అంతకు ముందు నుంచికూడ Rural University ని ఆంధ్ర ప్రదేశ్‌లో స్థాపిస్తామని ప్రకటిస్తూ వచ్చినది. దీని వల్లచాల లాభముపొందుతామని గ్రామీణ ప్రజలు అనుకొంటూ వచ్చారు రూరల్ యూనివర్శిటీని స్థాపిస్తే గ్రామాలలో ఎన్నోచిన్న పరిశ్రమలు ఏర్పడుతాయని ఆశిస్తూ వచ్చారు. కాని హఠాత్తుగా రూరల్ యూనివర్శిటీ స్వభావాన్ని మార్చి అగ్రికల్చర్ యూనివర్శిటీ స్థాపన కోసము బిల్లును తెచ్చారు. ఆ ప్రకారముగా చూస్తె దీని scope చాల సంకుచితం చేయబడినది. గ్రామీణ ప్రజల అవసరాలు తీర్చేదానికి, వారిని అభివృద్ధి పరిచే దానికి ఇందులో scope లేదని అందరికి తెలుసు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలంటున్నారు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరము ఎంతైనావుంది. ఎవరూ తక్కువగా అంచనావేయరు. భూసంస్కరణను తీసుకొని రాకుండా ఇటువంటి చిన్న సంస్కరణలను ప్రవేశపెట్టడము వల్ల రావలసిన ఫలితమురాదని అనుకొంటున్నాను. Management Board ను ఏర్పాటు చేయడములో నామినేటెడ్ సభ్యులను ఎక్కువగా పెట్టారు. 19 మంది సభ్యులలోను 11 మంది Nomination పద్ధతి పైన వస్తున్నారు. ఇందులో కొందరు ప్రభుత్వ ఆఫీసర్లు వున్నారు.

Managing Board ని Elective principle పైన ఏర్పాటు చేయడము చాల అవసరం అప్పుడే దీనిపైన ప్రజలలో అభిమానము విశ్వాసం కలిగేదానికి అవకాశము వుంటుంది. ఎడ్యుకేషన్‌పైన అభిమానము కలిగిన ఆయనను, వ్యవసాయంపైన అభిమానం కల్గిన ఆయనను ఛాన్సలర్ నామినేట్ చేయవచ్చు. దీనిలో వున్న ఆఫీసర్స్ వ్యవసాయానికి సంబంధించిన విద్యయందు ఆరితేరిన వారు కాదా ? వీరు కాకుండా ఒక స్త్రీని, ఒక రైతును ఎన్నుకోవచ్చునని ఇందులో వుంది. ఇందులో ముగ్గురు ఆఫీసర్స్ వుంటారని వుంది. నామినేషన్ పద్ధతిని కొంతతగ్గించాలని సెలక్టు కమిటీలో మంత్రిగారికి తెలియ చేశాము. కాని వారు చాలకష్టపడ్డారు. ముగ్గురు ఆఫీసర్స్ బదులు ఇద్దరు ఆఫీసర్స్‌ని పెట్టాలని చెప్పాము. ఫైనాన్సు సెక్రటరీని, అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు సంబంధించిన ఒక ఆఫీసరును పెట్టుకొంటే చాలు. ముగ్గురు ఆఫీసర్లను నామినేట్ చేయవలసిన అవసరం లేదని గట్టిగా చెప్పాము. ఇద్దరికి తగ్గించడానికి వీలులేదని అన్నారు. ఇక టీచర్స్ నుంచి ఒకరిని నామినేట్ చేయవచ్చుననివుంది. అదికూడ ఛాన్సలర్‌గారే చేస్తారు. యూనివర్శిటీలో వున్న టీచర్స్ అంతా తమప్రతినిధిని ఎన్నుకొంటే బాగుంటుంది. Election principle వుంటుంది. టీచర్స్‌కు విశ్వాసము కల్గుతుంది. లేకపోతే ప్రభుత్వము చెప్పిన రీతిగా నడుచుకోకల్గిన టీచరునే పంపిస్తారు. టీచర్స్ యొక్క కష్టసుఖాలు ప్రతిబింబించే దానికి వీలువుండదు. అందువల్ల Elective Principle పైన ఒక టీచరును ఎన్నుకునే దానికి అవకాశము ఇవ్వాలని మనవిచేస్తున్నాను. నామినేట్‌చేసే అధికారము ఛాన్సలర్‌కి వుండకూడదని మనవి చేస్తున్నాను. ఛాంబర్ ఆఫ్ పంచాయత్ రాజ్ నుంచి ఒకరిని ఛాన్సలర్ నామినేట్ చేయ వచ్చునని చెప్పారు. ఈ పంచాయత్ ఛాంబర్‌లో అనేక మంది ప్రతినిధులున్నారు. వారంతాకలసి ఒక సభ్యుణ్ణి ఎన్నుకొని Board of Management కి పంపించవచ్చుకదా. దానిలో కష్టమేమి వుంది. ఖర్చుకూడ ఏమీలేదు. కాబట్టి వారి సమావేశాలు జరిగినపుడు ఒకరిని ఎన్నుకొని పంపించేదానికి అవకాశము వుంటుంది. తమప్రతినిధి బోర్డులోకి పోతున్నాడనే విశ్వాసము వారికి వుంటుంది. అందువల్ల ఆవిధముగా

Elective Principle ని ప్రవేశపెట్టాలని మనవి చేస్తున్నాను. కొన్ని statutes ని చేసేదానికి అధికారము క్లాజు 45 ప్రకారం ప్రభుత్వానికి ఇవ్వబడినది. ఇవి మొదటి స్టేట్యూట్ అంటున్నారు. వాటిని అసెంబ్లీ ముందుపెట్టడము చాల అవసరము అసెంబ్లీ సభ్యులు పరిశీలించేదానికి అవకాశము వుంటుందని మనవి చేస్తున్నాను. ఆ విధముగా అసెంబ్లీ సభ్యులకుకూడ, ప్రభుత్వం ఏవిధమైన statute చేస్తున్నదో తెలుస్తుంది. ప్రభుత్వం చేసిన మొదట statute ను అసెంబ్లీ ముందు పెట్టాలని కోరుతున్నాను. వైస్ చాన్సలర్‌ను, ఛాన్సలర్ నియమించ వచ్చునని ఉంది. In consultation of the Board అని ఉంది. అలా ఉండడం అంత సబబుగా లేదు. బోర్డునుంచి ముగ్గురు సభ్యుల పేనల్ suggest చేస్తే అందులో నుంచి ఒకర్ని వైస్ ఛాన్సలర్‌గా నియమిస్తే సరిగా ఉంటుందని మనవిచేస్తున్నాను. అలా చేసినట్లయితే బోర్డులో తగాదాలు వస్తాయనడంసబబుగా లేదు. మన నియోజక వర్గాలనుంచి మనం ఎన్నికై వచ్చాము. అక్కడ తగవులు ఉన్నాయా? 'ఎన్నికలు అయితే తగాదా ఉంటుంది'' అని అంటే ఎట్లా ? ఆ విధంగా ఎన్నికల విధానాన్ని త్రోసివేయడం మంచిది కాదు. ముగ్గురు సభ్యులు ఉన్న పేనల్ వేస్తే, ఛాన్సలర్ అందులో నుంచి ఒకర్ని వైస్ ఛాన్సలర్ గా appoint చేయవచ్చు.

విద్యార్థుల గురించి ఒక విషయంఉంది. యిప్పుడు ఉన్న కాలేజీలు ఈ యూనివర్శిటీకు affiliate చేస్తారు. అందుచేత పాత విద్యార్థులలో, failed అయినవారికి తిరిగి పరీక్షలలో కూర్చోడానికి, అధమపక్షం, 5 సార్లు అయినా, అవకాశం కల్పించాలని కోరుతూ, యింతటితో ముగిస్తున్నాను.

Shri Anthony Reddy (Anantapur) : At last the Andhra Pradesh Government has introduced a Bill which I am sure in due course will lead to the development of agricultural production. Even in 1959, I think the Government had introduced a Bill to this effect, but unfortunately it had lapsed.

Now after hearing our friend Mr. Vavilala Gopalakrishnayya, who I am sure began his speech with two prejudices, one that this Bill is intended to give certain jobs to certain people and secondly that this Bill is introduced in order that the Government may imitate some American system, I should say that for the first time in his life he gave his views about this particular Bill with cooling glasses and hence his reception was also cool. He has said that the Bill is intended to give certain jobs to certain people of their choice. This cannot be true. A Bill was introduced during the previous Assembly itself and later it had lapsed. Therefore, to attribute motives to the Minister or to the Government is not quite correct. Secondly, it is shown as if the Bill is introduced in order to imitate the American system. I do not think this is also correct. The Circumstances or things that exist in America are completely quite different from circumstances or things that exist in India. In America, most of the farms are very large. In India our acreage is just two or three acres or at the most five acres. How can we introduce that system here? It is not possible. Therefore, I am sure those who introduced the Bill or framed the Bill had no such idea. In the United States, the rains always come in time; but here in India our rains depend upon the vagaries of the monsoon. Therefore, we cannot imitiate the system of America because of differences in natural conditions. Thirdly there is a lot of variation in the soil also. American soil is

different and ours is completely different. Therefore, to imagine that in India we are going to introduce mechanised farming cannot hold good and may not be true. But however this does not prevent us from brining any Bill by which we can increase our production. Our Panditji and also according to the Planning Commission's views also highest priority is to be given to the agricultural Production. Our population is increasing, but unfortunately our agricultural production is not increasing commensurate with the increase in population. Therefore we must do something by which we can educate our conservative agriculturists to produce much more. We know that our Universities have failed to do this. If we compare the conditions existing in our Universities in Andhra Pradesh in general and some of the foreign Universities, we can see lot of difference. They have faculties specialising in different subjects. Take for instance Oxford, they have number of faculties, but they are specialising in Literature and Classics. Take for instance, Cambridge, they specialies in Mathematics and Sciences. They do not bother about other faculties. For instance, take Padua University, they specialise in Medicine. Take for instance Lausane University, they specialise in Mathematics. Similary, in America there are a number of Universities. Each University specialise in one particular faculty only. So that system is there. In our Universities, our Vice-Chancellors, our Syndicates, our Academic Councils, want to grab all the faculties and they want to have them in their

hold. Therefore, they are not able to do so much research in each faculty as they could have done, if they had concentrated in one of the subjects. Therefore, our Universities have not been able to do much for the development of agriculture and veterinary science. When our Universities have failed to it, it is incumbent on the part of the Government to see that because we have given highest priority for agricultural production and because our leaders are always saying that our production is less, we should see that much more is produced. Therefore, it is the bounden duty of the Government to see that ways and means are found for increasing our agicultural production and I think the Agriculture University Bill will to a great extent solve the problem. Our defects are with our agriculturists who are conservative. They do not like to learn from others, To teach our agriculturists, our extension officers of agriculture are not able to cope with the work. That means the education we get in our Universities and Agricultural Colleges are not upto the mark. They are purely theoritical. Enough of practical work is not taught to them. Therefore, when they are not able to do anything for increasing agricultural production. To reorient our agricultural education and help our agriculturists produce more and more, we require a new type of agricultural education and which we can get only through an Agriculture University because our Universities have failed to give us better education in agriculture. Therefore, the need to have an Agriculture University, no one will deny.

The other complaint is that the Bill is not upto the mark. Some of our friends were remarking that if the Bill had been called some sort of Rural University Bill, it would have been better. If we use the word Rural University the scope of the University will be greatly extended. I do not think at this stage in the initial stages a University like this, would be able to cope with all the aspects of rural development. There is one other trouble also. Now the rurlal development is being done by Panchayat Raj Department. If the University and the Panchayat Raj department take up the same work, there is likelyhood of clash. We people who are working in the Panchayat Raj department are very selfish. We want to see that everything is done by ourselves. We do not want any external influence or even control by the Coverment or by any other body. Even in the Panchayat Bill we have been criticising the Government that they are bringing a lot of control on the Panchayat Elected Officers Therefore, I think it is not proper time to make the Agriculture University very comprehensive and bring under its purview all rural development work. It is better for the present to concentrate purely on agricultue. Every one of us knows that our country is an agricultural country and eighty percent of the people depend on agriculture. Now what are our Universities to do? How are we going to see that the ryot is educated to produce more and how are we going to see that during the off-season he occupies himself with some sort

of productive work by which he can increase production. For this the University can do research and do a lot of good. For instance, in some of the advanced countries like Denmark, Belgium, Holland, Switzerland, people are taking to mixed farming because available land is not enough for making a living. That is to say, the agriculturist cultivates his land for producing vegetables, fruits and so on, But how long with this? He will have some poultry, some piggery, and where water facilities are there, he will have pisciculture and where mulberry is available, he will have silviculture and dairy farming and so on. So, what we require is a mixed farming in India and for which I am sure the present Universities will not be of any use. If we have got a seperate University for Agriculture, they can do some research and do some tangible work to help the poor ryot in the villages to take any one of these things like poultry, piggery, bee-hiving and so on. Therefore, I am sure, the new Agriculture University that will come into effect will in due course give very great help to the poor ryot.

Now there is a dissent note. In it is said that it is not proper for a University to have one faculty. I would ask them, "why not have one," if it is really useful to the people of the country and the State. There is no bar. What is the use of looking back for the centuries and saying that Universities are having number of faculties

and that we alone are having only one faculty. As a matter of fact, even if the argument holds good, that cannot be applied to the present Argiculture University. Here there are three faculties, namely, Agriculture, Animal Husbandry and Home Science. To start with we have got three faculties. Besides, as the University improves, each main faculty can have many subsidiary faculties. Take for instance the Andhra University. You have got a faculty for physics and there you have geo-physics and astro physics and so on. There are so many different subjecuts and therefore you have got to concentrate and splitting of the different faculties will help in better research and better study. Thus, I am sure the Agriculture University will be of very great help to us.

There is Clause 19 with reference to the Constituion of the Board. It has been greatly criticised by some of our friends. According to the Clause, there are 14 Members, of which 8 are elected and only six are nominated. Sub-section (f) says: One person interested in agricultural education and development, to be nominated by the Chancellor. Can a man who is an expert in agriculture or greatly interested in agriculture will stoop to go and stand for election? A man with self-respect will be the last person to contest for elections. Take for instance, a man like Dr. D.S. Reddi or Dr. Govindarajulu Naidu. Do you think that

they will contest for elections just for a Graduates' Constituency or a Teachers' Constituency. I do not think... Therefore...

(Interruption.)

శ్రీ పిల్లల మర్రి వెంకటేశ్వర్లు :- అధ్యక్షా ! యిప్పుడు వారు మాట్లాడేది Self-respect వుండేవారు Teachers Constituency కి గాని ఎలక్షన్సుకుగాను నిలబడరు. అనీ అర్థం అవుతున్నది. If that is so, it may apply to most of us.

Mr. Deputy Speaker :- He does not mean that.

Shri Anthony Reddy :- He is not able to follow me correctly. An expert who has got some self-respect will be the last person to contest elections. He won't mind working when he is asked to do so. Therefore, a man of that type rarely contests elections.

Shri Vavilala Gopalakrishnayya :- Self-respect వుండదు అనడం ఏ contest లో అయినా సరే He is casting aspersions on the elections itself.

Mr. Deputy Speaker :-I don't think he means that. You cannot take it so seriously.

Shri Vavilala Gopalakrishnayya :- It is clear. The context is clear.

Mr. Deputy Speaker :- The context is clear and the thinking is also clear. He does not mean that.

Shri Vavilala Gopalakrishnayya :-You may please refe to the tape record.

Shri Anthoni Reddy .- My point is this. Experts do not like to contest elections. If he thinks that the word "self-respect" is not to be used and if he has misunderstood, I have no objection to witndraw it. I never meant it. For instance, a great doctor won't like to contest elections. It is not proper for him to contest clec. tions. He feels that it is below his self-respect. I think he has completely misunderstood me. Experts won't like to contest We must invite them. Take for instance our Constitution. Our Constitution itself makes provision for it. For instance, Dr. Radhakrishnan has not contested. Do you think that he will ever contest the election? I do not think he would have ever done it. So, in every constitution of a State or of a University, there is provision for nomination.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వరు:-- రాధాకృష్ణగారు ఎలక్షన్లులో కాంటెష్టు చేస్తారో లేదో తెలియదుగాని, పండిత నెహ్రూగారుని మనం అంతా రెస్పెక్టు చేస్తున్నటువంటివారుకూడా ఎలక్షన్సులో కంటెష్టు చేస్తున్నారు. వారి ఉద్దేశం ఎలక్షను డిక్రై చేయడానికి కాదు అనుకొండి-అయినప్పటికి అది ఎట్లా వస్తున్నదంటే
That may not be correct.

Shri K. Appa Rao :- Mr. Reddy also has been elected from a constituency. He has not cast any aspersion.

Shri Anthoni Reddy: Our friends are trying to find some

loopholes or trying to imagine certain things in my speech My speech is quite clear. My point is......

Mr. Deputy Speaker :It is not that they are finding out some loopholes. They wanted some clarifications.

Shri Anthoni Reddy :- What I am trying to make clear is this : There are some people who would not like to contest elections. That is my point.

Again there are two persons to be nominated by the Chancellor from among the teachers. The same principle can be applied. There are two or three clauses under which nomination is provided. Nomination must be provided for. Our friends complain that there are too many nominations. It is a question of increasing the number or decreasing it. But the principle is good and everybody will agree that there should be provision at least in University Bodies for nominating certain people whose services are required for the good of the Universities.

Lastly, Sir, even for the election of the Chairman of the Board, they have provided for election of non-officials and not for officials. The election principle is to a great extent provided in the Act. To say that there is not much of the election principle and that the Government is trying to impose certain persons on the University Board is not quite correct. That is what I wanted to drive. I just wanted to clarify certain things which have

been largely criticised by our friends. I am sure to a great extent I have clarified I do not think that the Government has just brought in this Bill te provide jobs for certain people. The Bill was introduced, when probably Mr. Balrami Reddy, never dreamt of be coming a Member of the Assembly and later on Minister for Agriculture. Therefore to attribute is not correct. Secondly the Bill is intended with good intentions. The Government does not want to copy the American system. There is nothing wrong in taking good principles from others. We have taken the good points from American system. We have taken the good points from Britishers whom we have driven out of our country. We are taking the good points that are there in Russia. It is a wise policy to take good points from others. I am sure when the Agriculture University comes into effect will be of great use to the ryots and to the State.

I do not say that the present Bill is very comprehensive or it is an excellent one. It is a workable constitution and I am sure if we work it for a few years, we are likely to find some defects by way of bringing in amendments to the Act. We should make the Bill as useful to the State and the country as possible.

శ్రీ కె. అప్పారావు:--అధ్యక్ష మహాశయా, ఈ బిల్లు ప్రధానంగా రైతాంగానికి ఉపయోగించే నిమిత్తం ఉద్దేశింపబడినది. గ్రామీణ విశ్వవిద్యాలయం పెట్టుకోవాలని

మనం అనుకున్నాము. ఆ పేరు లేకుండా ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయంగా దీనిని రూపొందించడం జరిగినదనే విమర్శ ఒకటి వచ్చింది. ఇది గ్రామీణ ప్రజల నిమిత్తమేనని మంత్రిగారు చెప్పారు. ముఖ్యంగా రైతు అంటేదేశానికి వెన్నెముక. ఇప్పుడు ఆంథోని రెడ్డిగారు చెప్పినట్లు గ్రామీణ సమస్యలుఎన్నో ఉన్నాయి. అనేక రంగాలకు సంబంధించి అనేక వ్యవహారాలున్నాయి. వాటిన్నటిని తీసికొని వచ్చి పెట్టేటప్పటికి ఇది ఒక పెద్ద సంస్థ అయిపోయింది. అనేక faculties పెట్ట వలసి ఉంటుంది అనుకొంటున్నాను. ఏ రైతు అయితే అనేక కష్టాలకు, నష్టాలకు గురి అవుతున్నాడో, ఏ వ్యవసాయం ఎంతో లోపభూయిష్టముగా ఉన్నదని అనుకుంటున్నామో, ఏ వ్యవసాయంలోని ఎన్నోరంగాలలో మనం మార్పులు తీసుకొని రావాలని అనుకుంటున్నాకూడా అభివృద్ధి కుంటుపడుతున్నదని అనుకుంటున్నామో Japan మొదలైనటువంటి దేశాలతో మనం పోల్చిచూచుకున్నట్లయితే, ఇంకా ఇతర పాశ్చాత్యదేశములతో మనము పోల్చుకున్నట్లయితే ఆయా దేశాలలో ఉన్నటువంటి వ్యవసాయ పద్ధతులు కానివ్వండి, ఇన్నిరకాలుగా మనము ప్రయత్నంచేస్తున్నప్పటికి కూడా ఈనాడు ఉన్నటువంటి మన వ్యవసాయ పద్ధతులతో పోల్చిచూచుకున్నట్లయితే 10 రెట్లు, 15 రెట్లు మిన్నగా అక్కడ పండించగలుతున్నారనేటటువంటి ప్రధాన విషయాన్ని మనం చూచుకొన్నట్లయితే మనకు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎంత అవసరమో బోధపడుతుంది. మన ఆంధ్ర ప్రదేశ్‌లో వ్యవసాయం ప్రధానమైన వృత్తిగాగల మన ప్రాంతంలో ఒక వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని పెట్టుకొనేటటువంటి అవసరం ఒక రకంగా గుర్తించాము అన్నప్పటికికూడా, దాని ప్రాధాన్యతను గుర్తించి, ప్రాధాన్యతనుబట్టి దానిని ఈ విధముగా పెట్టుకున్నామనే విషయం ఆ background తో మనం చూచుకొన్నట్లయితే దీనిని తర్కించవలసినటువంటి పని లేదు అని నేను మనవిచేస్తున్నాను. అయితే క్లాజులలోకి వెళ్ళబోయేముందు 2, 3 విషయాలు చెబుతున్నాను. అందులో నాకన్నముందు ఆంథోనీ రెడ్డిగారు మాట్లాడి ఉండడంవల్ల వారుకొన్ని clarify చేసి ఉన్నారు. చర్విత చర్వణం అవుతుంది కనుక కొన్ని విషయాలలోకి నేను వెళ్ళను. అయినప్పటికికూడా ముఖ్యమైనటువంటి

విషయం కాబట్టి repetition అయిన కూడా అవి చెప్పకతప్పదు. ఇప్పుడు కొంతమంది మిత్రులు, అందులో ముఖ్యంగా వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పేది ఏదోఒక motiveతో ఇది ప్రారంభింప బడినది. ఏదో మంత్రిగారికి కానివ్వండి, ప్రభుత్వంకి కానివ్వండి కొందరిని దృష్టిలో పెట్టుకుని ఒక పెద్దబిల్లు, ఒక వ్యవసాయానికి సంబంధించినటువంటి బిల్లు తీసుకొచ్చి పెడుతున్నారనే విషయం సమంజసముగా లేదు. పైగా ఇప్పుడు ఒక మిత్రుడు చెప్పినట్లుగా ఇది కమ్యూనిష్టు సోదరులు వ్రాసినటువంటి dissenting noteను బట్టి నాకు అనిపిస్తున్నది. Rural Universityని మనం ఇదివరలో స్థాపించదలచుకున్నాము. అయినప్పటికికూడా గత శాసనసభలో కూడా వ్యవసాయబిల్లు ప్రవేశపెట్టినను Select Committee Report శాసనసభకు అందించిన తరువాతనే ఆ బిల్లు lapse అయినదనేటటువంటి విషయాలు వారే చెబుతున్నారు. గత-శాసనసభకు సంబంధించిన గతములో ఉన్నటువంటి మంత్రిలు కొందరిని దృష్టిలో పెట్టుకొని చేసుకొన్నారనేది ఏవిధముగా సమంజసముకాదో అదేవిధముగా, అందులో ముఖ్యముగా ఈనాడు గతంలో పెట్టబడినటువంటి బిల్లు ఈనాడు మనము శాసనముగా రూపొందించుకోవాలనే పట్టుదల ఈనాడు మన మంత్రిగారు చూపుతున్నపుడు Compliment చేయవలసినది పోయి. lapse అయిపోయినటువంటిది ఈనాడు పట్టుదలతో ఆచరణలోనికి తీసుకొచ్చి దీనిని ఏమైనాసరే ఈ గ్రామీణ ప్రజానీకానికి అందులో ముఖ్యంగా రైతాంగానికి సహాయంచేయాలనే ప్రధాన ఉద్దేశంతో, రైతు పక్షపాతిగా ఆయన తీసుకొచ్చిన బిల్లు కుగాను ఆయనను మనంCompliment చేయవలసినదిపోయి ఈమాదిరిగా అనడం చాల అన్యాయమైన విషయమని నేను మనవిచేస్తున్నాను. కొంతమంది ఉద్యోగస్తులతో కూడుకొన్నదికాదిది. అనేకమంది అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు. teachers, professors teams of faculties, ఇంకా అనేక researches కు సంబంధించి నటువంటి ఇంకా ఇతరత్రా కమిటీలకు సంబంధించి కానివ్వండి, ఇంకా రైతు సంఘాలకు సంబంధించినటువంటి వాళ్లు ఇందులో ఉంటారు. అనేకమందితో కూడుకున్నటువంటి అనేక

faculties ఉన్నాయి. Board of Management ఉన్నది. Academ Council ఉన్నది. అలాగే Boards of Faculties ఉన్నాయి. ఇంకా అనే విషయాలున్నాయి. ఈ అన్నిటిలో వారితాలూకు మనుష్యులను, వారిసిబ్బంది అడుగునుంచి పైవరకుకూడా పెట్టదలచుకున్నారా? లేదు. Vice-Chancello కానివ్వండి లేదా మరొకరు కానివ్వండి, ఈ వ్యవసాయ డిపార్టుమెంటులో అనుభవ కలిగినటువంటివారు, కాకలు తీరినటువంటివారు పరిపాలనా అనుభవం, విద్యాబో ధానుభవం, administration లో అనుభవం కలిగినటువంటి పెద్దలను తీసుకో డంలో తప్పు ఉన్నదా? కాబట్టి అటువంటి విషయాలలో మనం విమర్శించే దానికన్న దీనిలో ప్రధానమైనటువంటి విషయాలు ఏవి, వీటి functions ఏవి, objects ఏవి ఇందులో ఏవైనా లోపాలున్నాయో లేదాపాలక వర్గంలో వారికి ఏవైనా సలహాల ఇచ్చి లోపాలను సరిదిద్దడానికి యత్నిస్తే బాగుంటుందికాని general గా ఒక విష యాన్ని మనసులో పెట్టుకొని ఒక పెద్ద విశ్వవిద్యాలయాన్ని పెట్టుకొనేటటువంటి ఈ బిల్లును విమర్శించడం అంత సమంజసముగా లేదని మనవిచేస్తున్నాను. క్లాజులలో ఇశితేనాకు ఒక సందర్భం కొంచం వ్యత్యాసముగా కన్పిస్తున్నది. క్లాజు (vii) లో if in the opinion of the Chancellor the Vice Chancellor wilfully omits or refuses to carry out the provisions of this Act or abuses the powers vested in him and if it appears to the Chancellor that the continuance of the Vice Chancellor in office is detrimental to the interests of the University, the Chancellor may by order remove the Vice Chancellor." Vice-Chancellor ను ఎన్నుకునే టటువంటి సభ్యులలో ఆక్షేపణలేదు. అయితే remove చేసేటప్పుడు Board of Management తోకూడ సంప్రదించి remove చేస్తే బాగుంటుందేమోనని ఒక సలహా మంత్రి గారికి తెలియ జేస్తున్నాను. అలాగే Board of Management లో nominated సభ్యులు ఎక్కువగా ఉన్నారనేటటువంటి విషయం ఒకటి విన్పిస్తున్నది. Agricultur is to appointed by the Chancellor ఇద్దరు ఉన్నారు.

Teachers nominated by Chancellor ఇద్దరున్నారు. Elected by registered graduates అనేది మనం ఒకటే పెట్టుకున్నాము. ఈ Agriculturrists తోబాటు brainees తోబాటు graduates తరపున కానివ్వండి లేదా trinees తరపున కానివ్వండి, విశ్వవిద్యాలయాల నుంచి బయటకు వచ్చినటువంటి వారు కానివ్వండి వీని ప్రతినిధులుకూడా అదేమాదిరిగా ఇద్దరు ఉంటే బాగుంటుందనే విషయాన్ని ఒక సలహాగా నేను వారికి ఇస్తున్నాను. పోతే వాటి యొక్క సభ్యుల విషయంలో చాలా ఉన్నాయి. మనం ఆచరణలో చూడాలి. Powers and functions of the University మనం చాల పెట్టు కున్నాము. To make provision for the education mainly for the rural people అని చెబుతూ agriculture లో కానివ్వండి. research లో కానివ్వండి field and extention programmes అనే కాకుండా agricultural production కు సంబంధించికూడా ఒక సవరణ Select Committee వారు పెట్టి ఉన్నారు. అది చాలా సంతోషించవలసిన విషయం. ఈనాడు production పెంచవలసినదనేది Select Committee వారు గుర్తించి అదికూడా ఇందులో చేర్చినందుకు సంతోషముగా ఉన్నది. మనం ఎన్ని రకాలుగా అభివృద్ధి సాధించాలని అనుకున్నా కూడా అభివృద్ధి కుంటుపడుతూనే ఉన్నది. అధునాతనపరికరాలు ఎన్నో మనం తీసుకొచ్చి పెట్టుకొన్నాం. ఎరువులు అధికంగా వాడాం. మేలు రకమైన విత్తనాలు తయారు చేయుటలో ఇప్పుడున్న research సరిపోవడం లేదు. అలాగే తెగుళ్ల నివారణలోకూడ ఇప్పుడున్న research సరిపోవడం లేదు.

ఈ నాలుగు రకాలే గాక ఇంకా అనేకము ఉన్నాయి. ఇవన్నీకూడా క్షుణ్ణము పరిశీలించి చేయవలసిన అవసరం ఉన్నది. ఎదో కొన్ని విద్యా సంస్థలు తీసుకున్నంత మాత్రాన సరిపోదు. అనేటటువంటి విషయం మన మిత్రులు చెప్పుతున్నారు. ఆ విద్యా సంస్థలు తీసుకోవడంతో పాటు reaserch కు extension కు అధికమైన ప్రాధాన్యత ఇవ్వాలి. దీనిని అమలుపెట్టేటప్పుడు,

అటువంటి ఏర్పాట్లు ఎక్కువగా చేయాలని మనవి చేస్తున్నాను. అతివృష్టి, అనావృష్టి వల్ల రైతులు అనేక కష్టాలకు గురి అవుతున్నారు. దానికి Crop insurance పెట్టాలని ముఖ్యమంత్రి గారు ఎప్పటినుంచో అంటున్నారు. అందుచేత ఈ insurance విభాగం కూడా దీనికి జోడించి, రైతులకు ఎక్కువ ఉపయోగ కరంగా ఉండే పద్ధతులలో ఈ విశ్వవిద్యాలయాన్ని రూపొందించుకొంటే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, నిన్న మనమిత్రులు, ఏదో కాంగ్రెసు మిత్రులు ఎక్కువగా మాట్లాడడంలేదట అన్నారు. ఇది ఒక కొత్త వ్యవహారం. రైతు లోకానికి సంబంధించినటువంటి వ్యవహారం. ఒక నూతన పంథలో ఒక కొత్త వ్యవహారాన్ని మనము అమలు జరుపు కొన్నప్పుడు, ఆచరణలో ఏమైన ఇబ్బందులే వస్తే అప్పుడు మనము కొన్ని నిర్మాణాత్మకమైన సూచనలు, కొంత అనుభవము పొందిన తరువాత, చేయడానికి వీలు కలుగుతుంది. అందుచేత ఎక్కువ లోతుకు ఈ బిల్లు విషయంలో పోవలసిన అవసరం లేదని నేను మనవి చేస్తున్నాను. అటువంటి కష్టనష్టాలు, చిక్కులు ఉత్పన్నం అయినప్పుడు, వాటిని ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకురావచ్చును. ప్రభుత్వము, ముఖ్యంగా రైతు విషయంలో అపరిమిత మైన ఆసక్తి, శ్రద్ధ చూపుతున్న బలరామరెడ్డిగారు ఎప్పుడుకూడా ఆ లోట్లు అట్లే ఉంచరని, కనుక ఈనాడు మనము ఏవోకష్టాలు, చిక్కులు వస్తాయని, రాబోతాయని, దానిని శల్య పరీక్షచేసి, కొన్ని లోపాలు ఉన్నాయని, కొన్ని చిక్కులు కష్టాలు రాబోతాయని కేవలంఊహించుకొని చెప్పేదానికంటె, అది ఆచరణలోకి వచ్చిన తరువాత, కష్టాలు ఏవైన నిజంగా ఉన్నట్లయితే, వాటిని ఎప్పటి కప్పుడు మనం చెప్పుకోవచ్చునని మనవి చేస్తున్నాను. శాసనసభల ద్వారా గాని, ఇతరత్రా గాని, అందులోకొన్ని faculties ఉన్నాయి. వాటన్నింటి ద్వారా మనము చెప్పుకో దానికి మనకుఅవకాశంఉన్నది. అటువంటప్పుడు, అవి ఎప్పటి కప్పుడు మంత్రిగారి దృష్టికి తెచ్చి ఆయామార్పులు తీసుకురావచ్చును. ఇంకా Rules చాలా చేసుకో వలసియుంటుంది. అందులోకూడా కొన్ని కొన్ని మార్పులు మనము చెప్పి

వాడుకోవచ్చు. అందుచేత ఈనాడు ఒక పెద్ద సంస్కరణ దేశానికి అవసరము అను కొనేది ఉన్నది. అందులో ప్రధానంగా వ్యవసాయ సంస్కరణ చేసుకొనేదానిలో ఒక కొత్త పోకడను మనము appreciate చేస్తూ దానిని comment చేస్తూ మాట్లాడితే బాగుంటుంది. ఉత్తరోత్తా్రి, కొంత అనుభవం గడించిన తరువాత కొత్తవాటిని ఎక్కువ ఉత్సాహంతో కావలసిన మార్పులు వారు చేస్తారని ఆశిస్తూ ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు తమకు కృతజ్ఞత తెలుపు కొంటూ సెలవు తీసు కొంటున్నాను.

శ్రీ కె. వెంకటకృష్ణా రెడ్డి:— అధ్యక్షా మన వ్యవసాయశాఖ మంత్రిగారు ఈ Agriculture University Bill ను ప్రవేశపెట్టినందుకు వారిని నేను అభినందిస్తు న్నాను. ఇప్పటికే ఈ బిల్లును ప్రవేశపెట్టడం ఆలస్యమైనది. అందువలన, ఇది శాసనంగా చేసి వెంటనే ఆ కార్యక్రమాలకు పూనుకోవలెనని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తు న్నాను. ఈ శాసనంలో వ్యవసాయ పట్టభద్రులను తయారుచేసే పద్ధతి కనిపిస్తున్నది. కాని, అంతకంటె తక్కువ అర్హతగలవారికి కూడ ఒక course ను start చేసే ప్రయత్నం చేయవలెనని కోరుతున్నాను. II Form లేక School Final pass అయిన అభ్యర్థులకు ఒక విధమైన diploma courses ను ఈ విశ్వవిద్యాల యంలో ఏర్పాటుచేయడం చాలా అవసరమైనదని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్ ఆర్థికాభివృద్ధి ముఖ్యంగా వ్యవసాయము మీద ఆధార పడియున్నది. అందుచేత వ్యవసాయము పశుపోషణ, అటవీ సంపద మొదలైన అంశముతో higher research ఈ విశ్వవిద్యాలయంలో జరిగే టట్లు చూసి, దాని ఫలితాలవలన ఆ యారంగంలో గొప్ప అభివృద్ధిని వచ్చేటట్లు ప్రభుత్వము చూడాలని కోరుతున్నాను. ఇప్పుడు రాష్ట్రములో అన్ని కళాశాలలు, పశువైద్య కళాశాలలు, Research Centres, దీని ఆదీనంలోకి తేవడమేకాక ఒక Forest కళాశాలను కూడా త్వరలో ప్రారంభించాలని కోరుతున్నాము. ఈ సందర్భంలో మన Agriculture Minister గారు నానియోజకవర్గములో తంగె డంచ lorgoos land తో seed farms ఏర్పాటుచేసినారు. అవి మన

రాయలసీమకేకాకుండ, రాష్ట్రమంతటికి, దేశమంతటికి ఉపయోగపడుతాయని వారు మన అసెంబ్లీలో చెప్పారు. కనుక అక్కడ ఒక Research Station, Agricultural College కూడా స్థాపించినట్లయితే ఎంతో లాభదాయకంగా ఉంటుంది అభివృద్ధికరంగా ఉంటుంది. కనుక ఈ university క్రింద అక్కడ ఒక కళాశాల ఒక Research Station ను ఏర్పాటుచేయగలుగుతారని ప్రార్థిస్తున్నాను. విశ్వవిద్యాలయానికి చెందిన వివిధ శాఖలలో పత్యక్ష అనుభవముగల రైతులకు స్థానాలు కల్పించాలని, స్త్రీలకు విజ్ఞానంతోపాటు పత్యక్షానుభవాన్ని మేళవించి పరిశోధనలు సాగించే ప్రయత్నాలు ప్రభుత్వము చేయవలెనని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ పి. వీరభద్రరావు (రాజమండ్రి) :-అధ్యక్షా ! మన భారత దేశము వ్యవసాయ దేశము, అందులో ఆంధ్రరాష్ట్రము వ్యవసాయం మీద ఎక్కువగా ఆధారపడినటువంటి రాష్ట్రము అయినప్పటికి వ్యవసాయదారులు అధునిక పద్ధతులలో వ్యవసాయము జరుపుకోలేకుండ ఉన్నారు. అందుచేతనే ఈ Agricultural University అనేదానిని ఏర్పాటు చేయటానికి గాను ఒక బిల్లును తయారు చేయడంకూడ జరిగింది, వ్యవసాయాన్ని అభివృద్ధిచేసి, వ్యవసాయదారులకు తగినటువంటి సలహాలు ఇవ్వడం అనేటటువంటిదే దీనియొక్క ముఖ్యోద్దేశము, అందులో Youth Clubs అనేటటువంటివి కూడా ఏర్పాటుచేసి వారికి ఈ వ్యవసాయంలో training ఇవ్వడం, ఇటువంటి విషయాలను గురించి ఈ University ఏర్పాటు చేయడానికి ప్రభుత్వము తలపెట్టింది. ఈ బిల్లు Joint Select Commitee లో కూడా కొన్ని మార్పులతోటి ఏకగ్రీవంగా ఆమోదించబడింది. అందులో ప్రతి విషయం కూడా చర్చించి అక్కడ ఎటువంటి voting రాకుండ unanimous గా Joint Select Committee లో ఈ బిల్లు యొక్క విషయాలు pass చేయడం జరిగింది. తరువాత ఒక note of dissent కూడ తయారు చేసి పంపించారు. అందులో, ముఖ్యంగా గ్రామీణ విశ్వ విద్యాలయం బాగుంటుందని ఈ Agricultural University అనేటటువంటిది అంత ఉపయోగకరంగా ఉండదనేటటువంటిది అందులో స్ఫురిస్తుంది. నిజంగా గ్రామీణ విశ్వ విద్యాలయాన్ని

స్థాపించినట్లయితే, అనేక విషయాలు, అనేక సమస్యలు వస్తూఉంటాయి. ఇప్పుడు ఈ ధనాభావంచేత అన్నింటికి అభివృద్ధి సాధించలేనటువంటి సమస్య ఏర్పడుతుంది. ఇప్పుడు గ్రామీణ విశ్వ విద్యాలయం అంటే, ఈ agriculture మాత్రమే కాకుండ, గ్రామంలో ఉండేటటువంటి ప్రతి విషయాన్ని కూడ తీసుకోవలసి వస్తుంది. అందుచేత ఆ విషయాలన్నింటిని మనము చేయలేక పోవడంచేత అందులో మన భారత దేశానికి ముఖ్యమైనటువంటి యీ agriculture ను ఒకదానినే తీసుకొని మనము దానిని అభివృద్ధిలోకి తీసుకువస్తే మంచిదనేటటువంటి ఉద్దేశంతోటి, ఈ Agricultural University Bill ను తీసుకరావడం జరిగింది. ఇంతేకాకుండా అందులో ప్రతి వారికి కూడ అవకాశం కలిగేటట్లు మన అసెంబ్లీలో నలుగురు సభ్యులకు, కౌన్సిల్‌లో ఇద్దరు సభ్యులకు, కూడ అవకాశం కలిగేటట్లు, తరువాత majority party కి, minority party కి కూడ అందులో పాల్గొనే అవకాశం ఉన్నది. ఇదేగాకుండ Academic Council లో 10 మందిని co-opt చేసుకొనుటకు అవకాశం ఉన్నది. మిత్రులు చెబుతూ దానికి ఎలక్షన్ జరిపించి చేయడం మంచిదని చెప్పారు. ఇక్కడ ముఖ్యమయిన విషయం ఎలక్షన్ కాదు. వ్యవసాయ రంగమును, అన్ని fileds లోను అనుభవం కలిగిన వ్యక్తులను రిప్రెజెంటేట్ కోసం 10 మందిని తీసుకుంటే మంచిదనే ఉద్దేశంతో co-opt చేసుకొనుటకు ఇందులో ఏర్పాటు చేశారు. అగ్రికల్చర్‌లో ఒక Expert ను తీసుకునే ఏర్పాటు చేశారు. ఈ విధంగా చేసినట్లయితే అన్ని విధాల వ్యవసాయాన్ని అభివృద్ధిలోకి తీసుకరావచ్చునని ఉద్దేశం. ముఖ్యంగా ఇక్కడ రాజేంద్రనగర్ కాలేజీ లో ఇదివరకు సీట్లు అన్ని తెలంగాణా వారికి ఉండేవి. ఇప్పుడు 1/3 ఆంధ్ర ప్రాంతానికి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యూనివర్శిటీకి Statutes తయారు చేసినప్పుడు వాటినీ ఈ అసెంబ్లీ ముందు ఉంచాలనేది ఈ బిల్లులో ఉన్నది. అంతేకాని ఏదోచేసి అమల్ ఆఫీసర్ల చేతుల్లో ఉంచాలనికాదు. కొంత మంది ఈ యూనివర్శిటీకి పెట్టే డబ్బు వృథాగా ఖర్చు అయిపోవడం జరుగుతుందని చెప్పారు, కాని వృథాకాదు సవ్యంగా

ఖర్చు పెడతారని, వ్యవసాయభివృద్దికి దోహదమవుతుందని ఆశిస్తున్నాను. ఈ విధంగా బిల్లు రూపొందించుటలో మంత్రిగారు యెంతో శ్రద్ధ తీసుకొన్నందుకు వారికి అభినందనలు తెల్పుతున్నాను, ఈ యూనివర్శిటీ బిల్లువల్ల ఆంధ్ర ప్రదేశ్‌లో త్వరలో వ్యవసాయం ఆధునిక పద్దతులలో జరుగుతుందని ఆశిస్తూ ఆహారోత్పత్తిలో ఎంతో పెంపుదల జరుగుతుందని భావిస్తున్నాను. యీ అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞత తెలుపుతూ విరమిస్తున్నాను.

Sri T. Balakirshnaiah:–Mr. Deputy Speaker, Sir ; while supporting the Bill brought by the hon. Minister for Agriculture, I would like to say how far this Agricultural University distinguishes itself from the pattern of the existing universities. This has already been explained by some of my friends. But it is necessary that I should say about the distinguishing features of this Agricultural university. Under the existing pattern of University education under the universities, it is not possible for us to increase agricultural production. In our country, day by day, population is growing, but we are unable to meet the food requirements. Therefore, we find it necessary to increase our food production. For that it is necessary that we should have a separate agricultural university, mainly concentrating on the scientific and technological development of agriculture. We have to apply science and technology with the available resources for improving agriculture. The proposed Agricultural University sees the necessity for progressive research organisation, training of students in the latest sciences and to utilize the same for the cultivators and co-ordinate the research made in the

laboratories to that of the cultivators in the fields. Therefore, this will help to a very great extent to improve agriculture. Sir, in our country there are about 49 agricultural colleges and 17 veterinary colleges, and some of these are maintained by the States and some by the private individuals and therefore there is no co-ordination among them. And some of the important bodies like the University Education Commission, the two Joint Indo-American Teams, the Ford Foundation Teams and the Mudaliar Committee observed that it is necessary that all agriculural programmes should be reoriented if we want to increase agrcultural production in the country. In our State, we have got 3 agricultural colleges and 2 veterinary colleges and 1 Home Science College, and all these institutions are now under different universities. The universities have got their own traditional system of education, syllabus and training. That is not going to serve the purpose. A change is necessary and to bring about a change it is necessary that we should have a separate agricultural university dealing with agricultural training, agricultural research and extending the research to cultivators. Even in other countries, they have the agricultural university as a separate institution. For instance, in America for each State there is one agricultural university. In our own country, some States have separate agricultural universities.

Sri T. Nagi Reddi :- Excepting in America, where else are such universities in the world?

Sri T. Balakrishnaiah: I am referring to only America and not to other countries. In our country also, there are some agricultural universities, *viz.*, in the Punjab, Uttar Pradesh, Orissa and Rajastan. So, it is necessary that we should also have a university in our State. All the Members must feel happy to have a university and they must extend all their co-operation and support to establish this university and ours being mainly an agricultural State we must have an agricultural university and we must try to achieve the purpose of increased agricultural production in our State.

In this connection, I would like to make a mention about the existing system in foreign countries. There, some of the agricultural colleges and universities go to the fields and study agriculture along with cultivators, and try to help them, what is necessary for them i, e, what their difficulties are and what is the help they require to overcome the difficulties. Such kind of help is necessary even in our country to overcome some of the difficulties that have been confronting the agriculturists. This will help to a very great extent, because researches that have been carried out in the laboratories are not confined within the laboratories and they are carried to the agriculturists. The proposed University tries to bring out co-oradination between the experiment centres and the extension service. What is learnt in the university laboratories will be spread outside the laboratories for the benefit of the agriculturists. Therefore, I whole.

heartedly support this Bill and expect also the same kind of support from all the members of this House, to see that this Bill is passed and the university is established to fulfil our long-felt desire.

శ్రీ ఎన్. ప్రసాదరావు (ఖమ్మమ్): అధ్యక్షా, మన రాష్ట్రంలో ఎగ్రికల్చరల్ యూనివర్శిటీని పెట్టేదానికి యీ బిల్లు మన ముందు ఉంది. ఈ యూనివర్శిటీకి ఒకటిన్నర కోట్ల రు.లు ఖర్చవుతుందని నిన్న మంత్రిగారు చెప్పారు. ఇందులో ఒక కోటి రూపాయలదాకా కేంద్రప్రభుత్వమే ఇస్తుందనికూడా చెప్పారు. అయితే నేను ఒక విషయాన్ని - ఎగ్రికల్చరల్ యూనివర్శిటీపేరు విన్నప్పటినుండి - తెలుసుకొనటానికి ప్రయత్నంచేస్తున్నా, నాకుమాత్రం సమాధానం దొరకటంలేదు. ఈ కోటి రూపాయిలు, రెండు కోట్ల రూపాయిలు కేంద్రప్రభుత్వం ఇస్తానన్న దానినిబట్టే యీ ఎగ్రికల్చరల్ యూనివర్శిటీ పెట్టాలనే నిర్ణయానికివచ్చామా? లేకఇతర రాష్ట్రాలలోగాని, ఇతర దేశాలలోగాని యీ ఎగ్రికల్చర్ యూనివర్శిటీ పెట్టినందువల్ల వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మనం యీ నిర్ణయానికి వచ్చామా? అనేదానిని గురించి ఇంతవరకు ఎవరూకూడ స్పష్టంగా చెప్పలేదు. అమెరికాలో ఇటువంటివి ఉన్నవి అన్నారు. మన దేశంలోకూడ అమెరికావారి ప్రోత్సాహం, కేంద్రప్రభుత్వంవారి ప్రోత్సాహంవల్లనే నాలుగు యూనివర్శిటీలుదాకా పెట్టాలని చెప్పారు. తెలంగాణా సబ్‌కమిటీ చర్చల సందర్భములో "తెలంగాణాకు ఒక యూనివర్శిటీ కొత్తగా వస్తుంది, ఎగ్రికల్చరల్ యూనివర్శిటీ రాజేంద్రనగర్‌లో పెట్టబోతున్నారు, దానికోసం తెలంగాణాలో ఒకటి రెండు కోట్ల రూపాయలు అదనంగా వస్తుంటే, దానిని ఎందుకు మనం ఉపయోగించుకోకూడదు? అనే విధంగా మంత్రులే కొంతమంది అన్నారు. ఈ స్వల్పమైన కారణంతో, ఏదో కొంత డబ్బు మన రాష్ట్రంలో సద్వినియోగం చేసుకొనే కారణంతో యీ బిల్లు ఆలోచనలో ఉన్నదని అప్పుడు నేను అనుకొన్నాను. కాని ఇప్పుడు దానికి అనేక ఆశయాలు, లక్ష్యాలు ఉన్నట్లు యీ బిల్లులో వ్రాశారు. అదేవిధంగా మంత్రిగారుకూడ తమ ఉపన్యాసంలో చెప్పారు. ఏదైనా ఇది ఒక

కొత్త ఐడియ. మన రాష్ట్రంలో ఇంతవరకు అమలులోలేదు. ఇది ఏ రూపంలో మన రాష్ట్ర ఆర్థిక విధానానికీ, వ్యవసాయ విధానానికి ఉపయోగపడుతుందో నేను స్పష్టంగా చెప్పలేను. ఎందుకంటే, ఇతర రాష్ట్రాలలో, ఇతర దేశాలలో ఈ ఎగ్రికల్చరల్ యూనివర్సిటీ పెట్టినందువల్ల వచ్చిన అనుభవాలు గురించి మనముందు స్పష్టమైన రిపోర్టులేదు. ఈ విషయంలో ఇతర రాష్ట్రాలయొక్క అనుభవం మనకు తెలియకపోవటంవల్ల యీ బిల్లు తీసుకురావలసిన అవసరం గురించి మనం ఒక నిర్ధారణకు రాలేము. ఆ దృష్టితో, ఆ ఉద్దేశ్యంతో యీ బిల్లును మనం పరిశీలించడానికి పూనుకోవాలని నా అభిప్రాయము. ఇప్పుడు వ్యవసాయశాఖ అధ్వర్యమున వ్యవసాయనికి సంబంధించిన కొంత రిసర్చి, కొంత ఎక్స్టెన్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇప్పుడు వ్యవసాయ విద్యకు సంబంధించిన అనేకమైన సబ్జక్ట్సు మన విశ్వవిద్యాలయలలో ఉన్నవి. ఈ రెండు విభాగాలుకూడ యీ బిల్లుద్వారా ఎగ్రికల్చర్ యూనివర్సిటీ క్రిందకు రాబోతున్నవి. ఇప్పుడు విశ్వవిద్యాలయాలలో ఇస్తున్న వ్యవసాయ విద్యను, ఎగ్రికల్చరల్ శాఖద్వారా జరుగుతున్నటువంటి రిసర్చి, ఎక్స్టెన్షన్ కార్యక్రమాలు, వ్యవసాయన్ని అభివృద్ధి చేయడానికి తీసుకొంటున్నటువంటి ఇతర ప్రభుత్వ విధానాలు - వీటన్నిటిని మనం పరిశీలించినట్లయితే, మన రాష్టంలో యీ పది, పన్నెండు సంవత్సరాలుగా జరుగుతున్న వ్యవసాయ కార్యక్రమాలనుబట్టిచూస్తే - మన వ్యవసాయం విషయంలో ముందుకు పోలేదని, మన వ్యవసాయభివృద్ధి కుంటు పడిందని, మన వ్యవసాయశాఖ, వ్యవసాయ విద్య చాలావరకు విఫలమైందని మనకు తెలుసు. మనం రెండవ పంచవర్షిక ప్రోగ్రెస్ రిపోర్టును గాని, ఇతర రిపోర్టులనుగాని చూస్తే మొత్తం మన దేశంలో వ్యవసాయం అన్నది స్టాగ్నేషన్‌లో ఉన్నదనేది స్పష్టమవుతుంది. వ్యవసాయం పరిశ్రమలమాదిరి అభివృద్ధి చెందకపోయినా, ఇదికూడ ఏదోరకంగా కొంత అభివృద్ధిని పరిశ్రమలతోబాటు సాధించవలసి ఉంటుంది. రేట్ ఆఫ్ ప్రోగ్రెస్‌లో తేడా ఉండవచ్చునుగాని - వ్యవసాయంకూడ కొంత అభివృద్ధి సాధించవలసి ఉంటెను. మన జనాభా పెరుగుదలకు అనుగుణంగా, మన వ్యవసాయోత్పత్తి అభివృద్ధి చెందకపోవటం అనేది మన [illegible]

The Andhra Pradesh Agricultural University Bill, 1963 (as Reported by the Regional Committee).

సాయ కార్యక్రమాలపైన, మన వ్యవసాయ విద్యపైన పెద్ద రిఫ్లక్షన్ అని నా అభిప్రాయం. వ్యవసాయ శాఖద్వారా, వ్యవసాయ విద్యద్వారా వచ్చిన విజ్ఞానము మామూలు రైతాంగంలో బాగా ఉత్సాహపరులు గడించిన అనుభవానికి సరిపోదనేది స్పష్టము. మన రైతులు చాలామంది వ్యవసాయశాఖ చెప్పే విజ్ఞానంకంటె, వ్యవసాయ విద్యలో బోధించే దానికంటే కొంత అభివృద్ధిని సాధించారు. ఇవాళ వ్యవసాయ శాఖ, వ్యవసాయ విద్య ఉన్నటువంటి పరిస్థితి చూస్తే, మన దేశాన్ని యీ శాఖగాని, యీ విద్యగాని నడిపేటట్లులేదు. వ్యవసాయన్ని ముందుకు తీసుకు పోయేటట్లులేదు. ఈ రూపంలో పరిశీలించినప్పుడు, యీ యూనివర్సిటీ పెట్టడంద్వారా యీ యూనివర్సిటీలో రిసర్చి చేయటం ద్వారా, యీ యూనివర్సిటీ క్రింద ఎక్స్టెన్షన్ కార్య క్రమాలు సాగించటం ద్వారా, లేక విద్య గడపటం ద్వారా ఎంతవరకు వ్యవసాయాభివృద్ధి సాధించ గలము? ఎంతవరకు ఇప్పుడు వ్యవసాయ విధానంలో వ్యవసాయ విద్యా విధానంలో ఉన్న లోపాలను పూర్తించుకోగలము ! అన్నది ఆచరణలో చూడవలసి ఉన్నదే తప్ప, ఇప్పుడు చెప్పటానికి వీలులేదు. మన గత అనుభవం నుండి పాఠాలు నేర్చుకొని వ్యవసాయాన్ని అభివృద్ధి చేయటానికి మనం పూనుకొంటే తప్ప, వ్యవసాయ విద్యను ప్రజల స్థాయికి ప్రజల అందుబాటులోకి తీసుకు వస్తే తప్ప మనం వ్యవసాయంలో ముందుకు పోలేమన్నది నిర్వివాదాంశం. ఇప్పుడు ఆహారధాన్యాల ఉత్పత్తి విషయంలో కొద్దోగొప్పో అభివృద్ధి కనబడుతున్నది. కాని కమర్షియల్ క్రాప్ ఎప్పుడూ ఫెయిల్ అవుతున్నవి. మా మెట్ట ప్రాంతాలకు సంబంధించిన ఒక ఉదాహరణ చెబితే అర్థమవుతుంది. వేరుసెనగ మిగతా ప్రాంతాల్లో ఎట్లుఉందో నాకు తెలియదుగాని, తెలంగాణాలో ఖమ్మం జిల్లాలో ఇదివరకు పండే నట్లుగా పండటం లేదు. ఇదివరకు ఎకరానికి మూడుపుట్లు పండితే ఇవాళ యావరేజ్న ఎకరానికి ఒక పుట్టికి లోపె పండుతున్నది. ఈ రకంగా ఏ ఒక సంవత్సరం లోనే కాదు జరుగుతున్నది. గత పది సంవత్సరాలుగా ఇదే పరిస్థితి ఏర్పడింది. దానికి కారణ మేమిటో ఎప్పుడైనా వ్యవసాయ శాఖ ఆలోచించిందా? దానిని పరిశోధించి సక్రమంగా చేయటానికి ఆలోచించిందా? ఆ పైరులు ఆ భూములకు

పనికిరావని వ్యవసాయ శాఖ పరిశోధించి సలహా ఇచ్చిందా? ఆ భూములను అభివృద్ధి చేయడానికి ఎప్పుడైన చర్యలు తీసుకోవాలంటే అదేమీ కనబడదు. భూములలో పండించె పంటల విషయంలో-వ్యవశాయ శాఖకు ప్రజల యొక్క జీవితానికి ఏమాత్రం సంబంధం లేకుండా ఉంది. అటువంటి సంబంధాన్ని యీ యూనివర్సిటీ బిల్లు ద్వారా సాధించడమే మన ఆశయమైతె, దానికి కూడ మనం అనుభవంలో చూడాలి. వ్యవసాయరాష్ట్రంగా ఉన్న మన రాష్ట్రాన్ని ఎట్లాగూ పారిశ్రామికంగా చేయలేక పోతున్నాము. కాని వ్యవసాయంగానైనా అభివృద్ధి చేస్తున్నాము అంటే అదికూడ కనపడదు. పెరుగుతున్న జనాబాకు అనుగుణంగా వ్యవసాయాభివృద్ధి జరగటంలేదు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో యీ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తూ ఆ డైరెక్షనులో వెళ్ళటానికి ప్రభుత్వం పూనుకొంటే-అది వేరే విషయం. కాని ఇతర రాష్ట్రాల యొక్క, ఇతర దేశాల యొక్క అనుభవం చూడకుండా దీనివిషయంలో మనం ఇప్పుడే ఒక నిర్ధారణకు రాలేము. ఈ బిల్లుద్వారా వ్యవసాయ శాఖకు సంబంధించిన ముఖ్యమైన భాగాలన్ని (వ్యవసాయ శాఖకు ఒక్క ఎడ్మినిస్ట్రేషన్ ఏదైనా ఉండేటటుందేమో మిగిలిన వన్ని), రిసర్చి, ఫీల్డవర్కు, ఎక్స్టెన్షన్ ఇ వన్ని యీ విశ్వవిద్యాలయం లోకి పోతాయి. ఈ విశ్వవిద్యాలయం మీద ప్రభుత్వానికి ఉన్న కంట్రోలు ఏమిది? ఎంక్వయిరీ చేయవచ్చును; రిపోర్టు అడగవచ్చును, కొన్ని డైరెక్షన్సు ఇవ్వ వచ్చును — అని చెబుతున్నారు. కాని ప్రభుత్వం తన స్వంతశాఖలాగా యీ విశ్వవిద్యాలయాన్ని చూడలేదనేది నిర్వివాదాంశం. అక్కడ ఏదైన పెద్ద గందరగోళం జరిగితే, దాంటో జోక్యం కలుగజేసుకోడానికి యీ బిల్లులో ఒక సెక్షన్ ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించుకొన్నా [illegible] యొక్క డిపార్ట్మెంట్ లాగా ప్రభుత్వం దానిని చూడటానికి యీ బిల్లులో అవకాశం లేదు.

దానివల్ల ప్రభుత్వానికి లేనటువంటి అధికారం శాసనసభకు ఎంతవరకు ఉంటుందనేది సమస్య మిగతా యూనవర్సిటీ గురించి అసెంబ్లీ చర్చలు వచ్చినప్పుడు చట్టం మార్పు చేస్తే తప్ప వాటిని మనం సరిదిద్దలేము అని ముఖ్య మంత్రి గారు చెప్పారు.

The Andhra Pradesh Agricultural University Bill, 1963 (as Reported by the Regional Committee).

వెంకటేశ్వర యూనివర్శిటీలో girls' education పరీక్షలకు సంబంధించినంత వరకు అనేకం వచ్చినాయి. అదే విధంగా ఈ యూనివర్శిటీకి పెద్ద అధికారాలు యిస్తున్నప్పుడు శాసనసభకు కూడ కొన్ని అధికారాలు ఉండాలి. కనీసం ఆ administrative reports అయినా శాసనసభకు రావడానికి, శాసనసభలో వాటిపైన చర్చించడం, ఆ చర్చలయొక్క పర్యవసాన్ని ప్రభుత్వం యూనివర్శిటీకి నివేదించడం, వాటిని అమలు జరిపేదానికి పూనుకోవడం అనేది ఉండాలి. మను శాసనసభలో కూడ ఎక్కువమంది వ్యవసాయవర్గం నుంచి వచ్చినవారే. అందువల్ల యిక్కడి అనుభవం కూడ ఏదోవిధంగా అక్కడికి పోవాలి. కాని శాసనసభకు వ్యవసాయ యూనివర్శిటీకి సంబంధం నలుగురి సభ్యుల ద్వారా యిద్దరు కౌన్సిలు సభ్యులద్వారానే ఉన్నది. ఆ representation చాల తక్కువ. అన్ని పార్టీలకు representation ఉంటుందా అనే సమస్యకూడ ఉన్నది. శాసనసభనుంచి ఎన్ను కోవాలి అంటే అన్ని పార్టీలకు representation వచ్చే విధంగా ఆ సంఖ్యను ఆరుకో, ఎనిమిదికో, తొమ్మిదికో పెంచవలసిన అవసరం ఉన్నది. శాసనసభకు direct గానే ఆ యూనివర్శిటీ వ్యవహారాలమీద, యూనివర్శిటీలో యిస్తున్న education మీద, యూనివర్శిటీలో సాగుతున్న research మీద ఒక రకమైన control ఉండాలి. అయితే ఆ control ప్రధానంగా చర్చల ద్వారా ఉంటుంది. ఆ చర్చలను ప్రభుత్వం ఆ యూనివర్శిటీకి అందించడంద్వారా ఉంటుంది. అటువంటు అవకాశం ఈ బిల్లులో లేదు. యూనివర్శిటీ అనేది ఒక autonomous body గా ఏర్పడడం దానికి ఎప్పుడో ఏ ప్రమాద సందర్భంలోనో ప్రభుత్వం జోక్యం చేసుకో దానికి, direction యివ్వడానికి, advice యివ్వడానికి అవకాశం మాత్రమే ఈ బిల్లులో పెట్టబడింది. మిగితా యూనివర్శిటీస్ విషయంలో ప్రభుత్వము శాసనసభ ఎటువంటి helpless condition లో ఉన్నాయో, ఇంత అనుభవం ఉండి బిల్లులు వ్రాసుకునేటప్పుడు ఆ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని, Agriculture University విషయంలో కూడ అటువంటి helpless condition లోకి కావాలని పోకూడదు. వ్యవసాయ శాఖ direct గా ప్రభుత్వం క్రింద, శాసనసభయొక్క పరిశీలనలో, ఉన్నటువంటి సందర్భంలో scrutiny హక్కును యివ్వాళ శాసనసభ

పరోక్షంగా కోల్పోవడం జరుగుతుంది. ఆ హక్కును ఏదో రూపంలో మనం అట్టి పెట్టుకోడానికి ఈ బిల్లు అవకాశం కల్పించుకోవలసిన అవసరం ఉన్నది. కనీసం ప్రతి సంవత్సరం administrative report శాసనసభకు అందించే పరిస్థితి అయినా ఈ బిల్లులో కల్పించాలని కోరుతున్నాను. University లో ఏదైన క్రొత్త పరిశోధన జరిగితే ఆ పరిశోధనను ఆచరణస్థాయికి తీసుకు రావడానికి అవకాశం ఉన్నదా, లేదా అని చూచిన తరువాత fundamental science అని మనం ఏదైతే అంటున్నామో దానిని supply చేసి ప్రజలస్థాయికి తీసుకుపోవడానికి యింతవరకు చర్యలు జరగలేదు. అటువంటి చర్యలను ఈ యూనివర్శిటీ ద్వారా తీసుకోవలసిన అవసరం ఉన్నది. అటువంటి చర్యలు తీసుకోక పోయినట్లయితే విద్యార్థులు పుస్తకాలలోనే ఉంటారు. ఉపాధ్యాయులు పుస్తకాలలోనే ఉంటారు. ప్రభుత్వము పుస్తకాలలోనే ఉంటుంది. ఆ చరణలో రైతాంగానికి, వ్యవసాయానికి యిక్కడ వచ్చే పరిశోధనలతో ఎటువంటి సంబంధం ఉండదు. అదే విధంగా రైతులు అనుభవంలో నేర్చుకొనే అనేక విషయాలు ఉన్నాయి. వాటన్నిటినీ ప్రోగు జేయడానికి యూనివర్శిటీ కూడ పెద్దప్రయత్నం చేయాలి. యూనివర్శిటీ తనయొక్క విజ్ఞానాన్ని ప్రజలకు అందించి, ప్రజల పుస్తక విజ్ఞానం లేకుండానే ఆచరణ ద్వారా సంపాదించిన అనుభవాన్ని యూనివర్శిటీ తీసుకొని సిద్ధాంతీకరించి మళ్ళ ప్రజల స్థాయికి తీసుకుపోవడానికి పెద్దప్రయత్నం చేయాలి. కాని మనయూనివర్శిటీలలో జరుగుతున్న పరిశోధనలు, యితర departments లో యితర faculties లో జరుగుతున్నటువంటిది చూ అటువంటితృష్ణ సాధారణంగా మనవిశ్వవిద్యాయాలలో బోధించే విద్యద్వారా మాత్రం రావడంలేదు. అది లేనప్పుడు మనం ఎన్ని యూనివర్శిటీలని పేరుపెట్టుకున్నా ఉపయోగం ఉండదు. University లో క్రొత్తగా కనిపెట్టిన విషయాలను, అదేవిధంగా ప్రజలు కనిపెట్టిన విషయాలను పరస్పరం యిచ్చి పుచ్చుకొనే దానికి సంబంధాలు ఉండాలి. ప్రభుత్వం నడుపుతున్నది. అనేక model farms ఉన్నాయి. ఎక్కడైనా ఏప్రాంతంలో అయినా ఈ model farms లో రైతుయొక్క అనుభవాన్ని తీసుకున్నారా ? Mode

farms లో జరిగినటువంటి దానిని నేను అనుభవంగా తీసుకొని నా వ్యవసాయంలో పెట్టుకోవచ్చునని రైతు అనుకుంటున్నాడా ? అది ఎక్కడా లేదు. యూనివర్సిటీలో కనిపెట్టిన విషయాలను ప్రజలకు నచ్చే విధంగా ప్రజలకు ఆచరణ యోగ్యంగా తీసుకోకపోయినట్లయితే దానివల్ల ఉపయోగం ఉండదు. ఇదివరకు department తమయొక్క విజ్ఞానాన్ని ప్రజలకు అందించడానికి. వారు అర్థం చేసుకొని దానిని ఆచరణ సాధ్యంగా చేసేదానికి ఏరకం విఫలం అయిందో ఆదే విధంగా యూనివర్సిటీలో కని పెట్టిన సిద్ధాంతాలు కాగితాలలోను, పుస్తకాలలోను office building లలోనే ఉండిపోతే దానివల్లకూడ వ్యవసాయానికి ఏమీ ఉపయోగం ఉండదు. ఈ లోపాలన్నిటిని సరిదిద్దాలంటే సిద్ధాంతరీత్యా అనేక పరిశోధనలు జరగాలి. దానితోపాటు ఆచరణలో ఈ సిద్ధాంతం నేర్చుకోవడం చాల అవసరం. Two way traffic ద్వారా జరిగినప్పుడు మాత్రమే యిదిసాధ్యం అవుతుంది. Degree తీసుకోవడం, ఉద్యోగానికి ఎక్కడో పోవడం అది ఒక్కటే సమస్యకాదు. రైతాంగాన్ని యూనివర్శిటీకి ఆహ్వానించి 10 రోజులలకో 5 రోజులకో 3 రోజులకో study class పెట్టి. వారియొక్క అనుభవాన్ని తెలుసుకోడానికి ఆదే విధంగా యిక్కడ జరుగుతున్న టువంటి పరిశోధనలను ఎప్పటికప్పుడు వారికి అందించడానికి direct control యూనివర్శిటీకి ఉండాలని నా అభిప్రాయం. అటువంటి provision ఈ బిల్లులో ఉన్నదో లేదో నేను చెప్పలేను. కాని ఒక policy పెట్టకపోయినట్లయితే ఆచరణలో ఉపయోగ పడదు. కోటి రూపాయల కోసం విశ్వవిద్యాలయం పెట్టుకుంటాము అంటే నేను చేయగలిగింది ఏమి లేదు. మాయొక్క సమస్యలన్నీ పరిష్కారం చేసుకోడానికి, మేము విజ్ఞానం పొందటానికి మేము నేర్చుకోడానికి మాకు ఒక విశ్వవిద్యాలయం ఉన్నది అనే అభిప్రాయము రైతులకు కల్పించదలిస్తే వందల మంది, వేలమంది రైతాంగాన్ని ప్రతిరోజు ఆహ్వానించి అక్కడ కనుగొనబడిన విషయాలు వారికి తెలిపి, వారియొక్క అనుభవాన్ని ఆ విశ్వవిద్యాలయం నేర్చుకోడానికి ప్రయత్నం చేయడం, ఆ విధంగా చేసినట్లయితే కొంత ఉపయోగం ఉంటుంది. Teaching staff, students తమ యొక్క

క్షేత్రాలలో కూరుకుపోయి అక్కడే పరిశోధనలు చేయడం మొదలుపెడితే ప్రజలకు సంబంధం లేకుండాపోతుంది. అలా కాకుండా extensive గా study చేయడం, tour చేయడం రైతాంగం యొక్క ప్రత్యక్ష అనుభవాన్ని తెలుసుకో డానికి కూడ పూనుకోవాలి. ఈ అవకాశాలన్నీ మామూలుగా Education Department క్రింద ఉంటాయి. ఇవాళ యూనివర్శిటీకి యిస్తున్న ఎడ్యుకేషన్ భాగంలో అది కూడ ఉండవచ్చు. కాని ఆచరణలో మాత్రం అటువంటి అవకాశాలు యింతవరకు కలగడం లేదు. కలిగినటువంటి అవకాశాలు కూడ రైతాంగానికి ఉపయోగపడడం లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే - ఈ శాస్త్ర విజ్ఞానం మీద ఒక రకంగా నమ్మకం పోయినటువంటి పరిస్థితిలో రైతాంగం ఉన్నారు. అటువంటి అపనమ్మకాన్ని ఆచరణలోనే పోగొట్టాల్సిన అవసరం ఉన్నది. ఆ అపనమ్మకమును పోగొట్టడం ద్వారానే రైతాంగంలో విశ్వాసాన్ని కల్పించగలము, వ్యవసాయాభివృద్ధి సాధంచ గలము. వ్యవసాయక రాష్ట్రంగా ఉన్నటువంటి మనరాష్ట్రంలో వ్యవసాయం మందకొడిగా సాగుతున్నప్పుడు యితరరాష్ట్రాలకంటె వెనుకబడి ఉన్నప్పుడు రైతాంగం యొక్క ఆర్థిక పరిస్థుతులకు బాగుచేయడానికి ఇటువంటి బిల్లులుఎన్ని తెచ్చినప్పటికి ఉపయోగం లేదు. Experiment గా మొదలుపెడుతున్న ఈ యూనివర్శిటీ యొక్క idea ను జయప్రదం చేయడానికి పూనుకోవాలంటే చాల dynamic గా ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంటుంది. రైతాంగం యొక్క శాసనసభయొక్క అభిప్రాయాలు తెలుసుకొని ఎప్పటికప్పుడు ఆచరణతో పెట్టడానికి, ఆ యూనివర్శిటీ మిగతా యూనివర్శిటీల లాగా మారిపోకుండా, ప్రజలకు నిత్య సంబంధం పెట్టుకొనే యూనివర్శిటీ మాదిరిగా, శాసనసభతో నిత్య సంబంధం పెట్టుకోనే యూనివర్శిటీ మాదిరిగా తయారు చేయడానికి ప్రభుత్వము ఈబిల్లులో అనేక రకాల మార్పులు తీసుకురావాలని అభిప్రాయ పడుతూ ముగిస్తున్నాను.

శ్రీ భావన్నారావు (పిఠాపురం) :—అధ్యక్షా, ఈ అగ్రికల్చరల్ యూనివర్శిటీ బిల్లులను తీసుకువచ్చి శ్రీ బలరామి రెడ్డిగారు చరిత్రాత్మకమైన విప్లవాన్ని సృష్టించారని చెప్పడానికి సందేహమేమి లేదు. ప్రతిపక్షమువారు దానిని అనేక రకాలుగా

విమర్శించారు. ఈ యూనివర్శిటీకి పెట్టేఖర్చు అనవసరమైనఖర్చు అని, ఇది రూరల్ యూనివర్శిటీగా వుండాలని, యిప్పుడు ఏర్పాటు చేసిన ప్రకారం టాప్ హెవీ అడ్మినిస్ట్రేషన్ అయిపోతుందని, చివరిగా ప్రభుత్వంవారు తమ స్వలాభాల వినియోగం కొరకు దీనిని ఏర్పాటు చేస్తున్నారని ప్రతిపక్షంవారు చెప్పారు. దీనిని గురించి ఆలోచనే ముందు దేశంలో వ్యవసాయపు పరిస్థితి ఎలావున్నదో ఒకసారి గమనించాలి. మనదేశంలో అగ్రికల్చర్‌లో ప్రముఖమైన extent, బ్రిటిషు ప్రభుత్వకాలములో 'సర్' బిరుదు పొందిన వెంకట్రామన్‌గారు తమ ఇరవై సంవత్సరాల కృషిఫలితంగా 419 వెరైటీని బాగా డెవలప్ చేశారు. సామర్లకోట ఫారములో రైతులయొక్క లోపంవల్ల నైతేనేమి, తెగుళ్లు నివారించ లేకపోవడం వల్ల నైతేనేమి, డిపార్టుమెంటు యొక్క నిస్సహాయతవల్ల నైతేనేమి యిది క్షీణించడం మొదలుపెట్టింది. 1944 వ సంవత్సరంలో ఆయన ఆఫారమ్‌కువచ్చి అందుకు కొన్నికారణాలు తెలిపారు. ఒక యూనివర్శిటీ గనుక ప్రత్యేకంగా వున్నట్లయితే అక్కడ దీటికి సంబంధించిన ప్రయోగాలన్నీ జరిపి మంచి ఫలితములను పొందడానికి ప్రయత్నించడానికి అవకాశం వుండేదిఅని చెప్పారు. ఆయా ప్రాంతాలకు సంబంధించిన ఏ వెరైటీ ఎక్కువ వుత్పత్తి చేయడానికి వీలవుతుందో తెలుసుకొన డానికి వీలవుతుందన్నారు. ఇప్పుడు మనం ప్రతిదానికి కోయంబత్తూరు వెళ్ళవలసి వస్తుంది. అక్కడకు వెళ్లి మనప్రాంతాలగుర్చి పరిశోధన చేయడం కష్టమవుతుంది. అలాగాకూండా మనప్రాతంలోనే ఒక యూనివర్శిటీ ఏర్పాటు చేసుకున్నట్లతే పరిశోధనకు ఎంతో వీలవుతుంది' అని చెప్పారు. 1957 వ సంవత్సరంలో చెరకు తోటలకు తెగుళ్లు వచ్చినప్పుడు అనకాపల్లి ఫారములోవున్న అనుభవశాలురు, లక్ష్మీకాంతంగారు బాపట్ల కాలేజీ తిరుమలరావుగారి వద్దకు వెళ్లమన్నారు. వారు నర్ జిల్లాలకు వచ్చిచూశారు. 'ఇది air-borne disease, సిలోకన్ మొదలైన దేశాలనుండి వచ్చిన disease గా కనబడు తున్నది. మనకు యిదే ప్రథమంగా రావడం దీనిపై రిసెర్చి చేయడానికి మనవద్ద అవకాశాలు లేవు' అన్నారు. దైనందినం రైతులకు వచ్చే సమస్యలను పరిష్కరించే నిమిత్తం ప్రభుత్వం రిసెర్చి

డిపార్టుమెంటుకు డబ్బు యిస్తున్నప్పటికీ, మీరువాటిని పరిష్కరించ లేని పరిస్థితులు ఏర్పడుతున్నవి. ఇటువంటి పరిస్థితిలో ఈ యూనివర్శిటీలో వీటన్నిటినీ కేంద్రీకరించి, solve చేయడానికి అవకాశమున్నదా, లేదాఅని ఏ వ్యవసాయదారుని అడిగినా ఎవరు దీనిని వ్యతిరేకించరని నేను అనుకుంటున్నాను. అయితే, దీనికి 50 లక్షల రూపాయిలు ఖర్చు అయిపోతుంది అని విమర్శిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వంవారు ఒక కోటి రూపాయిలు యిస్తుంటే మనం 50 లక్షలు పెడుతున్నాం. ఇది దుర్వినియోగం అంటున్నారు. సుమారు 20 కోట్ల రూపాయిలకు పైగా ఆదాయం వచ్చే వ్యవసాయంపై 50 లక్షల రూపాయిలు ఖర్చు పెట్టడానికి ప్రతిపక్షం వారు అంగీకరించడం లేదు. కారణమేమిటో తెలియదు. ఇంక, నామినేషన్ను గూర్చి చెప్పారు. ఇది యింకాచాలా బాల్యావస్థలో వున్నది. ఈ పరిస్థితిలో యిందులోకూడా ఎలక్షన్నుపెట్టి, మన రాజకీయతత్వాన్ని, ముఠా, తత్వాన్ని దీనిలో కూడా ప్రవేశపెట్టడం ఏమాత్రం సమంజసంకాదు. Experts కూడా మనవలె ఎన్నుకో బడాలి అనడంన్యాయం కాదు. ఆపద్ధతే పెడితే చివరకు మనలాంటి వారే యీ యూనివర్శిటీలోకి రావడం జరుగుతుంది. Experts మాత్రమే అందులో వుండాలనే విషయం మరచి పోకూడదు.

ఇంక, 'రూరల్ యూనివర్శిటీ వర్సెస్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ' అన్నారు. రూరల్ యూనివర్శిటీని ఎవరూ కాదనలేరు. 'అక్కరలేదు' అనలేరు. గ్రామీణ పరిశ్రమలు అభివృద్ధి చెందవలసిన అవసరం లేదని ఎవరూ అనరు. అయితే వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమైనది అగ్రికల్చరల్ యూనివర్శిటీయా, లేక రూరల్ యూనివర్శిటీయా ? వ్యవసాయ సమస్యలను అగ్రికల్చరల్ యూనివర్శిటీ పరిష్కరిస్తుందా ; రూరల్ యూనివర్శిటీ పరిష్కరిస్తుందా ; అది చూడవలసి వున్నది. ఈ నాడు పుత్పన్నమయ్యే సమస్యలను రిసెర్చి డిపార్టుమెంటు తీర్చలేని పరిస్థితిలో వున్నది. Lip symptly తప్ప వారింకేమీ చూపిస్తిలో లేరు. ఎందుకంటే – రిసెర్చి, అప్లయ్డ్ రిసెర్చికి సంబంధించిన సమస్యలు యీ చిన్న చిన్న రిసెర్చి స్టేషన్సులో సాగవని మనవి చేస్తున్నాను. 'ఈ యూనివర్శిటీలో

obligations పూర్తిచేయగలదా' ? అని ప్రతి పక్షమువారు ప్రశ్నించారు. యూనివర్శిటీ యింకా మొదలుపెట్టకముందే యీవిధంగా అనుమానపడడం సరికాదు. వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ 'పరకట్నం క్రింద' అంటూ మాట్లాడారు. ప్రతిపక్షానికి వున్నట్టే ప్రభుత్వ పక్షానికి లేదు. ఈ విమర్శ 3, 14 సంవత్సరాల తరువాత వారు చేస్తే బాగుండేది. రైతులయొక్క సమస్యలను పరిష్కరించడానికి యీ యూనివర్శిటీ ఏమైనా వుపయోగపడుతుందీ, లేనిదీ తెలుసుకొని మీరు మాట్లాడితే సమంజసంగా వుంటుంది.

మరొక విషయం. వరి ధాన్యాలలో జి ఇ బి 24 అనే వానిని సుమారు 30 సంవత్సరాల క్రిందట తయారు చేశారు. ఈ మధ్య సామర్లకోట, మార్టేరు మొదలైన చోట్ల వ్యవసాయానికి కావలసిన పంగడాలు తయారు చేశారు. అమెరికాలోను, జపాన్‌లోను 40 బస్తాలు పండడానికి కారణం అక్కడవున్న పరిశోధనావశాలలు మాత్రమే. మనదేశంలోని వ్యవసాయ పరిశోధకులు తెలివి తక్కువవారు, చేతకానివారేమీ కాదు. రిసెర్చికి యూనివర్శిటీలో మనం ఎక్కువ అవకాశాలు కల్పిస్తే మనం ఎక్కువ ఫలితాలు పొందగలుగుతాము. సెలెక్టు కమిటీ స్థాయిలో దీనిలో 'అగ్రికల్చరల్ ప్రొడక్షన్' అనేది కుడా ఆబ్జెక్ట్సులో చేర్చారు. డిమాన్‌స్ట్రేటర్లకు పూర్తిగా ఎగ్జిక్యూటివ్ వర్కు అప్పగిస్తే ఆయన నెలకు ఒకరోజున కూడా వ్యవసాయదారుల వద్దకువచ్చి వారి సమస్యలను పరిష్కరించలేని పరిస్థితిలో వుంటారు. అయితే వ్యవసాయోత్పత్తికూడా యిందులో ఒక లక్ష్యంగా చేర్చినందుకు వ్యవసాయ మంత్రిగారిని అభినందించాలి. చిరకాలంగా హామిస్తు వచ్చిన బిల్లయిదే. బలరామిరెడ్డిగారు యీ బిల్లు తీసుకరావడంద్వారా ఈ చిరకాల వాంఛితాన్ని నెరవేర్చినందుకు వారిని అభినందిస్తు, ఈ అవకాశం నాకు కలగజేసినందుకు తమకు కృతజ్ఞత తెలుపుతుంటూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

• శ్రీ జె. మల్లారెడ్డి (సుల్తానాబాద్) :— అధ్యక్షా, గౌరవనీయులైన వ్యవసాయశాఖ మంత్రిగారు ఈ బిల్లులను ప్రవేశ పెట్టినందుకు నేను దానిని సమర్థిస్తు

న్నాను. కాని వారు ఏదృష్టితో ఈ బిల్లును ప్రవేశపెట్టినారో అది సమకూడని యెడల ఈ బిల్లు తెచ్చికూడా నిరర్ధకమే అవుతుంది, కోట్ల రూపాయిలు నష్టమే అవుతుందని భావిస్తున్నాను. మనదేశంలోని పరిస్థితులు అందరికి తెలిసినవే. సనాతనంగా మనం వ్యవసాయంలో వెనుకబడి వున్నాము. ఇదివరలో వ్యవసాయానికి ఒక మంత్రిత్వ శాఖ ఏర్పడి వుండేదికాదు. మన ప్రభుత్వాలు వచ్చి వ్యవసాయానికి ఒక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసుకున్నాము. మనం ఎంతవరకు ముందుకు పోయామో తెలుసుకోవాలి. ఇన్నాళ్లయినా ప్రజలలో తృప్తిమాత్రం లేదు. మనం ఎంత ఉత్పత్తి సాధించాలనుకున్నా అదికూడా శూన్యమే అయింది. మన యూనివర్శిటీ విద్యఅనేది కొంతమంది గ్రాడ్యుయేట్లను పోస్టు గ్రాడ్యుయేట్లను తయారుచేయడం వరకే పరిమితమైనది. రిసెర్చి పేరట కాలం గడుపుతుంటే సరిపోదు. ఇక్కడ జాయింటు డైరక్టరుగారున్నారు ; మంత్రిగారున్నారు. ఈ నాడు విశ్వవిద్యాలయాలనుంచి వచ్చే గ్రాడ్యుయేట్లు పనికిరారని పనికి వచ్చినా మనదేశ పుత్పత్తికోసం వారు పాటుపడడం లేదనే అసంతృప్తిఉన్నది. చిన్నప్పటినుంచి రైతులు పొలాలను బాగుగా తయారుచేసే పథకాలను, అటువంటి పథకాలను తయారుచేసేవారిని యూనివర్శిటీ తయారుచేస్తే బాగుంటుంది కాని రిసెర్చిపేరిట విశ్వవిద్యాలయాలు కొందరు గ్రాడ్యుయేట్లను తయారు చేయడంవల్ల ఏమాత్రం తృప్తి లేదు. అటువంటిది లేకున్నా నయమే. అదే విధంగా అకెడెమిక్ క్వాలిఫికేషన్ల కోసం విశ్వవిద్యాలయాలను పెట్టాము. అందులో మనం విద్య గరపునపుడు ఎంత మందికి ప్రాక్టికల్ అనుభవం సంపాదించుకోవడానికి కోర్సులు పెట్టామనిచూస్తే మనకు తెలుస్తుంది. ఈ యూనివర్శిటీ కూడా అటువంటి గ్రాడ్యుయేట్లను పోస్టు గ్రాడ్యుయేట్లను తయారుచేస్తే లాభంలేదు. ఇంతవరకు జరిగిన అభివృద్ధిని గురించి చాలా అసంతృప్తిగా ఉన్నాము, Animal husbandry డిపార్టు మెంటువారు చాలా కాలంగా పనికి మాలిన పశువులను తీసివేయడానికి ప్రభుత్వానికి వ్రాస్తే వాటిని తీసివేయడానికి ఒక లెజిస్లేషన్ తేవాలంటే మంత్రిగారికి కాబినెట్‌కు భయంగా ఉంది, అభివృద్ధి కావాలనుకుంటూ అందుకు అవసరమైన లెజిస్లేషన్

కావాలనుకుంటూ ఆ పనిచేయకపోతే అభివృద్ధి ఎట్లా సాధిస్తామో తెలియకుండా ఉంది. Extension work గా రాష్ట్రం అంతటా compost pits త్రవ్వి ఉన్నారు. రాష్ట్రం అంతటా త్రవ్వారు. మా ఊరిలోకూడ త్రవ్వారు. అయితే వాటివల్ల కలిగే లాభం రైతు ఈనాటివరకు తెలుసుకున్నాడని నేను అనుకోను. నేను తెలిసినవాణ్ణి మా ఊరిలో ఉన్నప్పటికికూడ, green manures గురించి seed farms గురించి improved implements గురించి ఎంతో ప్రచారం జరుగు తోంది, అయితే రైతులు దానివల్ల లాభపడుతున్నారా అనేది విచారించుకోవాలి. బ్లాకులద్వారా improved impliments ఇనుప నాగళ్లు సప్లయి చేస్తున్నారు. కాని నూటికి పదిమంది కూడా వాటిని వాడడం లేదు. వాటిని మూలవడవేసినారు. ఇటువంటి పరిస్థితులలో Home Science Department ను Animal Husbandry కాలేజిని, అగ్రికల్చర్ కాలేజీలను ఒక చోటచేర్చి బిల్డింగులను చూపి దానితో అభివృద్ధి సాధిస్తాము అంటే అటువంటి యూనివర్శిటీ లేకపోతే బాగుంటుంది, దానితోనే సాధించేది లేదు. క్రిందినుండి పిల్లలను రైతులను చైతన్య వంతం చేసే కార్యక్రమం తీసుకోవాలి. మనకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి నప్పటికి ఇంతవరకు తెలుగులో విరివిగా వ్యవసాయ పుస్తకాలు వ్రాయించ బడలేదు. ఎక్కడ చూచినా ఇంగ్లీషులోను ఇతర భాషలలోను వున్నాయి కాని తెలుగులో రైతుకు అందుబాటులో పుస్తకాలు లేవు. బాగా పండించాలని రైతులకు చెబుతున్నాము. కాస్తో కూస్తో పండిస్తున్నారు. పండించిన పంటకు ప్రభుత్వం ధరలు అదుపులో పెట్టిందా అంటే లేదు. కొన్నింటికి చాలాఎక్కువ ధరలు వుంటున్నాయి, కాని రైతు తనపంటను ఏ ధరకు అమ్ముకుంటున్నాడని మంత్రిగారు ఆలోచించారా అని అడుగుతున్నాను. తెలంగాణాలో రైతు మొదటిశిస్తును పంట అందగానే వెంటనే అమ్ముకొని చెల్లించ వలసి వస్తోంది. ఈ దురదృష్టం ఏమిటో రివెన్యూశాఖవారితో మంత్రిగారు ఆలోచించారా ? యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నా రంటే అది independent body గా ఉండాలి, అయితే ఎప్పుడు యూనివర్సిటీ statute చేయవలసి వచ్చినా subject to the prior sanction of the

Government అని క్లాజు వ్రాసుకొన్నారు. అది బాగాలేదు. పూర్తిగా సవరించాలి. యూనివర్శిటీ independent body కాబట్టి దానికి అన్ని అధికారాలు ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను. వ్యవసాయానికి సంబంధించిన ఇతర డిపార్టుమెంటుల వల్ల ఏలోటు పాట్లు వుంటున్నాయో ప్రభుత్వం గుర్తించాలి. ఎలక్ట్రిసిటీ ఇవ్వక పోవడంవల్ల వ్యవసాయానికి ఎంతో ఇబ్బంది కలుగుతోంది. మన దేశంలోని ఇతర రాష్ట్రాలలో dry farming కు ఎంతో ప్రాముఖ్యత ఉన్నది. ఆంధ్ర ప్రాంతంలోని రైతులు dry farming మీదనే చాలా కష్టపడి పనిచేస్తుంటారు. తెలంగాణాలో dry farming ద్వారా వచ్చే ఉత్పత్తి చాలా తక్కువ. ఈ విషయమై డిపార్టుమెంటువారు శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. Implements గురించి కాని రిసెర్చి గురించికాని, పశువుల గురించికాని poultry గురించికాని ప్రభుత్వం ఆదేశించినది క్రింది పల్లెటూళ్లకు సక్రమంగా అందుతోందా అనేది పునరాలోచన చేయాలి. కోళ్ల పరిశ్రమను పెద్ద పరిశ్రమగా పెంపొందించాలి. అపుడే దేశంలో nutrition బాగా అభివృద్ధి అవుతుంది. విరివిరిగా compounders ను ఏర్పాటు చేయించాలి. కోట్లకొలది ఖర్చుచేసి యూనివర్శిటీ పెడుతున్నామంటే తగినంత అభివృద్ధి సాధించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. కాంతయ్య (పాలేరు):—అధ్యక్షా, వ్యవసాయశాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. మనది వ్యవసాయదేశం, దేశంలో నూటికి 85 మంది వ్యవసాయం మీదనే జీవస్తున్నారు. కాని వారికి నూతన పద్ధతులు తెలియవు. పూర్వం వారితల్లి దండ్రులు దున్నిన నాగలితోనే దున్ని ఫలసాయంలో కాని ఆదాయంలోకాని అన్నివిధాలా లాభపడలేక పోతున్నారు. ఈ విశ్వవిద్యాలయం ద్వారా మంచి తరిఫీదుపొంది మేలురకం విత్తనాలు, వైద్య సౌకర్యాలు, ఇతర లాభాలు పొందగలిగితే చాలాబాగుంటుంది. పూర్వం రైతులు పంటకు తెగుళ్లువస్తే ఏమీ తెలియక అదేపోతుంది అనుకునేవారు. ఇప్పుడల్లాకాదు. దానికి సరియైన మందులు ఉపయోగించి రోగనివారణచేసి పంటలను అధికం చేసుకోగలుగు తున్నారు. పూర్వం పశువులకు రోగాలువస్తే

అన్నిపశువులు మరణించేవి. ఇప్పుడు అట్లాకాదు, వెంటనే తగిన treatment చేస్తే బాగుపడడమే కాకుండా మంచిపాలని సంపాదించు కోవడం, వ్యవసాయానికి పనికివచ్చే బలమైన పశువులను తయారు చేసుకోవడం కూడా జరుగుతున్నది.

ఇదివరకు వరదలవల్ల పోయే భూములకు ఏ విధంగా కట్టలు వేయాలో, ఏ విధంగా సారవంతం చేసుకోవాలో తెలిసేది కాదు. ఇప్పుడు రైతులు మంచి మార్గాలు తెల్సుకొని అభివృద్ధి చేసుకోవడానికి ఈ బిల్లుద్వారా అవకాశాలున్నాయి. ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎక్కువ మంది విద్యార్థులకు తర్ఫీదు యిచ్చి, వారు మారుమూల గ్రామాలలోకి వెళ్ళి ప్రజలలోవున్న మూఢా చారాలను తొలగించి, నూతన పద్ధతులు ప్రవేశపెట్టి, ఆర్థికాభివృద్ధి చేయడానికి ఆలోచనవున్నది కనుక నేను యీ బిల్లును హృదయపూర్వకంగా బలపరుస్తూ, యీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలర్పిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న :—అధ్యక్షా, మనది పూర్తి వ్యవసాయకదేశం. మన రాష్ట్రం పూర్తివ్యవసాయ రాష్ట్రం. మాటలకు మామిడికాయలు రాలతాయనే సామెతవుంది. ఈ యూనివర్శిటీల ద్వారా, కళాశాలలు పెట్టడంద్వారా వ్యవసాయం అభివృద్ధి అవుతుందంటున్నారు. అది ఎంతవరకు నిజమో ! గత 13–14 ఏండ్ల పరిస్థితి వున్నది. మనకు 3 వ్యవసాయిక కళాశాలలున్నాయి. Animal Husbandry Colleges రెండున్నాయి. ఇవి ఏమి చేస్తున్నాయి ? ఇవి రైతులకు మేలు చేశాయా ? పంచాయితి సమితులలో Extension officers వున్నారు. వారు qualified people గా అక్కడకు వస్తారు. గ్రామాలలో పశువుకి రోగం వస్తే వారికి ఏమిటో తెలియదు. మందు చెబితే అది రైతు ఆర్థిక స్థితికి అందుబాటులో లేకుండా వుంటుంది. రైతుకు అందుబాటులో ఉండే మందులు తయారు చేస్తే ఉపయోగం ఉంటుంది. ఏకరం పంట నష్టపోతుంటే దానికి ఆ ఏకరం పంటకు వచ్చే ధర వున్న మందులు వేయాలంటే నిష్ప్రయోజనం అవుతుంది. అనంతపురం జిల్లాలో Dry Package Scheme పెట్టారు. ఆ Extension

Officer కు తెలియక తెల్లజొన్నకు sulphate వేయమంటున్నాడు. అది వేసినందువల్ల 3 ఏండ్లు పంట పండకుండా పోయింది. వారు half knowledge people. వారికి పరిస్థితులు తెలియవు, అనుభవం లేదు. వారు చెప్పిన పద్ధతులు రైతులు అవలంభించడం వల్ల నష్టాలు కలుగుతున్నాయి. పశువులకు రోగాలు వస్తే, అది ఏమిజబ్బో రైతు చెప్పగలుగుతాడు కాని ఆ ఉద్యోగి చెప్పలేడు. ప్రభుత్వంవారు అతనికి డిగ్రీయిచ్చారు, qualified అయినాడు. ఉపయోగించుకోవాలి అంటే అతను లేకపోతేనే బాగుంటుందని ప్రజలు అనుకుంటున్నారు. విత్తనాలు తెచ్చి ఉరవ కొండలో పంచడానికి మా Extension officers పనికి వస్తున్నారు. Agricultural Research Institute ఉన్నది. మన రాష్ట్రానికి కావలసిన విత్తనాలలో 10% అయినా మనం సప్లయి చేశామని మంత్రిగారు లెక్కల ద్వారా చెప్పగలరా ? అగ్రికల్చర్ యూనివర్శిటీ పెట్టుతున్నారు. ఇంతవరకూ చేయలేక పోయింది ఇప్పుడు చేస్తారని చాలమంది అనుకుంటున్నారు. అమెరికా నుంచి అధ్యాపకులు, Professors రావడం జరుగుతోంది. వారికి ఇండియాలో భూమి ఎట్లా వుందో, ఎట్లా సారవంతమవుతుందో, వర్షాలు ఎప్పుడు వస్తాయో, ఎప్పుడు రావో తెలియదు. అదైనా రిసెర్చి యిక్కడ నేర్పితే, మనవారు పల్లెటూళ్లలో చెబితే -- యిదేట్లా సమన్వయం అవుతోందో అర్థంకాకుండా వున్నది. మన Research Institutes లో చేసినది ఎంతవరకు ఉపయోగకరంగా వుంది ? రైతాంగం అనుభవాలు తీసుకొని, అందరినీ కలిపి, భావాలు exchange చేసుకొని ఏమి చేయాలనే ఆలోచన చేసిన పాపాన పోయారా? లేదు. మన దేశంలో Indian Council of Agricultural Research Institute వున్నది. అది బాగా పని చేస్తోంది. వారి అనుభవాలు రైతులకు అందించే పాపాన జిల్లా పరిషత్తులు, పంచాయతి సమితులు పోలేదు. పుస్తకాలు ఇంగ్లీషు లో వస్తాయి. అవి సామాన్య ప్రజలకు అర్థంకాదు. పరిశీలన చేసే మనుషులు లేరు. నిష్ప్రయోజనంగా కోట్లకొలది డబ్బు ఖర్చు చేస్తూ విశ్వ విద్యాలయాలు, కళా శాలకొ పెట్టుతు, అభివృద్ది చేస్తామనుకోవడం పొరపాటు. ఎన్నోకోట్లు యిట్లాగే ఖర్చువుతున్నాయి. కాబట్టి దీనికి మాకు

వ్యతిరేకత లేదు. కాని, అక్కడినుంచి వచ్చే Professors మన Agricultural Experimental Stations లో వుండేవారి అనుభవాలు తీసుకొని వస్తే కొంతవరకు మన పరిస్థితులు తెలుస్తాయి. అప్పుడే వారు మన అభిప్రాయాలు తెల్పుకొని, సమన్వయ పరచుకొని బోధచేయ గల్గుతారని నా అభిప్రాయం. Japanese method of cultivation చేస్తే ఎక్కువ పండుతుందను కొంటున్నాము. Dry lands లో లాభం కలుగలేదు. విమానాల ద్వారా మందు చల్లించడం జరుగుతోంది. మా జిల్లాలోను, తాలూకాలోను విమానాల ద్వారా spray చేయలేదు చేయించిన పాపానపోలేదు. దానికి ఎకరానికి 6 రూపాలు అవు తోంది. 2-3 రూపాయల పంట వస్తుందో లేదో తెలియదు. ప్రభుత్వమే యీ ఖరీదుగల మందులు spray చేయిస్తే అంతా తయారవుతారు గాని ఎంత పంటపండుతుందో తెలియకుండా రైతులెట్లా ముందుకు వస్తారు ? ప్రభుత్వం subsidies యిస్తే బాగుంటుంది. అనంతపురం జిల్లాలో ప్రతి సంవత్సరం 10 ఏండ్ల క్రిందట వేరు శనగ వేసేవారు. ఇప్పుడు వేయడంలేదు. వేరు శనగ వేసినప్పటినుంచి తిన డానికి తిండి, కట్టడానికి బట్ట ఏర్పాటు చేసుకున్నాడు. అయితే ఇప్పుడెందుకు తగ్గి స్తున్నాడు ? ఆ విత్తనాలు వేసినప్పటినుంచి ఎన్నిరోగాలువస్తాయో చెప్పలేము. కళాశాలల్లో చదివిన విద్యార్థులు, అగ్రికల్చరు డిపార్టుమెంటు, రిసెర్చి ఇన్‌స్టిట్యూట్సు ఏమి చేస్తున్నాయి ? ఇవన్నీ ఆలోచిస్తే వ్యవసాయం అభివృద్ధి అయిందని చెప్ప లేము. ఉద్యోగుల సంఖ్య విపరీతము గా పెరిగి పోతోంది. కాని ఉత్పత్తి పెరగ లేదని మనవి చేస్తున్నాను. రాయల సీమ జిల్లాలలో వేరు సెనగ పంటను ఎందుకు తక్కువగా వేస్తున్నారనే విషయము ప్రభుత్వ దృష్టికి రాలేదా? వస్తేఏమి చర్యలు తీసుకొంటున్నారు.

శ్రీ టి. నాగిరెడ్డి:- అందుకనే ఉ యూనివర్శిటీని పెడుతున్నట్లు ప్రభుత్వము చెబుతోంది. అవన్నీ లేకుండా చేయాలనే కదా ప్రభుత్వం ఉద్దేశ్యము.

శ్రీ జి. పి. వెంకన్న:- అగ్రికల్చర్‌లో qualified అయిన ఆఫీసరు కంటే అనుభవము కల్గిన 60, 70 ఏళ్ల రైతును అడిగితే ఏ కాలములో ఏ పంట

వేయాలి, ఏయే తెగుళ్ళకు ఏమి మందు వేయాలనేది చెప్ప గలుగుతాడు. అటువంటి అనుభవము కలిగిన రైతులు ఇందులో సభ్యులుగా లేరు. కొంత మందిని తీసు కొంటారని ఇందులో వుంది.

శ్రీ ఎ. బలరామిరెడ్డి:- అగ్రికల్చరల్ లో అనుభవము వున్న ఇద్దరిని తీసుకొంటాము అని బిల్లు లో రూపొందించినారు.

శ్రీ జి. సి. వెంకన్న :- ఇద్దరిని తీసుకొంటే చాలదు. రాయల సీమలో ఏ పంటలు పండుతాయో సర్కారు వారికి తెలియదు. సర్కారు జిల్లాల లో ఏ పంటలు పండుతాయో తెలంగాణా వారికి తెలియదు. మనము ఆ పరిస్థితులలో వుంటాము కాబట్టి. . . . .

శ్రీ ఎ. బలరామిరెడ్డి:- అన్ని ప్రాంతాల నుంచి తీసు కొనే దానికే ఆ ఇద్దరిని పెట్టినది అని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న :-కొన్ని కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి యూనివర్శిటీని పెడుతున్నారు. ప్రసాదరావు గారు Practical experience గురించి చెప్పారు అది గమనము లోకి తీసుకొని రైతుల అనుభవాన్ని ఉపయోగించు కొనే రీతిగా ఈ బిల్లును రూపొందించాలని కోరుతున్నాను. ఇక బోర్డు నిర్మాణము అంతా నామినేషన్ పద్ధతిపైన వుంది. One person interested in agricultural education and development, nominated by the vice-chancellor అన్నారు. ఫలానా ఆయన agricultural education లో అనుభవము కలిగిన ఆయన అని ఛాన్సలర్ కి ఎట్లా తెలుస్తుంది. మన రాష్ట్రము లో బి.ఎ.యమ్.ఎలు చదివి స్వంతంగా వ్యవసాయము చేస్తు న్న వారు అనేక మంది వున్నారు. అటు వంటి లిస్టు ఏమైన ప్రభుత్వము వద్ద వున్నావా? ఆ list లో నుంచి తీసుకుంటే అభ్యంతరము లేదు. One person elected by the members of the Indian council of Agricultural Education from amongst themselves! అని అన్నారు. ఇద్దరిని తీసుకొంటే బాగుంటుందని నా అభిప్రాయం.

శ్రీ ఎ. బలరామిరెడ్డి:- వారిని నామినేట్ చేస్తే ఫరవా లేదా?

శ్రీ జి. సి. వెంకన్న:- వారిని nominate చేసినా అభ్యంతరము లేదు. One person elected by the registered graduates from amongst themselves. అన్నారు ఫరవా లేదు. 'Two persons appointed by the chancellor from amongst the agriculturists of whom one shall be a woman' అని అన్నారు. 'Appointed' అంటే చేసు కూడ చూడని వారిని appoint చేసు కొంటారో ఏమో. అందు వల్ల ప్రతి జిల్లాపరిషత్తును అడిగి ఆ జిల్లా పరిషత్తుల నుంచి వచ్చిన అభ్యర్థుల లో నుంచి ఇద్దరిని తీసు కోవాలని మనవి చేస్తున్నాను. One person nominated by the Chancellor from amongst the members of the State Chamber of Panchayat Raj' అన్నారు. వారంతా ఎన్నికలలో వచ్చినవారు. వారిలో నుంచి ఒకరిని ఎన్నుకొని పంప మంటే బాగుంటుందని మనవి చేస్తున్నారు, ఎక్కువ మంది సభ్యులు election లో వస్తే బాగుంటుంది కనుక ఆ విధముగా చేయాలని కోరు తున్నాను. Package scheme అని dry areas లో ప్రవేశ పెట్టారు. వర్షాలు లేక పోవడము వల్ల ఏమిచేయాలో V. L. Ws కి అర్థముకాలేదు. 3 సంవత్సరాల కొక సారి వర్షము వస్తువుంటే ఈ స్కీము ఎట్లా అమలు జరుగుతుందో చెప్పాలని కోరుచున్నాను. ఆఫీసర్సు వుంటే పని చూపాలి కనుక లెఖ్ఖలు తయారు చేస్తూ వుంటారు. కం పోష్టుపిట్స్ అంటున్నారు అది శుద్ధ అబద్ధము. రైతాంగము పెట్టు కొనే తుక్కుపైన కొంత మన్ను వేయిస్తారు. కాని ఈ కంపోష్టు ఏ విధముగా తయారు చేయాలి అని చెప్పే స్థితిలో లేరని మనవి చేస్తున్నాను అందు వల్ల ప్రజాభిప్రాయానికి ఈ బిల్లును పంపి, ప్రజల అనుభవాలు తెలుసు కొని రూపొందిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను

శ్రీ ఎ. శంకా రెడ్డి (నగరం):- అధ్యక్షా, వ్యవసాయ శాఖా మంత్రిగారు ఈ బిల్లును ప్రవేశ పెట్టినందుకు వారికి అభి వందనలు తెల్పుతున్నాను. రైతులు సరి

యైన పంటలు పండించ లేక పోవడానికి కారణము ఏమిటి? పైర్లకు వచ్చే అనర్థ కాలను గుర్తు పట్టలేక పోవడానికి కారణ మేమి అనేది ఆలోచన చేయవలసి వుంటుంది. మన దేశములో నూటికి 80 మంది వ్యవసాయము పైన ఆధార పడి వున్నారు. ఈ సమస్యను ఎట్లా పరిష్కరించాలనేది ఆలోచన చేయవలసి వున్నది. నేను 20 సంవత్సరాల నుంచి వ్యవసాయము చేస్తున్నాను. సరియైన పద్ధతుల్లో సాగుచేయ లేక పోవడానికి కారణము వారిలో చైతన్యము లేదనే చెప్ప వలసి వుంటుంది. చైతన్యము లేదు అని అంటే పైర్లకు వచ్చే అనర్థ కాలను గుర్తించే యోగ్యత రైతులకు లేదన్న మాట. ఈ మాట చెపితే వ్యవసాయ దారులకు కోపము రావచ్చు. వ్యవసాయము చేసే విధానము తెలియదని అన్నందుకు కోపము రావచ్చు. కాని ఎవరికయితే కోపము వస్తుందో వారు ప్రత్యక్షము గా భూమి పైన కష్టపడి పంట పండించే వారు కారు అని మనవి చేస్తున్నాను. వారి వృత్తి వ్యవసాయము కావచ్చు, వ్యవసాయము లో వున్న సాధక బాధ కాలను గుర్తించిన వారు కావచ్చు. ఉత్తమ కృషి, మధ్యమ వ్యాపారం కనిష్ట చాకిరి అంటారు. ఉత్తమోత్తమయిన కృషి ఈ వ్యవసాయ వృత్తి, ఎందుకు ఫలించలేక పోతుందో చెప్పవలసి కాదు. రైతు 24 గంటలు ప్రత్యక్షముగా కష్టాలను అనుభవిస్తూ వుంటాడు అని మనవి చేస్తున్నాను:

ఉదాహరణకు, అధ్యక్షా, ఒక వ్యాపారస్తుడు ఉన్నాడు. అతను తన వ్యాపారానికై సరకు కొని, ఒక కొట్టులో ఆ సరకును వేసి, దానికి తాళం వేసి, ఆ కొట్టు దగ్గర పడుకొంటాడు కాని వ్యవసాయం అలాకాదు. దేశంలో నూటికి 80 మంది వ్యవసాయ దారులు, వ్యవసాయం మీద బ్రతికే వారు. అడవులలో చిరుత పులుల మధ్య, పెద్దపులుల మధ్య, గుట్టలలో వ్యవసాయం చేసేవారు ఉన్నారు. దానిని (ఆ వ్యవసాయ ఫలాన్ని) కాపాడడం చాలకష్టం. వ్యాపారస్తునిలా తాళం వేసు కొని పడుకొడానికి వీలు లేదు, చీమలు లగాయతు, పక్షుల వరకు వ్యవసాయ దారుడిని దోచుకొంటాయి. పంట, పొలాల్లో ఉంటే పక్షులు దాని కొరకు ఆశిస్తాయి. ఇన్ని కష్టాలు వచ్చినా, యిన్ని నష్టాలు పడ్డా, యిన్ని అనర్థాలు ఉన్నా వ్యవసాయ

దారుడు భూమిని వదలకుండా, దానినే అంటి పెట్టుకొని ఉన్నాడు. ఎన్ని బాధలు వచ్చిన వ్యవసాయ దారుడు తన వృత్తిని వదలకుండా ఉంటున్నాడంటే, ఆ వృత్తి స్వంతంత్రిం గలిగిన వృత్తి. అవ్యక్తిపై యింకొకరి అజమాయిషీ గాని, ప్రిభుత్వ కంట్రోలు గాని ఉండదు. అవృత్తిపై ఎవరికి ఎట్టి అధికారం లేదు. అందు చేత వ్యవసాయదారుడు, వ్యవసాయాన్ని విడిచి పెట్టలేకుండా ఉన్నాడు, అయితే ఒక విషయం మనవి చేయదలచాను. నేను స్వయంగా వ్యవసాయం చేస్తున్నా. అనేక సినీమాల లోను పుస్త కాలలోను చూచాను. జపాన్ లో ఎకరాకు 14 పుట్లు, 15 పుట్లు పండించే వారని చదువు కొన్నాను. ఎంతవరకు ఇది నిజమైన దో పరిశీలన చేయాలి. నేను స్వయంగా,- మిరియాల గూడెంలో, ఉన్నప్పుడు ప్రభుత్వం అప్పు డప్పుడు పెట్టే పంటల పోటీలో పాల్గొంటూ ఉండే వాడిని. రాష్ట్ర లెవిలులలో గాని జిల్లా లెవెలులోగాని, తాలూకా లెవెలులోగాని, వెళ్ళినప్పుడు కొన్ని విషయాలు చూచాను. వ్యవసాయం లో అనేక, కష్టాలు వస్తూ ఉంటాయి. అయినా నేను పండించి నట్లుగా మిరియాల గూడెం తాలూకాలో, మిగతా వారెవరు పండించడంలేదు. వాళ్లకు శాస్త్రి విజ్ఞానం తెలియదు. వ్యవసాయ పరిశ్రమును ఎట్లా పెంపొందించాలో వారికి తెలియదు. శాస్త్రీయ పద్ధతులలో వ్యవసాయాన్ని పెంపొందించాలి. పుస్త కాలలో ఉన్నటు వంటి విషయాలను, అనుభవంలోనికి తెచ్చుకొని వాటిని వ్యవసాయ రంగంలోనికి ప్రవేశ పెట్టుట చాలా మందికి తెలియదు. నూటికి 80 మందికి సంబం ధించినది వ్యవసాయ పరిశ్రిమ కదా! కేవలం ఇదే వృత్తిపై చాలా మంది ఆధార పడి ఉన్నారు. ఎన్ని కష్ట నష్టాలు వచ్చినా రైతు వ్యవసాయ వృత్తిని సాగిస్తున్నాడు. ఇలా ఎన్నాళ్లు వ్యవసాయాన్ని సాగించాలి? పోచంపాడు ప్రాజక్టుకు శంకుస్థాపన చేస్తూ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అన్నారు.. "భారత దేశం లోని రాష్ట్రాలలో పర్యటిస్తున్నప్పుడు వ్యవసాయాన్ని గురించి, రైతుగురించి ఒకలా అనిపిస్తుంది. ఆంధ్ర రాష్ట్రిం వచ్చినప్పుడు అక్కడ భూములను చూచినప్పుడు, ఆ ప్రాంత రైతాం గాన్ని చూచినప్పుడు నాకు చాలా ఆనందం కలుగుతుంది".

جناب [illegible]

The Andhra Pradesh Agricultural University Bill, 1963 (as Reported by the Regional Committee).

మన ఆంధ్ర ప్రాంతంలో ఉన్నటువంటి సదుపాయాలు వేరే చోట్ల లేవు. ఎందు చేతనంటే మనదేశంలో ముఖ్యంగా అటు గోదావరి ఇటు కృష్ణానదులు ప్రవహిస్తు న్నాయి. రెండు నదులు ఈ విధంగా ప్రవహించే ప్రాంతము మిగత చోట్ల లేవు. ఉత్తర ప్రాంతంలో సింధునది ప్రవహించే చోట ఉంటే ఉండవచ్చు. కేవలం ఈ రెండు నదులు ఉన్నంత మాత్రమే. యిక్కడ వ్యవసాయం అభివృద్ధికాదు. మన దేశంలో నదులపై ఎంత వరకు ఆనకట్టలు కట్టమో అంతవరకు, ఆనదుల యొక్క ఉపయోగం ఉండదు. ఇప్పుడు మన ప్రభుత్వం ఈ కార్య క్రమం ప్రారంభించింది అనుకోండి. మన దేశం తప్పకుండా వ్యవసాయికంగా ముందుకు వస్తుంది. నేను ఇది అంతా ఎందుకు చెబుతున్నానంటే, వ్యవసాయ మంత్రిగారు అగ్రికల్చరల్ యూనివర్శిటీ బిల్లు ఒకటి తెచ్చి అసెంబ్లీ ముందు పెడితే, కొంతమంది ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నారు. నూటికి ?0. 95 మంది సమ్మతించినప్పటికి, కొద్ది మంది వ్యతిరేకించడం జరిగింది. చైతన్యంలేని దేశంలో, రైతులను చైతన్య వంతులుగా చేయుటకు ఏర్పడింది ఈ యూనివర్శిటీ. ఎవరైతే నిజంగా పొలంలో పని చేయడం లేదో వారే దీనిని వ్యతిరేకిస్తూన్నారు, ఈ యూనివర్శిటీ స్థాపన వల్ల, వ్యవసాయం తప్పకుండా ఫలిస్తుందని, చెప్పడంలో నాకెట్టి సందేహంలేదు. రైతు సౌభాగ్యమే దేశసౌభాగ్యము. రైతు సౌభాగ్యంగా ఉండాలనే ఈ యూనివర్శిటీని మనం స్థాపిస్తు న్నాము. ప్రతి జిల్లాకు ఒక వ్యవసాయ కాలేజి స్థాపించాలని కోరుతున్నాను. ఇటు వంటి అగ్రికల్చరల్ కాలేజీలు, జిల్లాలో స్థాపించ నంతవరకు రైతుల సమస్యలు తీరవు, దేశంలో ఆహారధాన్యాల కొరత తీరు తుందని ఆశించడానికి వీలులేదు. మన వ్యవసాయ మంత్రిగారు తెచ్చిన ఈ వ్యవసాయ యూనివర్శిటీ బిల్లును నిజంగా కొంత మంది వ్యతిరేకించడం దురదృష్టమే అనాలి. దీని వల్ల నిజంగా ఎంతో మేలు వ్యవసాయానికి జరుగుతుంది. కాబట్టి వ్యవసాయ మంత్రిగారు శీఘ్రంగా దీనిని నిర్మాణం

చేసి, వ్యవసాయదారులకు సంబంధించిన సాంకేతిక విషయాలను వారికి అందించి, యుద్ధరంగంలోకి, సైనికులను వదలినట్లు వ్యవసాయరంగంలోకి వీరిని వదలినట్లయితే వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని చెబుతూ యింతటితో విరమిస్తున్నాను.

1. 30 P.M. :—

The House then adjourned till Half Past Eight of the Clock on Friday the 6th December, 1963.